26-3Pg1exHMNWJQE.qxd:26-3Pg1exHMNWJQE.qxd 01/01/01 7:35 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

26-3-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 55 పేజీలు: 12 వెల: 6.50

బిజెపిలో చేరిన
గాలి జనార్ధన రెడ్డి
మహువాపై
రాజమాత పోటీ
9లో

# మెరుగైన పాలనే లక్ష్యం



ఇచ్చిన హామీల్లో 99% అమలు చేశాం
పేదలకు నివేశన స్థలాలు, ఇళ్ల ద్వారా
రూ.10 లక్షల ఆస్తిని అందిస్తున్నాం
ఐదేళ్లలో 87% కుటుంబాలకు రూ. 4.49
లక్షల కోట్ల ప్రయోజనం: సీఎం జగన్
27న ఇడుపులపాయ నుంచి బస్సు యాత్ర

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి పేదవాడికి ఆస్తి హక్కును కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతర కార్యచరణ కొనసాగిస్తోందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.,ఆ దిశలో సాధించిన విజయాల స్ఫూర్తితో ఉత్సాహంగా ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు.పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చేందుకు,మరో పర్యాయం చారిత్రత్మాక విజయాన్ని సాధిస్తున్నామన్నారు.మరో పర్యాయం సునాయాసంగా అధికారాన్ని అదిష్టిస్తున్నామన్నారు.పేదలందరి నివేశనస్థలాలు,ఇళ్ళు ఇవ్వడం ద్వారా వారికి దాదాపు రూ.10లక్షల ఆస్తిని అందజేస్తున్నామన్నారు.వీటిపై పూర్తి హక్కులు వారికే కల్పిస్తున్నారు. ప్రజలకు రాబోయే అయిదేళ్ళలో మరిన్ని ప్రయోజనాలను కల్పిస్తామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 21 రోజులకుపైగా ప్రజలతో మమైకమై. వారి అభిప్రాయాలను, అవసరతలను తెలుసుకుని,వారి సూచనలకు అనుగుణంగా వచ్చే ఎన్నికలల్లో విజయం లక్ష్యంగా ఏపీ సీఎం జగన్" మేమంతా సిద్ధం" పేరిట బస్సు యాత్రను సీఎం జగన్ నిర్వహిస్తున్నారు.21 బహిరంగ సభల్లో ఆయన పాల్గొంటున్నారు.మరో రెండు రోజుల్లో కడప జిల్లా ఇడుపులపాయ నుంచి ఈ బస్సు యాత్రను సీఎం జగన్ ప్రారంభిస్తున్నారు.ఉత్తరాంధ్రలోని ఇచ్ఛాపురంలో ఈ యాత్ర ముగుస్తుంది. యాత్ర పూర్వకరంగ కార్యక్రమాల పర్యవేక్షణలో భాగంగా సోమవారం తన కార్యాలయం నుంచి సీఎం జగన్ పార్టీలోని అన్ని స్థాయిలకు కీలక సూచనలు జారీ చేస్తూ ప్రజలందరితోను ఈ సందర్భంగా నేరుగా మాట్లాడతామన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99శాతం అమలు చేసామన్నారు. ప్రతి ఇంటికి మేలు చేసామన్నారు.గత 58నెలల్లో డీబీటీ రూపంల 2.70లక్షల కోట్లు.నాన్ డీబీటీ రూపంలో 1.79 లక్షల కోట్లు వెరసి రూ.4.49లక్షల కోట్లు ప్రయోజనాన్ని 87శాతం కుటుంబాలకు చేకూర్చారు. విద్య,వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో విప్లవాత్మక సంస్కరణల ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపామన్నారు.ప్రజారోగ్యం కోసం మనం ఎన్నో కీలక చర్యలు తీసుకున్నామన్నారు.ఇవన్ని ప్రజలకు నేరుగా వివరిద్దామన్నారు.క్లిన్ ఆంధ్రప్రదేశ్ జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రంలో భాగంగా గ్రామాలు, నగరాలను పరిశుభ్రంగా మార్చడం ద్వారా బిన్‌ఫ్రీ, లిటర్‌ఫ్రీ, గార్బేజ్ ఫ్రీగా అభివృద్ధిపర్చాలని అన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణపైఅధికారులు దృష్టి పెట్టాలన్నారు. పబ్లిక్ >>2



సోమవారం కుప్పం బస్టాండు వద్ద జరిగిన ప్రజాగళం బహిరంగ సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు

## రాష్ట్రాన్ని కాపాడడమే
# మా అజెండా

నేను బతికేది రాష్ట్ర ప్రజల కోసమే
మళ్లీ కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వమే
మహిళల కోసం ప్రత్యేక చట్టం చేస్తాం
జగన్‌ను ఇంటికి పంపేందుకు జనం 'సిద్ధం'
కుప్పం 'ప్రజాగళం'లో చంద్రబాబు

**కుప్పం, మార్చి 25 ప్రభాతవార్త:** నలభై ఐదేళ్ల రాజకీయాల్లో ఎన్నో అవరోధాలు ఎదుర్కొన్నా.. చేయని తప్పుకు శిక్ష వేశారు. నాభార్యను అవమానించారు..నేను బాధపడ్డా.. నాపైనే దాడులు చేసి కేసులు పెట్టారు.. అయినా తాను బతికేది రాష్ట్ర ప్రజల కోసమేనని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. సోమవారం కుప్పం బస్టాండులో జరిగిన ప్రజాగళం బహిరంగసభ, టిడిపి కార్యాలయం వద్ద జరిగిన మహిళా సారధుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రాన్ని, ప్రజల్ని కాపాడుకునేందుకే టిడిపి, జనసేన, బిజెపిల కలయిక జరిగిందని అదే తమ అజెండా అని పేర్కొన్నారు. తనకు ముఖ్యమంత్రి పదవి ముఖ్యంకాదని రాష్ట్రం తనకు ముఖ్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలు ధర్మాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. మరలా కే ంద్రంలో ఎన్డీయే ప్రభుత్వమే అధి >>2

# ముదురుతున్న ఎండలు

వచ్చే ఐదు రోజులు ఉష్ణోగ్రత మరింత పెరిగే అవకాశం

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి ఎండలు మండుతున్నాయి. ఎండల దెబ్బకు తెలుగురాష్ట్రాలల్లో ప్రధానంగా జనం అల్లాడుతున్నారు. రాబోయే అయిదు రోజుల్లో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.వృద్ధులు ఎండల వేడిమిని తట్టుకునే పరిస్థితి లేదు.ఆంధ్రాల లభించిన సమాచారాన్ని అనుసరించి ఎండ తాకిడి తట్టుకోలేక గత వారం రోజుల వ్యవధిలో 11మంది వృద్ధులు మరణించినట్లు సమాచారం.ఇందుకు సంబంధించి ఆయా ప్రాంతాల స్థానిక సంస్థల అధికారులు దృవీకరించాల్సి ఉంది.సాధారణంగా మార్చిలో ఉండే పరిస్థితులకు భిన్నంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఎండ తీవ్రత అధికంగా ఉంది. వేసవి తాకిడి జనం ఇండ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితులున్నాయి. పలు ప్రాంతాల్లో ఉదయం 7గంటల నుంచి సూర్యప్రతాపంతో వెచ్చటిగాలులు, ఉక్కపోత అధికంగా ఉంటున్నాయి.ఉదయం 10గంటలు దాటితే ఇక ఎండ వేడిమిని తటుకోలేని పరిస్థితి. ఏసీలో కూర్చున్న, శీతల పానీయాలు తీసుకున్న ఉపశమనం లభించని పరిస్థితులు అధికంగా ఉన్నాయి.ఎండల తీవ్రత కారణంగా దాహర్తి ప్రజలు అల్లాడుతున్నారు.పంచాయతీలు.నగర పంచాయతీలు, పుర, నగర పాలక సంస్థలు చలివేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికి అవి పరిమితంగా ఉన్నాయి.ఎన్నికల నియామవళి పేరిట స్వచ్ఛంధ సేవా సంఘాలను సైతం, మజ్జిగ, మంచినీటి పంపిణీ కార్యక్రమాలకు అధికారులు అనుమతించడం లేదు.ఉక్కపోతతో కార్మికులు, ఇతరపనివారులు, చిరువ్యాపాలు అందిన కాడికి నీటితో ముఖాన్ని, శరీరాన్ని తడుముకుని వేసవి తాపం >>2



## సజ్జలపై ఇసికి అచ్చెన్నాయుడు ఫిర్యాదు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిపై ఎన్నికల కమిషన్‌కు టీడీపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్ననాయుడు ఎన్నికల సం ఘానికి ఫిర్యాదు చేసారు. >>2

# వచ్చే 5 నుంచి బిజెపి రంగంలోకి



ఉధృతంగా ప్రచారానికి వ్యూహం: పార్టీ
రాష్ట్ర చీఫ్ పురందేశ్వరి
నేడు బిజెపి అసెంబ్లీ అభ్యర్థుల జాబితా

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ప్రచారాన్ని ఏప్రిల్5 నుంచి ప్రారంభించనున్నట్లు ఏపీ బిజెపి చీఫ్ దగ్గుబాటు పురందేశ్వరి తెలిపారు. ప్రచారాన్ని రాజమండ్రి నుంచి మొదలు పెడుతున్నామన్నారు.ఈ ప్రచారంలో జాతీయపార్టీ నాయకులు,కేంద్ర మంత్రులు పాల్గొంటారన్నారు.రాష్ట్రంలో మనం పోటీ చేసే ప్రతి నియోజకవర్గంలో క్షేత్రస్థాయి నుంచి ఒకప్రణాళికతో పకడ్బంది ప్రచారం చేయాలన్నారు.ఎన్డీఏ కూటమిలో భాగస్వామ్య పక్షాలన్నింటిని కలుపుకుని ప్రచారం సాగాలన్నారు.సోమవారం విజయవాడలోని బిజెపి రాష్ట్రకార్యాలయం పురందేశ్వరి పార్టీ ముఖ్యనేతలతో సమావేశమయ్యారు.రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి బలీయంగా ఉందన్నారు.వచ్చే ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధిస్తోందన్నారు.మనం రాష్ట్రంలో కూటమిలో అంతర్భాగంగా 10 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తున్నా మన్నారు. ఆరు పార్లమెంటు స్థానాలకు పోటీ చేస్తున్నామన్నారు.ఈ సీట్లన్నింటిలోను మపం విజయం సాధిస్తామన్నారు.ఈ దిశలో మన ఎన్నికల ప్రచారంపై మనం దృష్టిపెట్టాలన్నారు.వచ్చే ఎన్నికల 5వ తేది నుంచి బిజెపి ఎన్నికల ప్రచారం ప్రారంభం చేపడదామన్నారు. ఈ ప్రచార సభలకు కేంద్ర మంత్రులు, జాతీయనాయకులు హాజరయ్యేలా కార్యచరణప్రణాళిక >>2



## 30న పిఠాపురం నుంచి పవన్ ప్రచారం

ఉగాది వేడుకలు అక్కడే: పవన్


**అమరావతి, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఎన్నికల ప్రచారానికి రెడీ అవుతున్నారు. ఈనెల 30వ తేదీ నుంచి ఆయన ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడుతున్నారు. పవన్ పోటీ చేస్తున్న పిఠాపురం నుంచేఎన్నికల శంఖారావం పూరించనున్నారు. ఈమేరకు సోమవారం పార్టీ ముఖ్య నేతలతో ఆయన సమావేశమయ్యారు. పిఠాపురం కేంద్రంగానే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచారానికి వెళ్తానని, అందుకు అనుగుణంగానే పర్యటన షెడ్యూల్స్ రూపొందించాలని స్పష్టం చేశారు. మూడు విడతలుగా ప్రచారం చేయాలని నిర్ణయించారు. ప్రతివిడతతో జనసేన పోటీ చేసే నియోజకవర్గాలకు వెళ్లేలా షెడ్యూల్ ఉండాలని పవన్ స్పష్టంచేశారు.పిఠాపురం వెళ్లిన తొలిరోజు శక్తిపీఠమైన శ్రీపురుహూతిక అమ్మవారి దర్శనం చేసుకుంటారు. అక్కడ వారాహి వాహనానికి పూజలు చేయిస్తారు. అనంతరం >>2 దత్తపీఠాన్నిదర్శిస్తారు.కాగా సోమవారం

# 'టిక్కెట్' కోసం నిరసన దీక్ష



విజయవాడ వెస్ట్‌సీటు డిమాండ్ చేస్తూ
జనసేన నేత పోతిన మహేష్ నిరాహారదీక్ష
పొత్తు కింద బిజెపికి కేటాయించడానికి
అంగీకరించిన జనసేన

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్త ప్రతినిధి:**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగా నిలబెట్టాలంటూ జనసేన నగర పార్టీ అధ్యక్షుడు,రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన మహేష్ నిరసన దీక్షను చేపట్టారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం జనసేన టిక్కెట్లుపై ఆయన పూర్తి ఆశలు పెట్టుకున్నారు.2019 జనసేన అభ్యర్థిగా పోటీచేసి ఓటమి పాలైన మహేష్ ఆ ఎన్నికల్లో గెలవకున్నా,గుర్తింపు పొందగిన ఓట్లు ఆయనకు లభించాయి.జనసేన నేత పవన్‌కు సన్నిహితుడుగా ఉన్న పోతిన మహేష్ నియోజకవర్గంలో గట్టి క్యాడర్‌నే తయారు చేసుకున్నారు.పొత్తులో భాగంగా జనసేన విజయవాడ పశ్చిమను బిజెపికి వదిలిపెట్టింది. ఈ పరిణామాన్ని ఆయన అనుచరులు వ్యతిరేకిస్తున్నారు.పశ్చిమ తనకేటాయించాలంటూ మహేశ్ ఆందోళన ప్రారంభించారు.ఏకంగా నిరాహార దీక్షకు దిగారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమలో నేను లోకల్,ఈ సీటు నాకే కేటాయించాలన్నారు.ఈ విషయంలో పవన్ కల్యాణ్ స్పష్టత నివ్వాలన్నారు.పశ్చిమ నియోజకవర్గంలో కొండ ప్రాంతాల అభివృద్ధికి జనసేన పార్టీ పాటుపడిందన్నారు. నియోజకవర్గం అణువణువు తనకు తెలుసునన్నారు.జనసేన పార్టీ తప్ప ఎవరికి సీటుఇచ్చినా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో పోటీ పడలేరన్నారు.ఇక్కడ ఉన్న వెల్లంపల్లి శ్రీనివాస్ వేరే నియోజకవర్గానికి పంపించింది తమ పోరాటం వల్లే అన్నారు.తనకు పవన్ కల్యాణ్ మీద నమ్మకం ఉందన్నారు.పవన్‌కల్యాణ్ విడుదల చేసే అభ్యర్దుల జాబితాలో తన పేరు ఉంటుందని చెప్పారన్నారు. ఆయన చెప్పడంవల్లే నా దూకుడు పెంచానన్నారు.పశ్చిమ నియోజకవర్గం >>2





సోమవారం కుప్పం బస్టాండు వద్ద జరిగిన ప్రజాగళం బహిరంగ సభకు హాజరైన ప్రజలు

# కుప్పం మునిగిపోయింది.. హెలికాప్టర్ పంపు

## సిఎం జగన్‌పై ప్రతిపక్ష నేత చంద్రబాబు వ్యంగ్యాస్త్రాలు

**కుప్పం, మార్చి 25 ప్రభాతవార్త:** కుప్పంలో జరిగిన బహిరంగసభలో ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై వ్యంగ్యాస్త్రాలు విసిరారు. గత నెల 26వతేదీ సిఎం జగన్ రామకుప్పం మండలం రాజుపేటవద్ద హంద్రీ- నీవా కాలువల ద్వారా కృష్ణాజలాలు ప్రారంభించిన విషయం విదితమే. అయితే ఇప్పుడు సిఎం జగన్ ప్రారంభించిన చోటే కృష్ణాజలాలు ఎండిపోయాయి. దీనిపై ప్రతిపక్షనేత చంద్రబాబు వ్యంగ్యాస్త్రాలు వదిలారు. కుప్పంలో సైతో సిఎం హంద్రీ-నీవా జలాలంటూ హంగామా చేశారని సిఎం ప్రారంభించిన నీటితో కుప్పం మునిగిపోయింది, ప్రజలు, పంటలు మునిగిపోయాయి. హెలికాప్టర్ పంపు అంటూ వ్యాఖ్యలు చేశారు. గ్రామాలు, సినిమా సెట్టింగ్‌లు చేసి నీటిని ప్రారంభించారని సిగ్గుండా జగన్ అంటూ విమర్శించారు. తన హయాంలోనే తొంభైశాతం పనులు పూర్తి చేసి వి.కోటవరకు నీటిని వదిలానని చంద్రబాబు పేర్కొన్నారు. తాను పులివెందులకు సైతం నీళ్లిచ్చానని కుప్పానికి నీరు తేలేని దద్దమ్మలు అంటూ విమర్శించారు. మరలా అధికారంలో రాగానే కుప్పానికి వచ్చే సీజన్‌లో నీళ్ళు తెచ్చి ప్రతి ఎకరాకు నీరు అందిస్తానని పేర్కొన్నారు.

# ముదురుతున్న ఎండలు

>> నుంచి ఉపశమనం కోసం పాట్లు పడుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఇతర పనుల కోసం బయటకు వచ్చే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఈ తరుణంలో సాధారణ రోజు వారి ఉష్ణోగ్రతల కన్నా అధికంగా 5 నుంచి 7 డిగ్రీల వేడిమి ఉంటుందంటున్నారు. విజయవాడ నగరంలో ఎండ తీవ్రతఅధికంగా ఉంది. గరిష్టంగా రోజు వారి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల వరకు ఉన్నాయి. గుంటూరు, మచిలీపట్నం, శ్రీకాకుళం, ఏలూరు, రాజమండ్రి, కాకినాడ, ఒంగోలు, తిరుపతి, భీమవరం, నర్సాపురం, నెల్లూరు, విజయనగరం, విశాఖల్లో ఎండల తీవ్రత అధికంగానే ఉంటుంది. ఏపీలో ప్రస్తుతం సగటు ఉష్ణోగ్రతలు 37డిగ్రీలనుంచి 40డిగ్రీల వరకు ఉంటున్నాయి. రాబోయే రోజుల్లో ఇవి మరింత ఎక్కువగా పెరిగే ఉండని వాతావరణ శాఖ చెబుతుంది. ఉభయ రాష్ట్రాల్లోనూ రానున్న ఐయిదురోజుల్లో కీలకంగా ఈ నెల 28, 29, 30తేదీల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖాధికారులు చెబుతున్నారు.

## 30న పిఠాపురం నుంచి పవన్ ప్రచారం

>> నుంచి మూడు రోజులపాటు పిఠాపురం నియోజకవర్గంలోనే ఉంటారు. ఈ క్రమంలో పార్టీ నాయకులతో అంతర్గత సమావేశాలు నిర్వహిస్తారు. కూటమి భాగస్వాములైన టిడిపి, బిజెపి నాయకులతో భేటీలుకూడా నిర్వహించనున్నారు. పిఠాపురం నుంచే రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలకు వెళ్లాలని పవన్ నిర్ణయం తీసుకోవటంతో అందుకు తగ్గ ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలోనే పిఠాపురం నియోజకవర్గంలోని బంగారు పాప దర్గాసందర్శన, క్రైస్తవ మత పెద్దలతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఉగాది వేడుకలను కూడా పిఠాపురంలోనే పవన్ నిర్వహించుకోబోతున్నారు.

# రాష్ట్రాన్ని కాపాడడమే మా అజెండా

>> కారంలోకి వస్తుందన్నారు. కేంద్ర ం సాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తమ కూటమి అధికారంలో వస్తే దోపిడీ, క క్ష రాజకీయాలు ఉండవన్నారు. అధికారంలో రాగానే మహిళలకు ప్రత్యేక చట్టం తేవడంతో పాటు రాష్ట్రంలో మద్యం ధరలను తగ్గిస్తామని చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్రంలోని న్యాయవాదులు, జర్నలిస్టులు, చిన్నతరగతి ఉద్యోగులకు సరసమైన ధరలకే ఇళ్ల స్థలాలు అందిస్తామని ప్రకటించారు. ఉద్యోగులు, పెన్షనర్లకు న్యాయం చేయాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజలు గెలవాలని, రాష్ట్రం నిలబడాలని ఇందుకు ప్రజలు, మేధావులు, వ్యాపారులు, ఉద్యోగులు, పెన్షనర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న ముస్లింలను కొంతమంది రెచ్చగొడుతున్నారని వక్ఫ్‌బోర్డు ఆస్తులు, నాలుగుశాతం రిజర్వేషన్లను తెదేపా గతంనుంచే కాపాడుతోందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తన లక్ష్యం 160అసెంబ్లీ సీట్లు, 24ఎంపీ స్థానాలు అని పేర్కొన్నారు.

**రావణకాష్టం చేసినందుకు ఓట్లేయాలా:** రాష్ట్రాన్ని రావణకాష్టం చేసినందుకు, బాబాయ్‌ను గొడ్డలిపోటుతో వేసినందుకా మీకు మరలా ఓట్లేయాలా జగన్ అని చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. ఐదేళ్ళ పాలనలో సామాన్యులు మొదలు అందరూ నష్టపోయారన్నారు. నిత్యావసరాలు మొదలు పెట్రోల్, డీజిల్, పప్పు, ఉప్పు, గ్యాస్ అన్నింటి ధరలు పెంచేశారన్నారు. వైఎస్సార్సీపీ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడపజిల్లా ఒంటిమిట్టలో సుబ్బారావు భూమి వేరేవారిపేరిట చేస్తే ఆ కుటుంబం ఆత్మహత్య చేసుకుందన్నారు. వైజాగ్‌లో గన్ పెట్టి ఓ ఎమ్‌ఆర్వో దగ్గ ర పాదెకరాలు లాక్కున్నారన్నారు. తిరుపతిలో ఏకాం డా॥ సునీత భూమిని వైఎస్సార్సీపీ దొంగలు ఆక్రమించుకున్నారు. పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ ఓ వ్యక్తి ఫ్యాక్టరీని లాక్కున్నారన్నారు. ఇలా ఎందరో ప్రజలు, రైతులు తమ భూములపై ఆశలు వదులుకుని ఆత్మహత్యలు చేసుకునే స్థితి వచ్చిందన్నారు. కొత్త భూముల చట్టాన్ని తెచ్చి పేదల భూములు కొట్టేయాలనుకుంటున్నారని నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో గంజాయిని చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గంజాయి స్మగ్లింగ్‌లకు వైఎస్సార్సీపీ నేతలకు లింక్ ఉందని చెబితే తమ పార్టీ కార్యాలయంపై దాడులు చేశారని పేర్కొన్నారు. గతంలోనే సిఎం జగన్ వీటిని నియంత్రించలేదన్నారు. రాష్ట్రాన్ని దుర్మార్గుడు నాశనం చేశాడని దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ పాలనలో రాష్ట్రం మళ్ళీ ఏళ్ల వెనుకబడిందన్నారు. కొంతమంది వైనాట్ కుప్పం, 175 అంటూ కుప్పిగంతులు వేశారని ఇప్పుడు తాను వైనాట్ పులివెందుల అంటున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. సిఎం జగన్‌ను ఇంటికిపంపేందుకు జనం సిద్దంగా ఉన్నారన్నారు.

**నాసిరకం మద్యంతో మహిళల తాళిబొట్లు తెంచుతారా:** రాష్ట్రంలో నాసిరకం మద్యం అమ్ముకూతో సిఎం జగన్ మహిళల తాళిబొట్లు తెంచుతున్నారని చంద్రబాబు విమర్శించారు. ఐదేళ్ల పాలనలో మహిళలకు ఏం చేశావ్ జగన్ అని ప్రశ్నించారు. గత తెదేపా పాలనలో అన్న అమృతహస్తం, బేబీకిట్లు, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, గర్భిణులకు రూ.5500లు అందించామన్నారు. అలాగే పెళ్లికానుక, సామూహిక శ్రీమంతాలు నిర్వహించామన్నారు. పదవేల కోట్ల డాకా ద్వారా సంఘాల రుణమాఫీ చేశామన్నారు. వీటిలో ఏ ఒక్కటైనా ఇప్పుడు జగన్ అమలు చేస్తున్నారా?అని ప్రశ్నించారు. తెదేపా అధికారంలో రాగానే ప్రతి మహిళకు నెలకు రూ 1500లు ఆడబిడ్డ నిధిగా ఇస్తామన్నారు. తల్లికివందనం పేరిట చదివే ప్రతి పిల్లాడికి రూ 15వేలు అందిస్తామన్నారు. సిఎం జగన్ పది రూపాయలు ఇచ్చి వంద దోస్తున్న జలగన్ అని విమర్శించారు. మహిళలు తెదేపా పక్షమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని రెండు కోట్ల మంది మహిళలకు తాను అండగా ఉంటానని వచ్చే ఎన్నికల్లో ఏకపక్షం కావాలని మహిళలకు పిలుపునిచ్చారు. కుటుంబాలను బాగు చేసే ఆదాయం మూడు రెట్లు పెంచిచూపుతానని, సంపద సృష్టించి వచ్చే ఆదాయాన్ని పేదలకు పంచుతానన్నారు. పేదరికం లేని సమాజమే తన జీవిత ఆశయమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డా॥ క ంచర్ల శ్రీకాంత్, చిత్తూరు ఎంపి అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాదరావు, జిల్లా తెదేపా అధ్యక్షుడు సీఆర్ రాజన్, కుప్పం ఇన్‌ఛార్జ్ పిఎస్ మునిరత్నం, పరిశీలకుడు ఖాదర్ బాషా, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, రాష్ట్ర నేతలు డా॥ బిఆర్ సురేష్‌బాబు, గోపీనాథ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, రూరల్ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, జనసేన నరేష్, బిజెపి శివశంకర్, తులసినాథ్, తెలుగుమహిళ నేతలు అరుణ, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## 'టిక్కెట్' కోసం నిరసన దీక్ష

>> ప్రజలు అందరు కోరుకుంటున్నారు. నాకు సీటు ఇవ్వడమే న్యాయం అన్నారు. పవన్‌కు అదే గుర్తించడానికి తాను దీక్ష చేస్తానన్నారు. విజయవాడ వెస్ట్ సీటును పొత్తులో ఇప్పటికే బిజెపికి కేటాయించడానికి జనసేన అంగీకరించింది. ఇక్కడ నుంచి బిజెపి అభ్యర్థి మాజీ ఎంపీ యలమంచిలి సత్యనారాయణ(సుజనాచౌదరి) అభ్యర్థిగా రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆయన అభ్యర్థిత్వాన్ని బిజెపి అధిష్టానం ఖరారు చేసిందంటున్నారు. అందుకు అనుగుణంగా యలమంచిలి సత్యనారాయణ ఇప్పటికే మార్గం సుగమం చేసుకునేందుకు కార్యచరణ చేపట్టారంటున్నారు.



సోమవారం న్యూఢిల్లీలో హోలీ సంబరాల్లో పాల్గొన్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా, గుజరాత్ సిఎం భూపేంద్ర పటేల్

# మెరుగైన పాలనే లక్ష్యం

>> టాయిలెట్స్ నును నిర్మించడం ఎంత ముఖ్యమో, వాటిని పరిశుభ్రంగా ఉంచేలా ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు. విలేజీ క్లినిక్‌ల ద్వారా నీరు, గాలిలో కాలుష్యంపై పరీక్షలు చేయించాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యంపైనా నివేదికలు తెప్పించుకుని ఎప్పటికప్పుడు చర్యలను తీసుకోవాలని తెలిపారు. మంచినీటి ట్యాంకులనుపరిశుభ్రం చేయించాలన్నారు. తరుణ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై నిరంతరం దృష్టిపెట్టాలన్నారు. ఎక్కడా కుడా మురుగునీరు నిల్వ లేకుండా తగి చర్యలు తీసుకోవాలన్నారు. నివాస ప్రాంతాల్లో మురుగునీటి శుద్దికేంద్రాలను ఏర్పాటు చేసుకోవాల నా న్నరు. మురుగునీటి శుద్దిప్లాంట్లలో అత్యాధునిక విధానాలను పాటించాలన్నారు. క్లాప్ కార్యక్రమాల అమలును పర్యవేక్షిస్తున్న కమాండ్ కంట్రోల్ రూపంలో సమర్ధలైన అధికారులను పెట్టాలన్నారు. జగనన్నస్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగాగ్రామాలు, నగరాలు పరిశుభ్రంగా మార్చడం ద్వారా బిన్‌ఫ్రీ. లిటర్‌ఫ్రీ, గార్బేజ్ ఫ్రీగా అభివృద్ధి పరా ్చలన్నారు. గ్రామాల్లో డస్ట్‌బిన్ ్స లేని వాళ్ళకు డస్ట్‌బిన్స్ ఇవా ్వలన్నారు. ప్రతి ఇంటికి నీలం, ఆకుపచ్చ, ఎరుపురంగు చెత్త బుట్టలను పంపిణీ చేసి చెత్తను సేకరిస్తారు, దీనితో పాటుగా ఇంటి వద్దనే కంపోస్టు చేసుకునే విధంగా ప్రభుత్వ ప్రజలను ప్రోత్సహిస్తోందన్నారు. ప్రతి ఇంటి నుండి సేకరించిన తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర వ్యర్ధాలను గారే ్బజ్ టిప్పర్ల ద్వారా గారె ్బజ్ ట్రాన్స్‌ఫర్ సెంటర్లు తరలిస్తారు. తిరిగి అక్కడ నుంచి తడి, పొడి చెత్తలను వేర్వేరు వాహనాలో ట్రీట్‌మెంట్ ప్రాజెక్టుల వద్దకు చేర్చుతారు. అనంతర చర్యల్లో భాగంగా తడి చెత్తనుంచి కంపోస్టు ఎరువు, బయోగ్యాస్‌లను తయారుచేస్తారు. పొడి చెత్తలో ఉన్న హానికర వ్యర్ధాలను నిర్మూలించడంతో పాటుగా, వాటిలో ఉపయోగించిన వస్తువులను వినియోగంలోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేస్తారు. తద్వారా రాష్ట్రంలోని గ్రామాలు, నగరాలు నుంచి ఉత్పత్తి అయ్యే వ్యర్ధాలను సంపూర్ణంగా శుద్ధి చేయాలనే సంకల్పంతోనే క్లాప్‌పనిచేస్తుందని వివరించారు. గుంటూరులో వ్యర్ధాల నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేసే కర్మాగారం సిద్ధమైన నేపథ్యంలో ఇతక ప్రతిపాదిత నగరాల్లోను ఈ ప్లాంట్లు ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. కొత్తగా వస్తున్న ఆధునీక సాంకేతిక పరిజా ్ఞనాలను అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. గత 58 నెలల పాలనలో వచ్చిన విప్లవాత్మక మార్పులు ప్రతి నియోజకవర్గం, ప్రతి గ్రామం, ప్రతిఇంటా కనిపిస్తున్నప్పుడు 175కు 175 శాసనసభ, 25కు 25 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించడం సుసాధ్యమేనని సీఎం జగన్ క్యాడరుకు స్పష్టం చేస్తున్నారు. మేమంతా సిద్ధం కార్యక్రమం బస్సుయాత్ర ఈనెల27నఇడుపుల పాయలో సీఎం జగన్ ప్రారంభిస్తారు. వీరపునాయునిపల్లె, ఎర్రగుంట్ల మీదుగా సీఎంజగన్ ప్రొద్దుటూరుకు చేరుకుంటారు. ఎర్రగుంట రోడ్డులోని అయ్యప్పస్వామి ఆలయం వద్ద సీఎం విడిది చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు శ్రీకన్య కాపరమేశ్వర సర్కిల్, సినీ హబ్, ఆర్టీసీ బస్టాండ్., శివాలయం వీధి, రాజీవ్ సర్కిల్, కొర్రపాడు రోడ్డు మీదుగా బస్సుయాత్ర జరుగనుంది. ఐదు గంటలకు పొట్టిపాడు రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించ నున్నారు. జనంలోకి జగన్ కార్యక్రమానికి అధికార వైకాంగ్రెస్ పార్టీ సర్వసన్నద్ధం చేసింది.

# వచ్చే 5 నుంచి బిజెపి రంగంలోకి

>> సిద్ధం చేస్తున్నారు. కేంద్ర మంత్రులు, జాతీయ నేతలు ఇచ్చే సమయానికి అనుగుణగా ,వారు ఎక్కడ పాల్గొంటే బాగుంటందన్నారు. ఇదే సందర్భంలో మనం టీడీపీ, జనసేనతో కలిసి ఉమ్మడి నిర్వహించే సభలపైన మనం దృష్టి పెట్టాలన్నారు. ఇప్పటికి మనం పార్లమెంటు సభ్యుల జాబితాను విడుదల చేసామన్నారు. పార్లమెంటు అభ్యర్దులంతా గెలవాలన్నారు. దేశంలో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ 400లకుపైగా ఎంపీ సీట్లుతో విజయం సాధిస్తామన్నారు. ప్రధాని నరేంద్రమోడీకి విశేష ప్రజాదరణ ఉందన్నారు. రాష్ట్రంలో పోటీ చేసే 10 మంది అభ్యర్దుల జాబితా ఈ రోజు లేదా రేపు విడుదల చేసే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే అభ్యర్దుల జాబితాను సిద్దం చేసామన్నారు. జాబితా ప్రకటన సమయానికి కొద్ది మార్పులు జరిగే అవకాశం ఉందన్నారు. ఇక మంగళవారం ఎన్డీఏ కూటమి పక్షాలతో ఎన్నికల ప్రచారంపై అవగాహన సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

# రేపటి నుంచి సిఎం, చంద్రబాబు విస్తృత ప్రచారం

**కడప ప్రభాతవార్త బ్యూరో, మార్చి25:** అధికార, ప్రతిపక్ష పార్టీకి ప్రతిష్టాత్మకంగా మారిన సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి ఇరు పార్టీల నేతలు సీమను వేదిక చేసుకోనున్నారు. ఇప్పటికే వైసిపి ఒకే సారి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించగా టిడిపి పూర్తి స్థాయిలో అభ్యర్థులను ప్రకటించలేదు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన తర్వాత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమదైన శైలిలో అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించేందుకు సన్నద్దం అవుతున్నారు. ఎన్నికల సంగ్రామానికి శంఖారావం పూరించేందుకు వస్తున్న అధినేతల పర్యటనలకు ఆ పార్టీ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 23న ప్రచార పర్వానికి ముహూర్తం ఖరారు చేసుకున్నారు. మంగళవారం ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి బయలు దేరి ఇడుపుల పాయకు చేరుకుంటారు. అక్కడ తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద శ్రద్దాంజలి ఘటించి అక్కడి నుంచి ప్రొద్దుటూరు వెళ్లి అక్కడి నుంచి బస్సు యాత్ర ప్రారంభిస్తారు, గత ఎన్నికల్లో సొంత జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలను వైసిపి గెలుచుకుంది. ఈ సారి కూడా అదే ఫలితాలు సాధించి మరోసారి సత్తా చాటాలని సీయం భావిస్తున్నారు. సోమవవారం నుండి చంద్రబాబు కుప్పంలో పర్యటిస్తున్నారు. రెండు రోజులు అక్కడే ఉండి 27న అన్నమయ్య జిల్లా మదనపల్లెలో జరిగే ప్రజా సంకల్పయాత్ర బహిరంగ సభలో పాల్గొంటారు.

## వారం - వర్జ్యం

**తేది: 26-03-2024, మంగళవారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, బహుళ పక్షం**
పాడ్యమి మ 2:57 , హస్త మ 1:33
వ,రా 10:27 -12:13,
దు:ఉ 08:42 -09:31,2)రా11:19-12:08
శుభసమయం ఉ.7:00-8:00,
రాహుకాలం - సా . 03:00-4:30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. సంఘంలో ఆదరణ కలిగి ఉంటారు.

**వృషభ:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయం . తాత్కాలిక వ్యాపారాలు కలిసి వస్తాయి.

**మిథునం:** అనుకోని అతిథులు నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వీసా ప్రయత్నాలు కలిసి వస్తాయి.

**కర్కాటకం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి విజయవంతంగా పూర్తిచేస్తారు. ధన లాభం.

**సింహం:** క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. పిల్లల గురించి తాపత్రయ పడతారు.

**కన్య:** సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ఋణ తీసుకుంటారు.

**తుల :** నూతన విద్యపై ఆసక్తి చూపుతారు. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:** ఊహించని ప్రయాణాలు లాభిస్తాయి. రాజకీయ పైరవీలు లాభిస్తాయి.

**ధనుస్సు:** పాత మిత్రుల నుంచి శుభవార్తలు అందుతాయి. సంఘంలో ఆదరణ కలిగి ఉంటారు.

**మకరం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది.

**కుంభం:** భాగస్వామి సలహాలు తీసుకుంటారు. నూతన పెట్టుబడులు లాభిస్తాయి.

**మీనం:** స్థిరాస్తి వివాదాలు పరిష్కారం దశకు చేరుకున్నాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## సజ్జలపై ఇసికి అచ్చెన్నాయుడు ఫిర్యాదు

>> ప్రభుత్వ పదవిలో ఉంటూ. వేతనం తీసుకుంటూ రాజకీయ నాయకుడిలా మాట్లాడుతున్నారని అచ్చెన్న తన ఫిర్యాదులో ఆరోపించారు. ఆయన ప్రభుత్వ పరిధిలో ఉన్నారనే విషయాన్ని విస్మరించి వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై వ్యవహరిస్తున్నారు. విపక్షాలపై పలు కువిమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వ సలహాదారు అంటే రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని ఉందన్నారు. సజ్జల మాత్రం ఇందుకు భిన్నంగా ఆయన వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ పదవిని దుర్వినియోగం చేస్తూ సజ్జల పలు వ్యవహారాలు నడిపిస్తున్నారన్నారు. ఆయనను ప్రభుత్వ పదవినుంచి తప్పించాలన్నారు. లేని పక్షంలో విపక్షాలకు ఆయన వలన ఇబ్బందులు ఏర్పడుతుందన్నారు. గత అయిదేళ్ళగా ప్రభుత్వ సలహాదారుడిలా కాకుండా వైకాంగ్రెస్‌పార్టీ కార్యకర్త మాదిరిగా ఆయన ప్రతిపక్షాలపై పని కట్టుకుని మీడియా సమావేశాలు పెట్టి పలు అసత్యాలు చెబుతున్నారన్నారు. ప్రభుత్వ వేతనం తీసుకుంటూ ఎన్నికల కోడ్ ప్రవర్తనావళిని ఉల్లంఘిస్తున్నారన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకుగాను ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఎన్నికలు సజావుగా జరగాలంటే వెంటనే ఆయన్ని ఆ పదవి నుంచి తొలిగించాలన్నా అచ్చె న్ననాయుడు విజ్ఞప్తి చేసారు, అచ్చెన్ననాయుడు అందించిన ఫిర్యాదుపై స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల కమీషనర్ వెల్లడించారని ఈ సందర్భంగా ఆయన మీడియాకు తెలిపారు. సజ్జలను ప్రభుత్వ సలహాదారు బాధ్యతనుంచి ఈసీ తొలిగించడం అనివార్య మన్నారు.



బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరితో భేటీ అయిన మంద కృష్ణ

# పురందేశ్వరితో మంద కృష్ణ భేటీ

**విజయవాడ, మార్చి25, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో సోమవారం ఏపీ భారతీయ జనతాపార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందా కృష్ణ కలుసుకున్నారు. ఎస్సీ వర్గీకరణతో సహా 35డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని ఆమెకు అందజేసారు. అనంతరం కొద్దిసేపు పురందేశ్వరితో కృష్ణ బేటీ అయ్యారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకుంటారనే నమ్మకం తమకు ఉందని కృష్ణ పురందేశ్వరితో వ్యాఖ్యానించారు. పురందేశ్వరి ఆయనతో తమ పార్టీ ఎస్సీవర్గీకరణకు కట్టుబడి ఉందని స్పష్టం చేసారు. ఏపీలో ఎన్డీఏకు పూర్తి స్థాయిలో మద్దతుగా ఉంటామని కృష్ణ ఆమెకు తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రధాని మోడీ ఎంతో కృషి చేస్తున్నారని కృష్ణ ప్రశంసించారు. కృష్ణ నిన్న టీడీపీ అధినేత చంద్రబాబును కలిసి ఎమ్మార్పీఎస్ ఎన్డీఏకు మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. 14 మంది మాదిగలకు అసెంబ్లీకి పోటీ చేసేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో మళ్ళీ తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వస్తేనే మాదిగలకు న్యాయం జరుగుతుందని కృష్ణ పై పరిణామాల నేపథ్యంలో మీడియాతో మాట్లాడుతూ అన్నారు. రాష్ట్రంలో గత అయిదేళ్ళ కాలంలో సీఎం జగన్ ఎస్సీలకు చేసిందేమీ లేదన్నారు. ఎంతో తెలివిగా ఎస్సీలను ఆయన మోసం చేసారని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో ఎస్సీలు ఆయనకు గట్టి గుణపాఠం చెబుతారన్నారు.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:25/03/24

**DAY - SINGAM SERIES Dr No:232**
1st Prize Rs.100000/- 293948
2nd Prize Rs.7000/- 03199
3rd Prize Rs.3500/-
08117 37436 45838 46675 47748
60642 68656 82462 89345 96008
4th Prize Rs.200/-
0503 0706 0997 2812 3113 3444 7677
8024 8310 9781
5th Prize Rs.100/-
1472 1680 2648 5864 6700 6796 6928
6962 7572 7900
6th Prize Rs.50/-
0060 1475 3017 4558 5890 7429 9444
0164 1605 3271 4657 5938 7430 9542
0166 1638 3274 4804 6179 7561 9544
0218 1850 3322 4822 6238 7567 9591
0338 1965 3407 4830 6366 8047 9740
0464 2078 3439 4914 6485 8089 9767
0480 2097 3450 4920 6616 8115 9801
0530 2194 3463 5003 6662 8153 9829
0607 2436 3706 5138 6672 8416 9910
0622 2539 3805 5270 6701 8466 9926
0701 2553 4183 5318 6805 8504
0792 2636 4196 5367 7005 8545
0797 2715 4223 5431 7135 8592
0966 2824 4501 5521 7387 8803
1113 2903 4505 5730 7408 8953

**DAY - KUIL SERIES Dr No:232**
1st Prize Rs.100000/- 442121
2nd Prize Rs.7000/- 20245
3rd Prize Rs.3500/-
10881 21628 31556 44645 52114
67087 71336 71913 91599 95666
4th Prize Rs.200/-
0070 2053 2873 3854 3865 5727 6162
8106 8144 9192
5th Prize Rs.100/-
0889 1066 1154 1624 1679 4893 5935
6639 7117 7794
6th Prize Rs.50/-
0157 2044 3387 4630 5827 7585 9521
0270 2108 3408 4910 5830 7716 9544
0469 2224 3474 4990 5850 7777 9552
0612 2363 3537 5020 5858 8026 9573
0866 2431 3584 5032 5915 8095 9585
0898 2596 3649 5055 5916 8242 9614
1157 2600 3692 5086 5926 8329 9623
1174 2692 3752 5141 5989 8446 9663
1215 2730 3757 5208 6271 8576 9750
1529 2764 3932 5455 6439 8862 9932
1616 2877 3958 5481 6594 8878
1739 2963 4077 5602 6770 8948
1764 2982 4184 5622 7031 8974
1837 3160 4218 5711 7107 8992
1932 3163 4453 5809 7165 9361

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:25/03/24

**DAY - ROSA SERIES Dr No:232**
1st Prize Rs.100000/- 176371
2nd Prize Rs.7000/- 29943
3rd Prize Rs.3500/-
07438 18181 31508 63618 70309
79786 81180 86636 89132 96389
4th Prize Rs.200/-
0474 0561 1844 6617 7008 7380 7728
7864 8851 9649
5th Prize Rs.100/-
2082 2925 3352 4370 5501 7615 8234
8295 8491 8566
6th Prize Rs.50/-
0073 1073 3264 4515 6152 8093 9311
0157 1116 3385 4675 6174 8200 9329
0213 1211 3461 4920 6254 8277 9415
0232 1291 3467 4934 6463 8288 9445
0401 1390 3520 5054 6682 8307 9488
0413 1582 3678 5084 6723 8401 9578
0433 1756 3770 5206 6982 8446 9768
0683 2154 3801 5230 7161 8749 9822
0776 2204 3843 5425 7458 8803 9962
0778 2248 3929 5602 7598 8835 9979
0855 2288 4062 5603 7797 8873
0903 2757 4063 5629 7834 9014
0991 2947 4222 5841 7877 9119
1019 3021 4237 6105 7914 9247
1061 3070 4385 6116 7932 9293

**DAY - DEAR SERIES Dr No:232**
1st Prize Rs.100000/- 683286
2nd Prize Rs.7000/- 90775
3rd Prize Rs.3500/-
04794 14740 23464 26523 47937
55430 66815 73075 91847 99673
4th Prize Rs.200/-
1105 1466 1493 3497 6468 6705 7131
7644 8609 9898
5th Prize Rs.100/-
0851 1684 2046 2348 2862 5605 5825
6191 7992 8188
6th Prize Rs.50/-
0027 1551 3446 4589 5711 7325 8841
0086 1560 3457 4606 5713 7329 9061
0351 1607 3494 4636 5764 7344 9267
0466 1654 3624 4860 5767 7668 9389
0607 1899 3638 4935 6158 7685 9405
0770 2239 3645 5076 6360 7758 9408
0833 2556 3774 5094 6390 7925 9579
0845 2662 3940 5134 6501 8007 9769
1207 2704 3984 5246 6600 8185 9925
1323 2796 4244 5251 6689 8212 9929
1373 2823 4334 5386 6764 8443
1410 2852 4373 5387 6820 8668
1434 3200 4465 5405 6841 8669
1453 3337 4512 5662 7124 8697
1497 3426 4583 5683 7169 8776

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:25/03/24

**DAY - THANGAM SERIES Dr No:232**
1st Prize Rs.100000/- 456997
2nd Prize Rs.7000/- 75783
3rd Prize Rs.3500/-
24526 30727 40325 47420 61680
72428 80204 88748 95249 95688
4th Prize Rs.200/-
0068 0734 2404 3246 4217 7104 7212
8904 9279 9862
5th Prize Rs.100/-
1190 2492 3065 3489 3710 3837 4185
4966 7040 8714
6th Prize Rs.50/-
0229 1304 2680 3633 5094 6585 8548
0301 1354 2747 3792 5169 6662 8552
0364 1464 2832 3832 5178 6719 8746
0396 1548 2859 3888 5313 6848 8818
0488 1608 2892 3984 5368 6984 9064
0626 1611 3130 4083 5374 7045 9124
0672 1724 3161 4144 5492 7071 9168
0744 2035 3163 4279 5604 7328 9241
0769 2154 3228 4325 5881 7369 9398
0800 2239 3241 4357 6129 7472 9885
0804 2388 3300 4436 6231 7666
0946 2495 3364 4882 6245 7676
1033 2522 3440 4905 6264 8045
1117 2571 3537 4927 6285 8319
1296 2622 3541 5077 6380 8392

**DAY - VAIRAM SERIES Dr No:91**
1st Prize Rs.50000/- 728410
2nd Prize Rs.7000/- 64104
3rd Prize Rs.3500/-
04770 04911 15374 24717 25662
25961 38381 87798 92114 96813
4th Prize Rs.200/-
0654 1471 2747 3190 4405 5285 6091
9136 9153 9689
5th Prize Rs.100/-
0077 0315 0583 0802 3109 3161 5878
6138 8187 9003
6th Prize Rs.50/-
0154 2521 3391 4945 6483 7800 9219
0227 2660 3523 5290 6691 7843 9291
0351 2690 3624 5334 6786 7918 9327
0573 2708 3816 5422 6796 7977 9345
0590 2806 3952 5701 7002 8032 9598
0764 2909 4050 5731 7093 8064 9637
1005 2967 4124 6018 7121 8126 9794
1094 3003 4163 6026 7171 8136 9840
1186 3014 4226 6053 7205 8313 9928
1512 3022 4462 6095 7290 8319 9952
1603 3060 4470 6144 7345 8794
1624 3241 4521 6146 7346 8838
2155 3252 4539 6231 7382 8949
2218 3259 4545 6243 7452 8993
2395 3360 4907 6403 7555 9129

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:25/03/24

**DAY - NALLANERAM SERIES Dr No:232**
1st Prize Rs.50000/- 866158
2nd Prize Rs.7000/- 41728
3rd Prize Rs.3500/-
00471 03552 05524 34266 37628
39787 43141 62897 92404 95871
4th Prize Rs.200/-
1090 3142 4460 5105 6616 7400 7427
8232 9299 9333
5th Prize Rs.100/-
1535 2448 2743 4298 4955 5169 7146
7262 7641 7744
6th Prize Rs.50/-
0023 1739 3041 4790 5879 7739 9055
0039 1813 3291 4884 6007 7834 9113
0092 1922 3319 4968 6086 7937 9234
0155 2132 3353 4978 6089 7962 9320
0337 2375 3505 4982 6188 8037 9420
0482 2456 3562 4983 6360 8044 9460
0591 2605 3608 5019 6450 8180 9633
0782 2621 3822 5155 6571 8225 9723
0793 2786 3934 5211 6848 8405 9913
0836 2876 3952 5279 6940 8464 9980
1092 2901 4135 5413 6990 8520
1120 2937 4284 5454 6992 8831
1620 2992 4336 5565 7236 8865
1656 3010 4692 5629 7273 8949
1675 3018 4784 5699 7716 9005

**DAY - MANI SERIES Dr No:91**
1st Prize Rs.50000/- 396191
2nd Prize Rs.7000/- 44547
3rd Prize Rs.3500/-
17252 27379 33139 51000 58514
71380 72495 77582 82967 99153
4th Prize Rs.200/-
0784 1512 2730 3001 3115 4933 5577
7376 8114 9031
5th Prize Rs.100/-
0395 2097 2184 3860 4424 5705 5988
6311 6457 9448
6th Prize Rs.50/-
0069 1232 2939 4065 5837 7734 8827
0145 1347 2947 4164 6227 7739 9092
0282 1508 2963 4344 6409 7756 9415
0367 1603 3016 4454 6559 7852 9450
0793 1646 3057 4687 6578 7872 9632
0827 1682 3084 4715 6718 7922 9651
0880 1737 3177 4813 6737 8066 9735
0904 1768 3293 4901 6859 8089 9780
0935 1855 3332 5005 6914 8110 9844
0952 1904 3468 5169 7147 8301 9845
1065 2161 3608 5186 7270 8435
1174 2228 3644 5215 7298 8495
1184 2313 3745 5680 7340 8612
1186 2652 3837 5747 7637 8633
1209 2936 3930 5800 7642 8731

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:25/03/24

**DAY - KUMARAN SERIES Dr No:232**
1st Prize Rs.50000/- 556349
2nd Prize Rs.7000/- 34249
3rd Prize Rs.3500/-
01845 10243 23415 25642 35921
37490 41219 86867 87819 90872
4th Prize Rs.200/-
0282 0288 1027 2157 2607 3125 3366
5296 8667 9489
5th Prize Rs.100/-
0128 0312 0761 1144 2680 2955 3855
4664 6103 6602
6th Prize Rs.50/-
0082 1285 2759 4394 6188 7295 8901
0102 1308 2912 4407 6224 7301 9010
0209 1328 3043 4542 6266 7313 9250
0371 1392 3083 4663 6268 7523 9455
0381 1398 3245 4926 6307 7620 9548
0468 1453 3309 4946 6481 7655 9554
0481 1504 3451 5071 6624 7679 9615
0492 1613 3455 5264 6685 7732 9796
0525 1731 3483 5279 6758 7763 9879
0625 2168 3516 5319 6765 7920 9940
0635 2175 3555 5646 6869 7923
0991 2307 3660 5755 6877 8264
1117 2522 3792 5889 6900 8558
1212 2593 4108 5906 7224 8750
1235 2743 4321 6025 7225 8789

**DAY - VISHNU SERIES Dr No:232**
1st Prize Rs.50000/- 962995
2nd Prize Rs.7000/- 43535
3rd Prize Rs.3500/-
04801 10736 21264 33668 47159
56280 62035 62500 82871 84750
4th Prize Rs.200/-
0460 0932 1216 4174 4610 4866 7300
7354 9291 9560
5th Prize Rs.100/-
0536 0870 2132 4106 5286 5618 5854
6696 8576 8931
6th Prize Rs.50/-
0052 1123 3104 4367 6179 7248 8571
0098 1134 3196 4424 6182 7522 8652
0146 1177 3375 4479 6399 7600 8750
0247 1224 3466 4607 6495 7632 8845
0334 1435 3610 4655 6503 7687 9055
0337 1659 3665 4860 6738 7704 9280
0455 1663 3666 4977 6747 7741 9519
0472 1885 3820 5106 6754 7756 9754
0627 2067 3853 5213 6763 7920 9805
0672 2242 3882 5319 6781 7938 9853
0703 2737 3936 5320 6832 8114
0771 2873 3981 5441 6908 8203
0866 2998 3986 5696 7001 8413
1013 3040 4004 6071 7066 8421
1019 3043 4137 6143 7214 8514

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:25/03/24

**DAY - SWARNALAXMI SERIES Dr No:232**
1st Prize Rs.50000/- 564875
2nd Prize Rs.7000/- 97194
3rd Prize Rs.3500/-
18321 29325 29741 31521 42220
42511 53334 64221 75636 86622
4th Prize Rs.200/-
1105 1894 2730 4260 5870 6714 7380
7542 7731 9791
5th Prize Rs.100/-
0998 2841 3415 4282 4290 5046 5116
6951 7662 9237
6th Prize Rs.50/-
0022 1443 2731 4578 6144 7142 8954
0119 1533 2740 4590 6181 7280 9017
0124 1592 2810 4616 6193 7529 9130
0241 1779 2979 4780 6271 7641 9169
0441 1910 2993 4827 6364 7692 9245
0453 1982 3120 4853 6429 7880 9492
0531 2109 3293 4907 6544 7920 9529
0552 2174 3518 5213 6552 7953 9818
0623 2259 3886 5431 6578 8341 9838
0798 2378 3929 5567 6580 8392 9916
0916 2386 4009 5646 6601 8514
1041 2457 4160 5836 6659 8567
1190 2462 4176 5940 6883 8619
1197 2561 4306 6002 7100 8746
1207 2589 4411 6088 7128 8894

**DAY - LION SERIES Dr No:91**
1st Prize Rs.50000/- 728948
2nd Prize Rs.7000/- 85917
3rd Prize Rs.3500/-
17348 28399 39165 41134 41893
52278 63485 74355 85192 96366
4th Prize Rs.200/-
1086 1373 2801 3858 3995 4322 6789
6900 7254 8994
5th Prize Rs.100/-
1087 1185 1597 2476 2564 3113 4350
7004 7402 7998
6th Prize Rs.50/-
0044 1918 2915 5188 6770 8041 9011
0276 1931 3138 5214 6796 8125 9293
0360 1993 3157 5241 6817 8147 9297
0730 2036 3289 5276 6832 8185 9439
0737 2139 3491 5470 6842 8309 9463
0770 2164 3605 5554 6859 8356 9537
0857 2199 3932 5683 7056 8461 9608
0923 2342 4032 5701 7623 8462 9853
1186 2349 4377 5760 7658 8464 9929
1228 2380 4496 5862 7739 8510 9943
1229 2383 4550 5962 7795 8617
1259 2404 4629 6064 7907 8766
1333 2634 4653 6218 7916 8992
1355 2776 4814 6309 7937 8998
1689 2897 4971 6739 7979 9009

26-3Pg3exHMNWJQE.qxd:26-3Pg3exHMNWJQE.qxd 01/01/01 6:33 AM Page 1





## రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హోలీ శుభాకాంక్షలు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హోలీ శుభాకాంక్షలను "ఎక్స్" వేదికగా తెలియజేసారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హోలీ, ప్రజల జీవితాల్లో ఈ పండుగ సుఖ సంతోషాలను నింపాలని కోరుకుంటున్నానన్నారు. అందరికి హోలీ శుభాకాంక్షలు అంటూ ఆయన "ఎక్స్"ట్వీట్ చేసారు. మన జీవితాల్లో సంతోషాన్ని వికసించే వసంత రుతువుకు స్వాగతం పలుకుతూ రంగుల హోలీ అందరికి ఆనంద పంచాలని కోరుకుంటున్నానంటూ మరో ప్రకటనలో సీఎం జగన్ ప్రజలకు సందేశాన్ని పంపించారు. క్షేత్ర స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మన ప్రభుత్వం అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది. ప్రతి పేద ,సామాన్య, మధ్య తరగతి కుటుంబాల్లో సుఖసంతోషాలు ఆనందం వెల్లవిరియాలనే ఆకాంక్షతో మనం ఎన్నో పథకాలు అమలు చేసామన్నారు. విద్య. వైద్యం, ఉపాధి, వ్యవసాయం, మహిళా సంక్షేమం, పారిశ్రామిక రంగాలతో పాటు మిగిలిన అన్ని రంగాల్లో సమాంతర అభివృద్ధి చేయాలని భావించామన్నారు. ఒక మనస్సును మంచిచేయడం ద్వారానే గెలవగలమన్నారు. పేదరికం అనే సమస్య నిర్మూలన దిశలో మన ప్రభుత్వం విరామం ఎరుగక అడుగులు ముందుకు వేస్తోందన్నారు. ప్రతి కుటుంబంలోను నిత్యవసంతం వెల్లి విరియాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. హోలీ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. అందరు క్షేమంగా ఉంటేనే మన లక్ష్యం నేరవేరుతుందన్నారు. హోలీ ప్రతి మనిషిలోను తనపై నమ్మకం పెంచడంతో పాటు, తన తోటి వారి పట్ల ప్రేమను పెంచుతుందన్నారు.

# ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం

## ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, టిటిడి జెఇఒ

**రాజంపేట అర్బన్, మార్చి 25, ప్రభాతవార్త:** ఆంధ్ర భద్రాద్ది ఒంటిమిట్ట శ్రీ కోదండరామసాకవమి వారి ఆలయంలో ఏప్రిల్ 17నుంచి 25వ తేది వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలు. ఏప్రిల్ 22న సాయంత్రం 6.30 నుండి 8.30గంటల వరకు శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం చెప్పారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ విజయరామరాజు, జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ జిల్లా యంత్రాంగంతో సోమవారం ఒంటిమిట్టలో జేఈఓ సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా జేఈఓ మాట్లాడుతూ టిటిడిలోని అన్ని విభాగాలు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని జేఈఓ అధికారులను కోరారు.



ఒంటిమిట్ట కోదండ రామాలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ విజయరామరాజు, టిటిడి జెఈఓ వీరబ్రహ్మం ఇతర అధికారులు

గతంలో జరిగిన లోటుపాట్లను సవరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకొని బ్రహ్మోత్సవ ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

బ్రహ్మోత్స వాలలో ఏప్రిల్ 16వ తేది అంకురార్పణం, ఏప్రిల్ 17న శ్రీరామనవమితో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభ మవుతాయన్నారు. ఏప్రిల్ 20వ తేది హనుమంత వాహణం, ఏప్రిల్ 21 గరుడవాహణం, ఏప్రిల్ 22వ తేది సీతారాముల కళ్యాణాన్ని అత్యంత అధ్భుతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఏప్రిల్ 23న రథోత్సవము, ఏప్రిల్ 25న చక్రస్నానం, ఏప్రిల్ 26న పుష్పయాగము జరుగుతాయని తెలిపారు.

# 'బస్సుయాత్ర' కాదు.. 'క్షమాపణ యాత్ర' చేయండి



## - హామీలు అమలుచేయకుండా 99శాతం చేశానంటూ మోసం చేయటంపై క్షమాపణలు చెప్పాలి

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**అమరావతి, మార్చి 24, ప్రభతవార్త ప్రతినిధి:** ఐదేళ్లుగా గడప దాటి బయటకు రాని సిఎం జగన్‌రెడ్డి ఇపుడు బస్సుయాత్ర అంటూ ప్రజల్లోకి వెళ్లే కనీస అర్హత లేదని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య పేర్కొన్నారు. సిఎం బస్సుయాత్రపై ఎవరికీ ఎలాంటి అభ్యంతరం లేదని అయితే ముందుగా ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పాలని అన్నారు. సోమవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో వర్ల రామయ్యమీడియాతో మాట్లాడారు. ప్రజల అనుమానాలు, సందేహాలను సిఎంజగన్‌రెడ్డి నివృత్తిచేయాలని అడుగుతున్నామని అన్నారు. పాదయాత్రలో, ఎన్నికల మేనిఫెస్టోలో దాదాపు 730కి పైగా హామీలిచ్చారని, ఆ హామీల్లో ఎన్ని నెరవేర్చాలో సమాధానం చెప్పమని మేం అడుగుతున్నామని అన్నారు.. 730 హామీలిచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అందులో 85శాతం అంటే 631కి పైగా హామీలను అమలు చేయలేదని తెలిపారు. దీనిపై బాధ్యతగల ప్రతిపక్షంగా ఇప్పటికే పుస్తకాన్ని కూడ ఆవిష్కరించినట్టు వర్ల రామయ్య గుర్తుచేశారు.. ప్రజలకుసమాధానం చెప్పకుండా 99శాతం హామీలు అమలు చేశామంఊ సిఎం హోదాలో అబద్ధాలు చెప్పటం బాధాకరమని అన్నారు. ఏ ఊరికి ఏ హామీనిచ్చారో వాటిని ఎందుకు అమలు చేయలేదో. ఎందుకు తుంగలో తొక్కారో ఆయా ప్రాంత ప్రజలకు సమాధానంచెప్పాలని డిమాండ్ చేశారు.. 'మేమంతా సిద్ధం' అంటున్న వారు ఎలా మీరు సిద్ధమో సమాధానం చెప్పాలని అన్నారు. ఈమేరకు పాదయాత్ర, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు సంబంధించిన వీడియోను వర్ల రామయ్య మీడియా సమక్షంలో ప్రదర్శించారు.. మద్యనిషేధం చేసిన తర్వాతే ఓట్లు అడుగుతానని చెప్పింది మీరుకాదా? మద్యనిషేధం చేయకపోగా నాసిరకమైన మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్ది లక్షల మంది ఆరోగ్యం పాడుచేసింది మీరు కాదా? అంటూ నిలదీశారు..వారి భార్యల మాంగల్యాలు తెగి మంటల్లో కాలిపోయింది నిజం కాదా? అని పేర్కొంటూ అందుకే రాష్ట్రంలోని ప్రతి మహిళకు ముందుగా క్షమాపణ చెప్పి బస్సుయాత్రను ప్రారంభించాలని అన్నారు.

# ఎన్నికల్లో అధికారులు సమర్థవంతంగా వ్యవహరించాలి

## బిఎల్‌ఒలు మాక్ పోలింగ్‌పై అవగాహన కలిగిఉండాలి: కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ



సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్

**శ్రీకాళహస్తి,మార్చి 25 ప్రభాతవార్త** రానున్న ఎన్నికల్లో అధికారులు సమర్థవంతంగా పని చేయాలని బిఎల్‌వోలు మాక్ పోలింగ్‌పై ప్రత్యేక అవగాహన కల్గి ఉండాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్.లక్ష్మీశ అన్నారు. సోమవారం ఆయన రెవెన్యూ అధికారులతో కలసి శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని స్ట్రాంగ్‌రూం, పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అదికారులకు దిశ దెశ నిర్దేశం చేసారు. కీలకమైన ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. ఎక్కడా వివాదాలు, విమర్శలు, ఆరోపణలకు అవకాశం లేకుండా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. ఇక బిఎల్‌వోలు మాక్‌పోలింగ్‌పై ప్రత్యేక అవగాహన కల్గి ఉండాలని సూచించారు.

**స్ట్రాంగ్ రూం పరిసరాల పరిశీలన:**

శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు 269 పోలింగ్ కేంద్రాల్లో వేసిన ఓట్ల బ్యాలెట్ బాక్సులను భద్రపరచు స్కిట్ కళాశాల ఆవరణ పరిసరాలను కలెక్టర్ లక్ష్మీశ పరిశీలించిన పుడు ఆయనకు ఆర్‌డిఓ రవి శంకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్ బాబులు వివరించారు. శాంతి భద్రతలకు సంబంధించి కలెక్టర్ ఆరాతీశారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులకు సూచనలు చేస్తూ స్ట్రాంగ్ రూం, పంపిణి కేంద్రాలు ఏర్పాట్లును త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు తరలించే ఈవి ఎంలు, వివి ప్యాట్‌లు భద్రపరిచే స్ట్రాంగ్ రూ ములు, అక్కడ నుంచి కౌంటింగ్ కేంద్రాలకు తరలి వెళ్లె రూట్‌మ్యాప్‌లతో పాటు భద్రతా అంశాలను కలెక్టర్ పరిశీలించారు.

**పోలింగ్ కేంద్రాల పరిశీలన:**

జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ శ్రీకాళహస్తి మున్సిపాలిటిలోని భాస్కరపేటలోని 96,97,98 పోలింగ్ బూత్‌లను వ్యక్తిగతంగా పరిశీలించారు. అలాగే శ్రీకాళహస్తి మండలంలోని తెలుగుదేశం అభ్యర్థి స్వగ్రామమైన ఊరందూరులోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 45వ నెంబర్ పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. ఈ ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు పదే పదే ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మంచినీటి వసతి, మరుగుదొడ్లు తదితర మౌళిక సదుపాయాలను కల్పించాలని సూచించారు.

కలెక్టర్‌తో పాటు శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రవిశంకర్‌రెడ్డి, తహసిల్దార్లు జనార్ధన్‌రాజు, సర్వేయర్ హరి, డిఎస్పీ ఉమామహేశ్వర్‌రెడ్డి, సిఐ అజయ్‌కుమార్, బిఎల్‌ఒలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# పలు కీలక పోటీ పరీక్షల నిర్వహణ తేదీల్లో మార్పులు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏప్రిల్ ,మే .జూన్ నెలల్లో జరగాల్సిన పలు కీలక పోటీ, ప్రవేశ పరీక్షల తేదిలో మార్పులు చోటు చేసుకున్నాయి. దేశ వ్యాప్తంగా ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి, రాష్ట్రంలో నాలుగవ దశలో అసెంబ్లీ, పార్లమెంటుకు ఎన్నికలు మే నెలల్లో జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఏపీ, తెలంగాణాలో జరిగే ఈఏపీ సెట్‌తో పాటు నీట్‌పీజీ, అఖిల భారత సర్వీసుల్లో (యుపీఎస్సీ)ఎంపిక కోసం జరిగే సివిల్ ప్రిలిమనరీ పరీక్షను సైతం రీషెడ్యూల్ చేసారు. ఈ మార్పులను అభ్యర్ధులు గమనించాల్సి ఉంది. ఆయా పరీక్షల తేదిలను చూస్తే యుపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ, పారెస్ట్ సర్వీసెస్ స్క్రీనింగ్ పరీక్షలు తేదీలు మారాయి. గతంలో ప్రకటించిన తేదీలను అనుసరించి ఈ పరీక్షలు మే 26న జరగాల్సి ఉంది. ఎన్నికల కారణంగా జూన్ 15కు మార్పు చేసారు. ఏపీ ఈఏపీ సెట్ 2024 ఇంజినీరింగ్, వ్యవసాయ, పార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 13 నుంచి 19 వరకు జరగాల్సి ఉంది. వీటిని మే 16 నుంచి 22 వరకు మార్పు చేసారు. ఏపీ పీజీ సెట్ 2024 పరీక్షల్లోను మార్పు చోటు చేసుకుంది. గతంలో ప్రకటించిన షెడ్యూల్‌ను అనుసరించి ఈ పరీక్షలు జూన్ 3 నుంచి 7 వరకు జరగాల్సి వుంది. అయితే జూన్ 10 నుంచి 14 వరకు మార్పు చేసి పరీక్షలు నిర్వహిస్తున్నారు. నీట్ పీజీ 2024(వైద్య విద్య ప్రవేశ పరీక్ష) జాతీయ వైద్య కమీషన్‌ను జూన్ 23కు మార్చింది. ఎన్నికలో సంబంధం లేకపోయి నప్పటికీ గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జూలై 7న జరగాల్సిన ఈ పరీక్ష తేదీని రెండు వారాల పాటు ముందుకు జరుపుతూ నిర్ణయం తీసుకుంది.

# నేటి నుంచి 'నిజం గెలవాలి' పర్యటన



**అమరావతి, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి మంగళవారం నుంచి పర్యటించనున్నారు.. చంద్రబాబు అరెస్టు సమయంలో మనస్థాపానికి గురై మృతిచెందిన పార్టీ కార్యకర్తలకుటుంబాలను ఆమె పరామర్శించనున్నారు. 26న తేదీనఉదయం రాజమహేంద్రవరం విమానాశ్రయానికి చేరుకుంటారు.. నరసాపురం, ఏలూరు, మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గాల్లో భువనేశ్వరి పర్యటన ఖరారైంది.. 26 నుంచి 29వ తేదీ వరకు 4 రోజులపాటు పర్యటిస్తారు. 26న పోలవరం, చింతలపూడి నియోజకవర్గాల్లోనూ, 27న పోలవరం, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, గన్నవరం నియోజకవర్గాల్లో భువనేశ్వరి పాల్గొంటారు. 28న నూజివీడు, గుడివాడ, పెనమలూరు నియోజకవర్గాలు, 29న మచిలీపట్నం, అవనిగడ్డ నియోజకవర్గాల్లో పర్యటన సాగనుంది.

# పోక్సో కేసులో ముద్దాయికి పదేళ్లు జైలు!

**రాజవొమ్మంగి, మార్చి 25, ప్రభాతవార్త** మహిళలు, చిన్నారులపై వేదింపులకు పాల్పడితే కఠినశిక్షలు తప్పవని అల్లూరిజిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా హెచ్చరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో పోక్సో కేసులో ముద్దాయికి ఆరేళ్ళ విచారణ తదుపరి పదేళ్ళు జైలు శిక్షను విధిస్తూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడ స్పెషల్ కోర్టు జడ్జి ఎల్.వెంకటేశ్వరరావు సోమవారం వాదనలు తరువాత ముద్దాయి, మారేడుబాక గ్రామానికి చెందిన చిట్టోజి లోవరాజు(26)సం. పదేళ్ళు జైలుశిక్ష విధిస్తూ తీర్పుని ఇచ్చారని జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాథరావు అన్నారు. ఈకేసుపైప్రస్తుత జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మారేడుబాక గ్రామానికి చెందిన ముద్దాయి చిట్టోజి లోవరాజు (26)సం. అదే గ్రామానికి చెంది ఇంట్లో ఒంటరిగా ఉన్న మైనర్ బాలికపై అత్యాచార యత్నానికి ప్రయత్నించగా ప్రతిఘటించడంతో కత్తితో దాడి చేసి పరారయ్యాడు. అగష్టు మూడో తేదీ 2018సం. జడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు ఇవ్వడంతో అప్పటి ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ క్రైమ్ నెంబరు 30/18 అండర్ సెక్షన్ 307,376 రెడ్‌విత్ 511, ఐపిసి అండ్ సెక్షన్ 7 రెడ్‌విత్ 8 ఆఫ్ పోక్సో యాక్టు 2012 ప్రకారం కేసుగా నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేసి కోర్టుకు చార్జ్ షీట్ దాఖలు చేసారు. అప్పటి నుండి విచారణ కొనసాగింది. కాకినాడ పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రోసిక్యూటర్ పితాని శ్రీనివాసరావు బలమైన వాధనలను వినిపించగా స్పెషల్ కోర్టు జడ్జి ఎల్.వెంకటేశ్వరరావు 10 సం.శిక్ష విదిస్తూ తీర్పునిచ్చారు.

కేసులో పోక్సో కోర్టు పబ్లిక్ ప్రోసిక్యూటర్ పితాని శ్రీనివాసరావు, కేసును ఎప్పటికప్పుడు ముందుకు వెళ్ళేందుకు పనిచేసిన రాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు, పోక్సో హెడ్‌కానిస్టేబుల్ కె.కోటేశ్వరరావులకు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా ప్రత్యేకంగా అభినందించారు.

# జగన్‌రెడ్డిని వెంటాడుతున్న ఓటమి భయం

## టిడిపి కార్యకర్తలపై భౌతికదాడులు దుర్మార్గం

### - టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



**అమరావతి, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** హింసా రాజకీయాల్లో జగన్‌రెడ్డిని వైసిపి మూకలు మించిపోయారని, పెదకూరపాడు టిడిపి కార్యకర్తలపై వైసిపి మూకల దాడి దుర్మార్గమని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.. వైసిపి ఆగడాలు నచ్చక ఆ పార్టీ మారితే తప్పెలా అవుతుందని నిలదీశారు.. ఓటమి భయంతో వైసిపి మూకలు హింసా రాజకీయాలు చేస్తూ పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు.. అధికర మదంతో టిడిపి కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్నారని అన్నారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు వైసిపికార్యాలయం తగలబడిన ఘటనలో టిడిపి కార్యకర్తలు కంచేటి సాయి, దండ నాగేంద్ర జానీలపై అక్రమ కేసులు బనాయించారన్నారు. కంచేటి సాయిని అన్యాయంగా అరెస్టు చేశారని తెలిపారు. వైసిపి నేతలే కార్యాలయాన్ని తగలబెట్టి ఆ నెపాన్ని టిడిపిపై మోపటం దుర్మార్గం అని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధికోసం ఎంతకైనా దిగజారడంలో వైసిపి నేత లు, జగన్‌రెడ్డిని మించి పోయా రన టానికి ఈ ఘటనే నిదర్శనమని వ్యాఖ్యానించారు.. పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు నుంచి కంచేటి సాయికి ప్రాణహాని ఉందని అన్నారు.. గతంలో ఎమ్మెల్యే అనుచరుడిగా పనిచేసినసాయి, వైసిపి ఆగడాలు, వేధింపులు తట్టుకోలేక టిడిపి కండువా కప్పుకున్నాడని తెలిపారు.. అప్పటి నుంచి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సాయిపై కక్షకట్టారని అన్నారు. సాయి ఇంటిపైన ఎమ్మెల్యే కుమారుడు కళ్యాణ్ దాడి కూడ చేశారన్నారు. అయినా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం దేనిక సంకేతం? అని ప్రశ్నించారు..జగన్‌రెడ్డిని ఓటమి భయం వెంటాడుతోందని అన్నారు. 'ప్రజాగళం' సభకు వచ్చాడన్న కారణంగా గిద్దలూరుకుచెందిన మునయ్యను వైసిపి రౌడీలు నరికి చంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆళ్లగడ్డలో ఇమాన్ అనే యువకుడిని బలితీసుకున్నారన్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమల ఆలయం ముందు హోలీ ఆనందకేళి



**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం పౌర్ణమివేళ హోలీ పండుగను కలియుగవైకుంఠం తిరుమలలో పిల్లలు ఉల్లాసంగా జరుపుకున్నారు. తిరుమల స్థానిక చిన్నారులేగాక భక్త కుటుంబాల్లోని చిన్నారులు కొందరు దేవదేవుని ఆలయం ముందు రంగులు చల్లుకుని హోలీ ఆనందకేళి ఆడారు. ఒకరినొకరు మొఖాలకు రంగులు వేసుకుని ఉల్లాసంగా గడిపారు.

## వేడుకగా పౌర్ణమి గరుడసేవ

**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామికి సోమవారం రాత్రి మాఘమాసం పౌర్ణమి ఘడియల్లో అత్యంత వైభవంగా గరుడసేవ జరిగింది. 108వైష్ణవ దేశాలలో ఎంతో ప్రాధాన్యత ఉన్న గరుడసేవకు భక్తులు అశేషంగా తరలివచ్చారు. సోమవారం సాయంత్రంనిత్యకైంకర్యాలు పూర్తిచేసుకున్న తరువాత మలయప్పస్వామిని విశేషాభరణాలంకృతుడ్ని చేసి వాహనమండపం వద్దకు తీసుకువచ్చారు. ఇక్కడ గరుడ వాహనంపై ఆలయ అర్చకులు వేదమంత్రో చ్చరణల నడుమ కొలువుదీర్చారు. కర్పూర హారతు లిచ్చిన అనంతరం స్వామివారిని ఆలయ మాఢవీధుల్లో ఊరేగించారు. భక్తులు గోవింద నామస్మరణల మధ్య గరుడునిపై మలయప్పస్వామి మాఢవీధుల్లో వేచివున్న భక్తులను కటాక్షించారు.



ఈ వాహనసేవలో టిటిడి పెద్దజీయంగారు, చిన్నజీయంగారు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, విఎస్‌ఒ నందకిశోర్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన తుంబురుతీర్థ ముక్కోటి వేడుకలు

### - తీర్థస్నానం పాల్గొన్న 24వేలమంది భక్తులు



**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంఅటవీప్రాంతంలోని సప్తగిరుల్లో ప్రముఖ తీర్థమైన తుంబురుతీర్థముక్కోటి వేడుకలు సోమవారం మధ్యాహ్నం ప్రశాంతంగా ముగిశాయి. పవిత్రమైన ముక్కోటి పర్వదినాన 24వేలమంది భక్తులు పౌర్ణమి ఘఢియల్లో తీర్థస్నానం ఆచరించారు. తుంబురుతీర్థముక్కోటి పర్వదినం సందర్భంగా ఆది, సోమవారాలు రెండురోజులు టిటిడి అధికారులు భక్తులను అనుమతించి ,భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేపట్టింది. ఆదివారం ఉదయం నుండి నిరంతరాయంగా ఉదయం, సాయంత్రం పొంగలి, ఉప్మా, పాలు, మజ్జిగ అందించారు. మధ్యాహ్నం, రాత్రి సాంబారన్నం, పెరుగన్నం, పులిహోరా శ్రీవారి సేవకులు భక్తులకు పంపిణీ చేశారు. ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో భక్తులు భోజనం చేసేందుకు వీలుగా అవసరమైనషెడ్లు, మార్గ మధ్యలో నిచ్చెనలు, త్రాగునీటి కొళాయిలు ఏర్పాటు చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు, ఆస్తమా, స్థూలకాయం, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారిని తీర్థానికి అనుమతించలేదు. పాపవినాశనం వద్ద పార్కింగ్ సమస్య కారణంగా భక్తులను ఆర్టీసి బస్సులలో మాత్రమే అనుమతించారు. తుంబురుతీర్థానికి అటవీమార్గంలో వెళ్ళే సమయంలో భక్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టిటిడి విజిలెన్స్ విఎస్ఒ నందకిశోర్, ఏవిఎస్ఓ సాయిగిరిధర్, విజిలెన్స్, పోలీసులు తరచూ ప్రకటనలు చేశారు. పారిశుధ్యానికి పెద్ద పీటవేస్తూ అదనపు సిబ్బందిని నియమించారు. టిటిడి కల్పించిన అన్నప్రసాదాలు, సౌకర్యాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# అవనిగడ్డ టిడిపిలో చిచ్చు, నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థినే నిలపాలని డిమాండ్

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణాజిల్లా అవనిగడ్డ టీడీపీలో చిచ్చు రేగింది. టీడీపీ నియోజకవర్గంలో బలీయంగా ఉన్న నేపథ్యంలో జనసేనకు కేటాయించడాన్ని టీడీపీ వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. టీడీపీకే అవనిగడ్డకే కేటాయించి అభ్యర్థిగా మండలి బుద్ధప్రసాద్‌ను నిలిపాలని ఆ పార్టీ నేతలు కోరుతున్నారు. వారంత బుద్ధప్రసాద్ ఇంటి వద్ద సమావేశమై నియోజకవర్గం విషయంలో అధిష్టానం పునరాలోచన చేయాలని వారు డిమాండ్ చేసారు. అవనిగడ్డను జనసేనకు కేటాయించడాన్ని టీడీపీ వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి, ఇదే విషయాన్ని ఇప్పటికే అవనిగడ్డ టీడీపీ వర్గాలు అధిష్టానానికి స్పష్టం చేసి చెప్పారు. 2014లో ఈ నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి, శాసనసభ ఉపసభాపతి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ టీడీపీ అభ్యర్థిగా విజయం సాధించారు. 2019లో ఆయన టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి, ఇప్పటికే ఎంఎల్‌ఏ ఆయన సమీప బంధువు సింహాద్రి రమేష్ చేతిలో ఓటమి పాలయ్యారు. మాతృ భాషోద్యమంలో కీలకంగా వ్యవహరిస్తునే, ప్రజా సమస్యలపై ఆయన పోరాటం సాగిస్తున్నారు., టీడీపీ క్యాడరు ఆయనను నమ్ముకునే ఉంది. ఈ క్రమంలో టీడీపీ పొత్తులో ఈ సీటును జనసేనకు కేటాయించింది. జనసేన ఈ సీటుకు ఇంత వరకు అధికారికంగా అభ్యర్ధిని ప్రకటించలేదు. ఈ సీటును టీడీపీకే కేటాయించాలని మండలి బుద్ధ ప్రసాద్ నేతృత్వంలో తెలుగుదేశం వర్గాలు ఆందోళన చేపట్టాయి. కచ్చితంగా సీటు మండలికి ఇవ్వాలని దీనిపై సోమవారం సాయంత్రం లోపు నిర్ణయం తీసుకోవాలని టీడీపీ అధిష్టానానికి అల్టిమేటమ్ జారీ చేసింది. లేని పక్షంలో సున్నిత నిర్ణయమే తీసుకుంటామని టీడీపీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. అవనిగడ్డను టీడీపీకి కేటాయించకపోతే రాజీనామా చేసే దిశలో అవనిగడ్డ టీడీపీలోని మండలి బుద్ధప్రసాద్ వర్గానికి చెందిన కీలక నేతలు ఉన్నట్లు కీలక సమాచారం. అవనిగడ్డలో అసెంబ్లీని తమ పార్టీకి కేటాయించి, కార్యకర్తలతో టీడీపీ లొల్లి పెట్టించడం సరికాదని జనసేన నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఈ వ్యవహారాన్ని తమ పార్టీ దృష్టికి తీసుకుని వెళ్తామని వారంటున్నారు. మరో పక్క అవనిగడ్డలో జనసేన ముందు ప్రతిపాదించిన అభ్యర్ధిని కాకుండా మచిలీపట్టణం పార్లమెంటు అభ్యర్ధిగా ప్రకటించిన వల్లభనేని బాలశౌరిని అవనిగడ్డ అసెంబ్లీకి నిలపాలని భావిస్తోందంటున్నారు. పార్లమెంటుకు మరో అభ్యర్ధిని నిలిపే ఆలోచన చేస్తోందంటున్నారు.

# మీకు రోజులు దగ్గరపడ్డాయి: లోకేష్ వ్యాఖ్య

## వేటకొడవళ్లతో జనాల్ని వేటాడుతున్న వైఎస్సార్సీ మూకలు

### - పోలీసులు ఏం చేస్తున్నారంటూ ఆగ్రహం



**అమరావతి, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** ఐదేళ్లుగా జగన్ సాగించిన ఆటవిక పాలన, ఎన్నికల కోడ్ వచ్చాక కూడా కొనసాగటం తీవ్ర ఆందోళన కల్గిస్తోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. వైసిపి అధినేత జగన్ గొడ్డలితో తెగబడితే, ఆ పార్టీ కార్యకర్తలు వేటకొడవళ్లతో జనాల్ని వేటాడుతున్నారని అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు ఏంచేస్తున్నారు? అంటూ నిలదీశారు. శ్రీసత్యసాయి జిల్లా నల్లమాడ మండలం కుటాలపల్లిలో టిడిపి కార్యకర్త అమర్నాధరెడ్డి హత్యని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.. ఇది ముమ్మాటికీ వైసిపి సైకోల పనే అని పేర్కొన్నారు. ఓటమి భయంతో టిడిపిలో క్రియాశీలక కార్యకర్తల్ని అంతమొందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు..అధికారం అండతో చెలరేగుతున్న వైసిపి కాలకేయులకు ఇదే నా హెచ్చరిక..' మీకు రోజులు దగ్గరపడ్డాయి..జగన్‌రెడ్డి ముఠాని నమ్ముకుని హత్యలకు పాల్పడితే.. మిమ్మల్ని ఎవ్వరూ కాపాడలేరు' అంటే లోకేష్ వ్యాఖ్యానించారు.

వార్త

వచ్చినవాడు మిత్రుడైనా, శత్రువైనా చిరునవ్వుతో స్వాగతం పలకడం ఉత్తమ లక్షణం.

-రామకృష్ణ పరమహంస

# రాజకీయ అవినీతే అసలు సమస్య!

అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అవినీతి పెరిగే కొద్దీ అభివృద్ధికి తూట్లుపడక తప్పదు. అభివృద్ధి ముందుకు నడిచే కొద్దీ అవినీతి వెనక్కి గుంజుతుంటుంది.కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అక్కడే అవినీతి ఏదో ఒకరూపంలో ఉంటుంది. సంక్షేమ కార్యక్రమాలు,నిర్మాణాత్మక అభివృద్ధి చేపట్టి నిధులు వెచ్చించకపోతే అసలు అవినీతి తలెత్తే ప్రసక్తే ఉండదు. అలాగని సంక్షేమ ప్రభుత్వాలు ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టకపోతే అసలు ప్రజాస్వామ్యానికే అర్థం ఉండదు. అభివృద్ధికి రహదారులు, పరిశ్రమలు, ప్రాజెక్టులు లాంటి నిర్మాణాత్మక పనులు సోపానాలు అంటారు. అయితే ఇందులో ప్రజాధనం ఏమాత్రం పక్కదారి పట్టకుండా దుర్వినియోగం కాకుండా చూడాల్సిన గురుతర బాధ్యత ఇటు పాలకులపైన, అటు అధికార గణంపైన ఉన్నది. అన్నింటికంటే దేశంలో రాజకీయ అవినీతిని నియంత్రించలేకపోతున్నారు.కంచె చేను మేసినట్లు ప్రజాధనానికి కాపలా ఉండాల్సిన కొందరు పాలకులే అవినీతి బకాసురుల అవతారం ఎత్తుతున్నారు. కింది స్థాయి నుండి కొందరు రాజకీయ నాయకులు అవినీతి విషయంలో బరితెగించిపోతున్నారు. హద్దుఆపు లేకుండా పోతున్నది.తమ పార్టీ అధికారంలో ఉన్నంతకాలం తాము ఎంత దోచుకున్నా పట్టించుకోరనే ధోరణి రానురాను పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా ఎంతోమంది ప్రజాప్రతినిధులపై అవినీతి ఆరోపణలు కోకొల్లలుగా వినిపిస్తున్నాయి. కొన్నింటిలో విచారణ కూడా చేయిస్తున్నారు. ఇక రాజకీయపార్టీల నేతలు మీరు అవినీతిపరులు అంటే కాదు మీరే అవినీతిపరులు అంటూ వేదికలెక్కి పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారు.కేంద్ర మంత్రులుగా పనిచేసిన వారు, ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు సైతం ఈ అవినీతి ఆరోపణల్లో ఇరుక్కుపోతున్నారు. అయితే అధికారంలో ఉన్నవారిపై వస్తున్న ఆరోపణలు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఏనాటి నుంచో వినిపిస్తున్నాయి. అధికారం పోయి ప్రత్యర్థి పార్టీ అధికారంలోకి రాగానే అప్పటి వరకు అధికారంలో ఉన్న నేతలపై అవినీతి ఆరోపణలు రావడం విచారణలకు ఆదేశించడం చకచకగా జరిగిపోతున్నాయి. అరెస్టులు కూడా జరుగుతున్నాయి. ఢిల్లీలో జరిగిన లిక్కర్ స్కాంకు సంబంధించి ఇప్పటికే ఎంతో మందిని అరెస్టు చేశారు. తాజాగా ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను జైలుకు పంపారు. అయితే కేసులు, దర్యాప్తుల పేరుతో దశాబ్దాల కాలం గడుపుతున్నారు. న్యాయస్థానాల్లో చాలీచాలని సిబ్బంది, న్యాయమూర్తుల కొరత, ఇలాంటి కారణాలు ఎన్నో ఈ కేసులు యేళ్లతరబడి కొనసాగడానికి కారణాలవుతున్నాయి. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు సంబంధించిన ఆదాయానికి మించిన అక్రమ ఆస్తుల విషయంలో ఎన్నాళ్ల విచారణ జరిగిందో తెలియందికాదు. ఆమెతోపాటు ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె నెచ్చెలి శశికళ నాలుగేళ్ల పాటు జైలుశిక్ష అనుభవించి బయటకు వచ్చింది. ఆమెకు అప్పట్లో ఘనమైన స్వాగతం లభించింది. తమిళనాడులోనే కాదు ముఖ్యమంత్రులుగా పనిచేసినవారు అవినీతి కేసులు ఎదుర్కొంటున్నవారు మరెందరో ఉన్నారు. గడ్డి కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొని ముఖ్యమంత్రిత్వంతో పాటు రాజకీయ ప్రాబల్యం, ప్రజాభిమానం కోల్పోయిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్‌యాదవ్ ఇప్పటికీ ఆ కేసు నుంచి పూర్తిగా బయటపడలేకపోతున్నారు. బహుశా ఆయన శేషజీవితం అలాగే ముగిసిపోతుందేమో. హర్యానాలో రెండువేల ప్రాంతంలో ఉపాధ్యాయ నియామకాల్లో అవినీతి జరిగిందన్న ఆరోపణలతో అప్పటి ముఖ్యమంత్రి ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ పార్టీ అధినేత ఓంప్రకాశ్‌చౌతాల విచారణ ఎదుర్కోవలసి వచ్చింది. న్యాయం స్థానం ఆదేశాల మేరకు సిబిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. 2013లో ఆయన్ను, ఆయన కుమారుడితోపాటు మరికొందరిని దోషులుగా నిర్ధారించింది. అలాగే కాంగ్రెస్‌పార్టీకి చెందిన అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి వీరభద్రసింగ్ ఆదాయానికి మించిన ఆస్తులను కలిగి ఉన్నారనే ఆరోపణలతో సిబిఐ విచారణ ఎదుర్కొన్నారు. ఇక జార్ఖండ్ రాష్ట్రంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రుల పరంపర కొనసాగుతూనే ఉన్నది. ఎందరు నేతలో ఈ అవినీతి ఆరోపణల ఊబిలో చిక్కుకొని ఉజ్వలమైన తమ రాజకీయ భవిష్యత్తుకు మంగళం పాడుకుంటున్నారు. అవినీతి సహించేది లేదని అది ఏ రూపంలో ఉన్నా కూకటివేళ్లతో పెకిలించి వేస్తామని ఇటు రాష్ట్రాల పాలకులు, అటు కేంద్ర పాలకులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు, ప్రకటనలు చేస్తూనే ఉన్నారు.కానీ అవినీతి ఏమాత్రం తగ్గడం లేదు. అవినీతిపరుల్లో భయభక్తులు లేకుండాపోతున్నాయి.చట్టాల్లో ఉన్న లోపాలను ఉపయోగించుకొని కొందరు అవినీతిపరులు కేసుల నుంచి బయటపడగలుగుతున్నారు. అభివృద్ధిచెందుతున్న దేశాల్లో ఈ అవినీతే మోకాలొడ్డుతున్నదని ప్రపంచబ్యాంకు ఎన్నోసార్లు హెచ్చరించింది. అమెరికా, జర్మనీ లాంటి దేశాల్లో అవినీతి కేసులపై గట్టి చర్యలు తీసుకుంటున్నారు.హంగేరీ, దక్షిణకొరియాల్లో లంచగొండితనం నిరోధక చట్టం పకడ్బందీగా అమలు చేస్తున్నారు. కానీ మనదేశానికి సంబంధించి చట్టాలెన్నిఉన్నా అమల్లో జరుగుతున్న అవకతవకలతో అవినీతిపరుల్లో భయభక్తులు సన్నగిల్లుతున్నాయి. ఉన్నతస్థాయిలో ప్రధానంగా రాజకీయ అవినీతి నియంత్రించకుండా అభివృద్ధిని సాధించడం సాధ్యంకాదనే విషయం పాలకులు గుర్తించాలి.

రాజకీయం ముఖ్యమైన అంశం. దాన్ని పూర్తిగా పార్టీలకీ, రాజకీయులకీ వదిలివేయడం ప్రమాదకరం.



చార్లెస్ డీగాల్

జీవితంలో కొన్నిసార్లు విఫలమైనా సఫలం కావడానికి మరొక అవకాశం కలుగుతుంది.



డావిన్సి

# ప్రజావాక్కు



## ఉపాధి కల్పించాలి

జాతీయ గ్రామీణ ఉపాధిపథకం ద్వారా దేశంలో గ్రామాలో నైపుణ్యం లేని పేదవారికి సంవత్సరంలో కనీసం 100రోజుల పాటు ఉపాధికల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టినమహాత్మాగాంధీ,జాతీయ ఉపాధిపథకం ప్రపంచంలోనే అతిపెద్ద ఉపాధి పథకంగా పేరు గాంచింది. అయితే ఈ పథకం ప్రవేశపెట్టి 18సంవత్సరాలు పూర్తవున్నా, అనుకున్న లక్ష్యలను సాధించడంలో విఫలమయింది. ఈ పథకం కిందయేటా పదివేలకోట్ల రూపాయలు ఖర్చవుతున్నా దళారుల వ్యవస్థ, అధికారుల అవినీతి కారణంగా అంతిమంగా పేద ప్రజలకు దొరికేది నామమాత్రపు రుసుము మాత్రమే అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పనికి తగిన కూలీ రేట్లు లేకా, సకాలంలో సకాలంలో కూలీ డబ్బులు అందక, డబ్బులకోసం బ్యాంకుల చుట్టూ తిరగలేక, పేద ప్రజలు పథకానికి ఒక నమస్కారం పెట్టి దూర ప్రాంతాలకు వలసపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## తలెత్తుతున్న నీటి సమస్య

ఇప్పటికే చాలాజిల్లాల్లో సాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయి. కొన్ని జిల్లాల్లో చెలిమలు తోడుకొని నీటిని తీసుకొనిపోతున్న పరిస్థితులు చూస్తున్నాం. అంతమాత్రమే కాదు కొన్ని జిల్లాల్లోపంటలకు నీరుఅందించలేక పంటను తగలబెట్టుతున్న పరిస్థితి ఉంది.నీటిని ఎత్తిపోసి పంటలకు నీరు అందించాలి. అంతేకాదు ఉపాధి హామీలో యాక్షన్‌ప్లాన్ తయారు చేసేటప్పుడు ఎంఇట్యాంక్‌లు ఫారంపాండ్ పనులు కచ్చితంగా చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలి. ఫారం పాండ్‌లు నీటి మట్టం పెంచడానికి తోడ్పాటుగా ఉంటాయి. మరోవైపు ఎంఇట్యాంకులలో మట్టిని పూడిక తీయడం వల్ల కూడా రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది.

-భారత అవినాష్, జనగామ

## టెట్ ఫీజు తగ్గించాలి

తెలంగాణ ప్రభుత్వం టెట్ డిఎస్సీలను నిర్వహించడం సంతోషకరమే. కానీ టెట్‌అప్లై చేసేందుకు ఫీజును వెయ్యికి పెంచడంపై అభ్యర్థులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.గతంలో రెండు వందలు ఉన్న ఫీజుఇప్పుడు వెయ్యికి పెంచడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. అభ్యర్థులందరిని దృష్టిలో ఉంచుకొని టెట్ ఫీజు విషయంలో స్పందించి ఫీజు తగ్గించాలని కోరుతున్నారు.

-ముక్కపల్లి సాగర్, సిద్దిపేటజిల్లా

## కఠిన చర్యలు తీసుకోవాలి

ఇటీవలి కాలంలో అసాంఘీక కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఢిల్లీ మెట్రోరైళ్లు నిలుస్తున్నాయి. నిత్యం ఏదోఒక విచిత్రకరమైన సంఘటనలు అందులో చోటు చేసుకుంటున్నాయి. మెట్రో రైళ్లో ప్రయాణికులు ఉన్నారనే విషయాన్ని మరచిపోయి ఇష్టం వచ్చినట్లు ప్రవరిస్తూ ప్రయాణికులందర్నీ ఇబ్బందులకు గురిచేస్తున్నారు.ప్రేమించుకున్న యువతి యువకులు కొంత మంది వారు ఇంట్లో ఉన్నట్టు, లేదా ఏదో పబ్లిక్ పార్క్‌లకో వెళ్లినట్లు కొన్ని చేయరాని పనులు చేస్తున్నారు. ముందస్తు హోలీ పండుగ సందర్భంగా రెండు రోజుల క్రితం ఇద్దరు యువతులు మెట్రో రైల్లోనే రంగులు పూసుకుంటూ రీల్స్ చేసి గుర్తింపు కోసం వాటిని సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. ఇలాంటి పనులు చేయడం తప్పు అని తెలిసినా ఆ పొరపాట్లని మళ్లీ పునరావృతం చేస్తూనే ఉన్నారు. కావునా ఇటువంటి ఘటనలు చేసేవారిని హెచ్చరించి చేయకుండా ఆపే ప్రయత్నం చేసి రైల్వే పోలీసు అధికారులకు వెంటనే సమాచారాన్ని అందించాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## అంతా అవినీతి మయం

మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించేవారిని, లైంగికంగా వేధించే వారిని తీవ్రమైన నేరాలు చేసిన వారిని ఆదరించి అక్కున చేర్చుకోవడం, వారికి శిక్షలుపడకుండా కాపాడటం, ప్రజాప్రభుత్వాలను కూలగొట్టడం, తమను వ్యతిరేకించే వారిని దర్యాప్తు సంస్థలతో ఉక్కిరిబిక్కిరి చేయడం, ధరలను పెంచి పేద వారిని ఇక్కట్లుపెట్టడం,ఒకవంక ప్రతిపక్షపార్టీల్లో ఉన్న నాయకులంతా అవినీతి పరులని విమర్శిస్తూ మరో వంక వారిని తమ పార్టీలో చేర్చుకుని ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్లు ఇవ్వడం, ఇవన్నీ ఏంటి? స్కాంలు చేసి కోట్ల రూపాయలు సంపాదించడం ఒక్కటే అవినీతి కాదు. ఇలాంటివి కూడా అవినీతి పనులే.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## వృధా నీటిని అరికట్టాలి

ప్రతిరోజు ఉదయం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లపై నీరుపది ప్రవహంలా ప్రవహిస్తూ ఉంటున్నది. విచ్చలవిడిగా నీళ్లను ఇల్లువాకిలి ద్విచక్ర వాహనాలు, కార్లను శుభ్రం చేయడానికి వాడటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. పండుగలు, పబ్బుల రోజులలో పరిస్థితి విపరీతంగా ఉంటున్నది. గత కొన్ని సంవత్సరాలుగా అతివృష్టి వర్షాలకు చుట్టుపక్కల ఉన్న చెరువులు,రిజర్వాయర్లోకి నీరు పోతుంది.

-డి. రాంచందర్‌రావు, పాతబోయినపల్లి

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com


# 'నలుపు' తుడిపేయడం సాధ్యమా?

**కనీసం ఈ ఎన్నికల తర్వాత అయినా రాజకీయ పక్షాలూ, మేధావులూ, ప్రజాపక్షాలూ నిశితంగా మీడియాతోసహా సమీక్ష చేసి, ఎన్నికలలో బ్లాక్‌మనీని నియంత్రించటానికి కొన్ని సంస్కరణలు తేక తప్పదు. వచ్చే ప్రభుత్వం ఈ చర్యలు మొదలుపెట్టే చిత్తశుద్ధి రోడ్‌మాప్ రూపొందడానికి మార్గం ఏర్పడుతుంది. అంతేగాని ఎలక్టొ రల్ బాండ్ స్కీమ్స్ లాంటివి ఎంత మంచి ఉద్దేశ్యంతో తలపెట్టినా సరే 'నల్లధనం మాట అటుంచి నల్లబడుతున్న ఎన్నికల ముఖచిత్రాన్ని తుడిపేయలేవు. నలుపురంగును సమాజంలోని ఎక్కువ మంది ప్రేమిస్తున్నప్పుడు ఆ నలుపు తుడిపేయాలని ఎవరు ఎంత ప్రయత్నించినా అది సాధ్యపడుతుందా? కనీసం ఈ బాండ్స్ ద్వారా లబ్ధిపొందే వారిని నియంత్రించగలిగితే అదే మొదటి అడుగు అవుతుంది లక్ష్యాన్ని చేరుకోవటానికి.**



రావులపాటి సీతారాంరావు

బ్లాక్‌మనీ' బెడద తొలగించటానికి ఫైనాన్స్ మినిస్టర్ 2017-16 బడ్జెట్ ప్రసంగంలోనే ప్రణాళికను ప్రకటించారు. ఎన్నికల్లో 'బ్లాక్‌మనీ' విరివిగా ఉపయోగించటానికి కారణం రాజకీయపార్టీలకు ఎలక్షన్ 'ఫండ్'ను పారదర్శకంగా ఉండే రీతిలో సమకూర్చగలిగితే ఎలక్షన్లు 'ఫ్రీ అండ్ ఫెయిర్'గా జరుగుతాయని చెప్పటం విశేషం. అంతకు పూర్వమే 'రిప్రంజెంటేషన్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్'ను సవరించి ఇన్‌కంటాక్స్ బెనిఫిట్స్ ఇవ్వడం ఎగ్జంప్షన్స్ ద్వారా పార్టీలకు ఫండ్ సమకూర్చే పద్ధతిని ప్రవేశపెట్టినా ఫలితాలు ఆశించిన రీతిలో లేకపోవడంతో పొలిటికల్ ఫండింగ్ పారదర్శకంగా ఉండటానికి ఎలక్టొరల్ బాండ్ స్కీమ్ సరైనదని భావించారు. 'బ్లాక్‌మనీ' రంగు ఆ విధంగా తొలగించవచ్చని ప్రభుత్వం భావించడంతో ఈ స్కీమ్ రంగప్రవేశం చేసి రాజకీయ పార్టీలకు పెద్దఊరటనే కలిగించింది.అయితే ఈ స్కీమ్ ఆశించిన విధంగా ఎలక్షన్ ప్రచారాలలో అపరిమితంగా వాడే డబ్బును నియంత్రించకపోగా రాజకీయ పార్టీల కోశాగారాలను నిండేటట్లు చేసింది. ఎన్నికలలో ఇలాంటి స్కీమ్‌లు రాజకీయ పార్టీలకూ, తద్వారా వ్యాపార ప్రయోజనాలు పొందే వ్యాపారస్తులు, ఇండస్ట్రిలియస్టులకే కార్పొరేట్ స్థలాలు ఉపయోగపడతాయి కానీ ప్రజలకూ, ప్రజాస్వామ్య పరిరక్షణకూ పారదర్శకతనూ 'ఫ్రీ అండ్ ఫెయిర్' ఎలక్షన్ల నిర్వహణకు ఉపయోగపడే అవకాశాలే లేవు. పైగా ఓటర్లకు తాయిలాల మీద ఆశలు పెంచటమేకాకుండా, ఓట్లు సద్వినియోగపర్చుకోవటంలో ఏ మాత్రం సహాయపడవు. స్వేచ్ఛగా, వేటికి లొంగని రాజకీయ వాతావరణాన్ని ఎలక్షన్ల సందర్భంగా ఏమాత్రం ఏర్పరచలేవు. భారతీయ సగటు ఓటర్‌తో రాజకీయ పార్టీలు ఆటాడుకుంటున్నాయి. ఎజెండాలు ఎన్నికల ముందు ఆర్భాటంగా ప్రకటించి అందులోని ప్రతి అంశమూ ఎన్నికల సందర్భంగా మాత్రమే ప్రజలను, ఓటర్లనూ నమ్మబలికేందుకే ఒక ఆయుధంగా ఉపయోగించుకుంటున్నాయి. 'సంపూర్ణ మద్యనిషేధం' నిజానికి ఎవరూ అడగలేదు. బహుళ సంఖ్యలో ప్రజలు అడిగింది నియంత్రణమాత్రమే! మద్యనిషేధం పేరుతో మహిళలకు ఒక ఆశల పల్లకీని సృష్టించి మద్యానికి బానిసలైన తమ భర్తలు ఆజోలికి ప్రభుత్వ కఠిన వైఖరి, దండనవల్ల పోరనే భ్రాంతిని కలిగించడానికి మాత్రమే అని తమ ఓట్లు ఆ హామీతో దండుకుంటున్నారని, ఎన్నికల తర్వాత తెలిసిన తర్వాత వారేమీ చేయగల్గుతారు? సంక్షేమ పథకాలు కొంతవరకే ప్రభుత్వాలు చేయగలవు. విద్య, వైద్యం, పేదవారికి ఇంటివసతి, నిరుద్యోగ నిర్మూలన లాంటి మెరుగైన ప్రణాళికలను సరైన దృక్పథంతో ప్రజల మధ్యకు తెచ్చి, అర్హులైన వారికి వినియోగించగలిగితే నిజమైన అభివృద్ధికి తెరలేపినవారవుతారు. కూడూ, గుడ్డా, నీడా అన్న ఏకైక సూత్రం పేదవారికి నిజంగా ప్రభుత్వాలు ఆచరణలో సమకూర్చగలిగితే





పెన్నిధిగా మారుతుంది. ఆ పని చేసే పాలకులు కనుమరుగయ్యారు. అధికారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనైనా దక్కించుకోవాలనుకునే తాపత్రయపరులే అన్ని పార్టీలలో రాజకీయ నాయకులుగా అవతారం ఎత్తిన ఈ రోజుల్లో ప్రజాస్వామ్యం పలచబడుతున్నది. చదువుకొనే రోజుల్లో పిల్లలకు తమ తమ కులాలను గురించి తెలిసినా, తెలియ చెప్పినా, అప్పటి నుంచే అంతరాలు మొదలవుతాయి. పేద, పెద్దా కలిమి లేముల ప్రస్థావన అహంకారాలను కొందరిలో, తక్కువతనాన్ని ఇంకొందరిలో ఏర్పడే అవకాశాలను కల్పిస్తుంది. ఒక విధంగా డ్రెస్ కోడ్ పదవ తరగతి వరకు ఉండటమే మేలు అనిపిస్తుంది. దానితో కొన్ని భావనలు వారిలో కలగవు. దురదృష్టవశాత్తు ఎన్నికలు ప్రస్తుతం కులాల, మతాల మీదనే ఆధారపడి ఉన్నాయి. పేదవాళ్లు అట్టడుగున ఉన్నవారు ఎన్నికలలో పాల్గొని విజయాన్ని పొందే అవకాశాలు మృగ్యమవుతున్నాయి.అందరికీ సమాన హక్కులు రాజ్యాంగం ప్రసాదించింది అని చెప్పుకోవటమే కానీ, రిజర్వ్డ్ స్థానాల్లో ధనికుల అండదండలు లేకుండా పార్టీల ఆసరా లేకుండా ప్రతిభావంతులైన పేదవారు శాసనసభలలో అడుగుపెట్టే అవకాశం ఉందా? క్విడ్‌ప్రొక్వో మీద ఆధారపడ్డ ఎలక్టొరల్ బాండ్ స్కీం బీదాబిక్కిని ఎన్నికల బరిలోకి దిగకుండా ప్రమేయం లేకుండానే చేయగలుగుతుంది. సదుద్దేశ్యంతో ప్రవేశపెట్టబడిన స్కీం ఆచరణలో లక్ష్యాలకు ఆమడదూరంలో ఉండే పరిస్థితులలో ఏ విధంగా బ్లాక్‌మనీని దేశంలో అరికట్టగలదో, ఆ స్కీంను అభిలషించిన వారు కూడా చెప్పలేకపోతున్నారు. సుప్రీంకోర్టు కఠిన వైఖరితో ఈ స్కీం ప్రజల దృష్టికి వచ్చినా లోతైన చర్చకు ఇంతవరకూ దేశంలో నోచుకొనేలేదు. ఎలక్షన్ల కంటే మంచి సమయం ఇలాంటి వాటికి ఇంకోటి ఉండదు. ప్రతి పక్షాలు కూడా ఈ స్కీం ద్వారా లబ్ధిదారులు కావడంతో వారు విమర్శించినా పట్టించుకొనే స్థితిలేదు. ఇలాంటి స్కీంల కంటే మంచి సంస్కరణలు బహుశా నల్లధనం అరికట్టడానికి తేకతప్పదు. ఎలక్షన్‌కోడ్ ఎన్నికల షెడ్యూల్ కొంచెం ముందు నుంచీ, ఫలితాల లెక్కింపు తర్వాత ఒకటి, రెండు రోజుల వరకూ ఉంటుంది కాబట్టి డబ్బు ప్రభావం తక్కువగా ఉంటుందని పాలకులూ రాష్ట్రాలలో అధికారంలో ఉన్నవారు చెప్పినా ప్రభుత్వాల మెషనరీ మీద సహాయసహకారాల మీద ఆధారపడ్డ ఎలక్షన్ కమీషన్లు ఏం చేయగలవు. శేషన్ లాంటి వాళ్లు ఎప్పుడోగాని తారసిల్లరు. ఆ రోజుల్లో ఆయన దబాయింపులు, హూంకారాలతో ఎన్నికలను ఒడుపుగా నిర్వహించగల్గారు. ఇప్పుడు అది సంభవమా? అవినీతి, డబ్బు మీద ఆధారపడ్డ ఎన్నికలను ఎన్నాళ్లు జరుపుకోగలమో ఎవరికీ జవాబులేని మిలియన్ డాలర్ల ప్రశ్న! కనీసం ఈ ఎన్నికల తర్వాత అయినా రాజకీయ పక్షాలూ, మేధావులూ, ప్రజాపక్షాలూ నిశితంగా మీడియాతోసహా సమీక్ష చేసి, ఎన్నికలలో బ్లాక్‌మనీని నియంత్రించటానికి కొన్ని సంస్కరణలు తేక తప్పదు. వచ్చే ప్రభుత్వం ఈ చర్యలు మొదలుపెట్టే చిత్తశుద్ధి రోడ్‌మాప్ రూపొందడానికి మార్గం ఏర్పడుతుంది. అంతేగాని ఎలక్టొరల్ బాండ్ స్కీమ్స్ లాంటివి ఎంత మంచి ఉద్దేశ్యంతో తలపెట్టినా సరే 'నల్లధనం మాట అటుంచి నల్లబడుతున్న ఎన్నికల ముఖచిత్రాన్ని తుడిపేయలేవు. నలుపురంగును సమాజంలోని ఎక్కువ మంది ప్రేమిస్తున్నప్పుడు ఆ నలుపు తుడిపేయాలని ఎవరు ఎంత ప్రయత్నించినా అది సాధ్యపడుతుందా? కనీసం ఈ బాండ్స్ ద్వారా లబ్ధిపొందే వారిని నియంత్రించగలిగితే అదే మొదటి అడుగు అవుతుంది లక్ష్యాన్ని చేరుకోవటానికి. •

# ఓటు హక్కు పౌరుడి అస్తిత్వానికి ప్రతీక

సిద్ధగౌని సుదర్శన్

జీవన స్థితిగతులను మార్చుకునే శక్తిఓటు హక్కుకు ఉంది. ప్రపంచ స్థితిగతులను మార్చేశక్తి కూడా ఓటుకు ఉంది. కానీ చాలా మంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెంది మనం బాగుపడాలి అనే తాపత్రయం ఉండటమే కాదు. ఓటు ముఖ్యమే. అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ఓటు వేయాలి. ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో పరిస్థితి, స్వార్థ రాజకీయాల కోసం కోట్ల రూపాయల డబ్బు ఉంటేచాలు ఎన్నికలలో టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తుంది. నోటును ప్రజలకు పంచి బలహీనపరిచి, గెలుపును పటిష్టం చేసుకుంటున్నాయి కొన్ని పార్టీలు. ఏ ప్రజలైతే తమ లక్ష్యాన్ని నిర్ణయించుకోలేరో వారు ఎటువంటి విజయాన్ని పొందలేరు. వారు చరిత్రపై ఎటువంటి ప్రభావాన్ని చూపలేరు. జీవన విధానం కూడా అనుకున్నట్టు సాఫీగా సాగదు. ప్రజాస్వామ్యంవైపు అడుగుపడాలంటే ఓటు ద్వారా ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు పాటించాలన్నదే మన రాజ్యాంగం లక్ష్యం. ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరిగే ఎన్నికల్లో ఓటేయకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినదిస్తే సరిపోదు. తమ ఓటు హక్కును వినియోగించుకుని పౌరుడిగా తమ పాత్ర తప్పక నిర్వహించాలి. ఒక్క ఓటుతో ప్రభుత్వాలు కూలిపోయిన సందర్భాలు ఎన్నో. ప్రతి ఓటు ఎంతో విలువైనదని ప్రతి ఒక్కరూ గ్రహించాల్సిన సమయమిది. అందుకు నవ, అర్హత ఉన్న ప్రతి ఓటరు బాధ్యతగా ఓటేయాలి. ప్రస్తుత ఎన్నికల్లో కూడా ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి. ఓటింగ్ శాతం తగ్గుతున్న పరిస్థితులను పునరావృతం చేయరాదు. గతంలో చూసుకుంటే ముఖ్యంగా నగరాల్లో ఓటింగ్ శాతం తగ్గిన పరిస్థితులు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా 49 నుంచి 60 శాతంలోపే ఓటింగ్ నమోదవుతోంది. నియోజకవర్గాల్లో అభ్యర్థులు కేవలం 60 శాతం ఓట్లు వచ్చినా ఎమ్మెల్యేలు అయి శాసనసభలో అడుగుపెడుతున్నారు. ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలో 40 శాతం నగరవాసులు ఏమాత్రం ఆసక్తిచూపడం లేదు. పూర్తి స్థాయి ఓటింగ్‌కోసం వివిధ దేశాల్లో అవలంబిస్తున్ననిర్బంధ ఓటింగ్ విధానం ఇక్కడా అమలు చేయాలని స్వచ్ఛంద సంస్థలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి. ఆస్ట్రేలియాలో నిర్బంధ ఓటింగ్ విధానాన్ని అమలు చేస్తున్నారు. అర్హత వయసు వచ్చాక ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదవ్వాలి.ఓటు వేయకపోతే జరిమానా విధించేలా నిబంధనలు ఉన్నాయి. ఎన్నికలు జరిగిన వారంలోగా విచారణ జరిపి ఓటు వేయని వారు ఎంత జరిమానా చెల్లించాలన్నది నిర్ణయిస్తారు. బెల్జియంలో ఓటువేయని వారికి భారీగా జరిమానా విధిస్తున్నారు. ఓటరు జాబితాలో పేరుండి వరుసగా నాలుగుసార్లు ఓటేయకపోతే పదేళ్ల వరకూ ఓటు హక్కును తొలగిస్తారు. మొదటిసారి ఓటువేయకపోతే రెండువేల నుంచి నాలుగు వేల యూరోలు, రెండోసారి అయితే రూ.10వేల యూరోల వరకు జరిమానా విధిస్తారు. సర్కారు ఉద్యోగ అవకాశాలు, పథకాలు సదుపాయాల్లో ప్రాధాన్యం తగ్గిస్తారు. ఆస్ట్రేలియా, ఆస్ట్రియా, బెల్జియం, బ్రెజిల్, ఉక్రెయిన్, మెక్సికో, ఫిలిప్పీన్స్‌తో కలిపి 33 దేశాల్లో ఓటు వేయకపోతే తదుపరి చర్యలుంటున్నాయి. ప్రభుత్వ సదుపాయాలను రద్దు చేస్తున్నారు. ఉద్యోగులు ఓటు వేయకపోతే వేతనాల్లో కోత విధిస్తున్నారు. పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్సును రద్దు చేస్తున్నారు. ఇటలీలో ఎప్పుడూ పోలింగ్ జరిగినా ఓటేయని వారి జాబితాను సేకరిస్తారు. పోలింగ్ ప్రదేశాల్లో ఆ పేర్లను ప్రదర్శిస్తారు. పోలీసులు జారీ చేసే ధ్రువపత్రాల్లోనూ ఈ వివరాలుండడంతో పౌరులు ఓటింగ్ విషయంలో అలసత్వం ప్రదర్శించరు. బొలివియా దేశంలో ఓటేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డు జారీ చేస్తారు. విద్యుత్, రేషన్, తాగునీరు ఇతర సదుపాయాలు పొందాలంటే ఈ కార్డు తప్పనిసరి.ఏ కారణంతోనైనా ఓటింగ్‌లో పాల్గొనకపోతే బ్యాంకుల నుంచి నగదు ఉపసంహరణను మూడు నెలలు నిషేధిస్తారు. ఓటు రాజ్యాంగం కల్పించినహక్కు.ప్రతిఒక్కరు తన ఓటును ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా వినియోగించుకోవాలి. ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలి. ఓటు హక్కు ఎంతో పవిత్రమైనది దానికి ఎంతో సార్థకత ఉంటుంది. •

# అసమానతల దేశంలో ఆవిరైన ఆనందం

జి.వెంకటేశ్వరరావు

భారత రాజ్యాంగంలో భాగమైన ప్రవేశికలో భారత దేశాన్ని సామ్యవాద దేశంగా ప్రకటించుకున్నాం. ఆదేశిక సూత్రాల్లో ఆర్టికల్ 39 సి సంపద కేంద్రీకరణ కాకుండా చూడాలని సూచించింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75వ సంవత్సరంలో అడుగుపెట్టిన ఈ తరుణంలో సంపద కేంద్రీకరణపై ప్రపంచ అసమానతల ల్యాబ్, ఐక్యరాజ్య సమితి అభివృద్ధి సంస్థ సంయుక్తంగా విడుదల చేసిన నివేదికలోని అంశాలు రాజ్యాంగ లక్ష్యాలకు వ్యతిరేకదిశలో దేశం ఎంత వేగంగా పయనిస్తుందో తెలియచేస్తుంది. దిగువ 50 శాతం మంది తలసరి ఆదాయం మొదటి పది శాతం మంది తలసరి ఆదాయం కన్నా 20రెట్లు తక్కువగా ఉంది. మొత్తం జాతీయాదాయంలో మొదటి పదిశాతం మందిదగ్గర 57 శాతం, మొదటి ఒక శాతంమంది దగ్గర 22 శాతం సంపద పోగుబడింది. ప్రపంచంలోనే అత్యంత అసమానతల దేశంగా పేదలు (22.89 కోట్లు) ఎక్కువగా ఉన్న దేశంగా భారతదేశం మారిపోయింది. ప్రపంచంలో ఐదోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, 2030 నాటికి ఏడు ట్రిలియన్ డాలర్లు ఆర్థికవ్యవస్థకు మారుస్తాం అని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు పెరిగిన సంపద దేశ ప్రజలకు పంపిణీ చేయడంలో శ్రద్ధ వహించడం లేదు. మొదటి 10 శాతం మంది వద్ద మూడింట రెండువంతుల సంపద చేరితే అది దేశ అభివృద్ధి అవుతుందా? సంపదను సృష్టిస్తున్న అధిక శాతం మంది ప్రజల వద్దకు ఈ సంపద చేరకుండా దేశ అభివృద్ధి సాధ్యమా? దేశమంటే మట్టికాదు దేశమంటే మనుషులు అని గురజాడ అంటే నేటి ఈ పాలకులు దేశమంటే ఆ పదిశాతం మందే అంటారా? వారికోసమేనా సంస్కరణలన్నీ? బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో మొదటి పది శాతం మంది వద్ద దాదాపుగా 50 శాతం సంపద కేంద్రీకరించబడింది. స్వాతంత్ర్యానంతరం సామ్యవాద స్ఫూర్తితో అమలు చేసిన పంచవర్ష ప్రణాళికలు ఈ సంపద కేంద్రీకరణను 35 శాతానికి తగ్గించాయి. కానీ 1990నుండి ప్రారంభించిన నూతన ఆర్థిక సంస్కరణలు ఈ 34 సంవత్సరాల అమలులో అసమానతలు తీవ్రంగా పెంచాయి. ఈ సంస్కరణల వలన లబ్ధిపొందింది మొదటి ఒక శాతం బిలియనీర్లు మాత్రమే. దిగువ, మధ్యతరగతి ప్రజల అభివృద్ధి చాలా మందకొడిగా ఉంది అని నివేదికలు తెలియచేస్తున్నాయి.దిగువ 50 శాతం మంది వద్ద ఆరు శాతం సంపద ఉంటే మొదటి పది శాతం దగ్గర 65 శాతం, మొదటి ఒక శాతం దగ్గర 33 శాతం సంపద పోగుబడింది. అంటే ఈ సంస్కరణలు సంపన్నులకు ఏ విధంగా ఉపయోగపడ్డాయో అర్థం చేసుకోవచ్చు. 2023లో విడుదల చేసిన ఆక్స్‌ఫామ్ నివేదిక కూడా మొదటి 30 శాతం మంది వద్ద 90 శాతం సంపద చేరింది అని తెలియచేస్తుంది. ఇదే కాలంలో బిలియనీర్ల సంఖ్య 2020లో 102 నుండి 2022 నాటికి 166కి చేరింది. మొదటి వందమంది ధనవంతుల మొత్తం సంపద 54.12 లక్షలకోట్లు.మొదటి పదిమంది ధనవంతుల27.52 లక్షల కోట్లకు చేరింది. వీరి సంపద 2021 నుండి 32.8



శాతం పెరిగింది. ఈ సంపద కేంద్రీకరణను తగ్గించడం కోసం పన్నుల విధానంలో మార్పులు చేయవలసిన అవసరం ఉంది. కానీ ప్రస్తుత పాలకుల పన్నుల విధానం అసమానతలు తగ్గించకపోగా మరింత పెంచేలా ఉన్నాయి. సంపన్నులపై పన్నులు వేయడం ద్వారా వచ్చిన ఆదాయం విద్య,వైద్యం, ఉపాధి వంటి ప్రజ అవసరాలపై ఖర్చు చేయడం ద్వారా ప్రజల ఆదాయాన్ని పెంచవచ్చు.కానీ పాలకులు ఒకవైపు పేదలపై పన్నులు ఎక్కువగా వేయడం, ప్రజా అవసరాలపై ఖర్చును తగ్గించడం, మరోవైపు కార్పొరేట్లకు రాయితీలు, రుణమాఫీలు చేయడం, ప్రభుత్వ ఆస్తులను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టడం వంటి విధానాల ద్వారా కార్పోరెట్ల వైపు నిలబడుతున్నారు. ఈ విధానాలు ప్రజల జీవితాలలో వెలుగులు నింపకపోగా కారు చీకట్లను అలముకునేలా చేశాయి. ప్రజలు వాడుకునే నిత్యవసరాలపై పన్నులు పెంచడం అనేది అసమానతలకు దారితీస్తుంది. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ఎక్సైజ్ డ్యూటీని పెంచడం ద్వారా 2014-15లో 99వేలకోట్ల నుండి 2021 నాటికి 3.73లక్షల కోట్ల రూపాయలను ప్రజల నుండి వసూలు చేశారు.పెట్రోలు 79శాతం, డీజిల్ 101 శాతం, వంట గ్యాస్ 300శాతం ధరలు పెంచడం అనేది ఒక ఉదాహరణ మాత్రమే. పేదలు వారి సంపాదనలో అధికభాగం పన్నులకు చెల్లించవలసి వస్తుంటే వారి జీవన ప్రమాణాలు ఏ రకంగా మెరగవుతాయి? దిగువ 50 శాతం వంద మొదటి 10 శాతం మంది కంటే ఆరురెట్లు ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నారు. ఆహార, ఆహారేతర ఉత్పత్తులపై పన్నులలో 64.3 శాతం పన్నులు దిగువ 50 శాతం మంది ప్రజలు నుండే వసూలు చేస్తున్నారు. మొత్తం జిఎస్టీలో మూడింట రెండు వంతుల పన్నును దిగువ 50శాతం మంది నుండి మొదటి పది శాతం మంది నుండి మూడు శాతం నుండి నాలుగు శాతం పన్నులు మాత్రమే రాబట్టేలా పన్ను విధానాన్ని రూపొందించారు. పేదరిక స్థాయిని తగ్గించి చూపడం ద్వారా పేదలు తగ్గినట్లు చెబుతున్న లెక్కలలో బూటకాన్ని పోషక ఆహారంపై, విద్యా, వైద్యంపై వినియోగస్థాయిలు బట్టబయలు చేస్తున్నాయి. పోషకాహారంలో లోపంతో కూడిన వ్యాధులతో ప్రతిసంవత్సరం 1.7మిలియన్ల ప్రజలు చనిపోతున్నారంటేనే దేశంలోని పేదలపరిస్థితిని అర్థంచేసుకోవచ్చు. భారతదేశంలోని బిలియనీర్లపై మూడుశాతం పన్నులద్వారా దేశం మొత్తం జాతీయ ఆరోగ్య పథకానికి మూడు సంవత్సరాలకు అవసరమైన నిధులను సేకరించవచ్చు. మొదటి పది శాతం మందిపై కేవలం ఐదు శాతం పన్ను ద్వారా ఐదు సంవత్సరాల పాటు దేశంలోని గిరిజనులందరికి ఆరోగ్యాన్ని అందించవచ్చు. దేశంలోని బిలియనీర్లపై కేవలం రెండు శాతం పన్ను ద్వారా మూడు సంవత్సరాల పాటు ఒక్కరు కూడా పోషకాహార లోపం లేకుండా చేయవచ్చు. మొదటి వంద మందిపై రెండు శాతం పన్ను ద్వారా జిడిపిలో ఆరోగ్యరంగంపై మూడుశాతం నిధులను ఖర్చుపెట్టవచ్చు. మొదటి పది మందిపై కేవలం ఐదు శాతం పన్నుల ద్వారా దేశంలో బడిబయట పిల్లలందరినీ పాఠశాలలో చేర్చి విద్య అందించవచ్చు. మొదటి పది మందిపై కేవలం ఒకశాతం పన్ను ద్వారా 13 సంవత్సరాల పాటు ప్రాథమిక పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలన్నీ భర్తీచేసి నాణ్యమైన విద్య అందించవచ్చు. కానీ దీనికి విరుద్ధంగా కార్పొరేట్ పన్నును 30 శాతం నుండి 22 శాతానికి తగ్గించారు. 14.5 లక్షల కోట్ల కార్పొరేట్ల రుణాలను నిరర్థక ఆస్తుల పేరుతో రద్దు చేశారు. దేశ సంపదను సృష్టించే వారికి చేర్చకుండా ప్రజల జీవన ప్రమాణాలను, ఆనందాన్ని ఎలా పెంచగలం. ఈ అసమానతలతో దేశంలో ఆనందం ఆవిరై పోయింది. సంపదలో మా వాటా మాకే అని ఈ అసమాన తలకు కారణమైన నూతన ఆర్థిక సంస్కరణలు, ప్రైవేటీ కరణ విధానాలపై ప్రజలు పోరాడుతున్నారు. •

# మహిళలతో కలిసి ఉత్సాహంగా హోలీలో పాల్గొన్న మంత్రి అంబటి

సత్తెనపల్లి, మార్చి 25 ప్రభాతవార్త : రాగద్వేషాలకతీతమైన, మమతా అభిమానాల రంగుల పండుగ హోళీలో మంత్రి అంబటి రాంబాబు తడిసి ముద్దయ్యారు. అనురాగం, ఆప్యాయతలు కలిసిన వసంతపు జల్లులను ఆయన మనసారా ఆస్వాదించారు. పట్టణంలోని 3వ వార్డులో కౌన్సిలర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కోటేశ్వర నాయక్ ఆధ్వర్యంలో జరిగిన హోలీ పండుగ వేడుకల్లో మంత్రి



పాల్గొని సందడి చేశారు. మహిళలు ఆయనకు పెద్ద ఎత్తున ఎదురై హారతులు పట్టారు. ప్రతి ఇంటి వద్ద అంబటికి రంగులు పూసి మహిళలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. స్థానికులు ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. అంబటి చాలా ఉత్సాహంగా, సంతోషంగా మహిళలతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉట్టి కొట్టి సంతోషపు రంగులను విరజిమ్మారు. అనంతరం స్థానిక బంజారా మహిళల సాంప్రదాయ కోలాటం, నృత్యాల్లో వారితో కలిసి నృత్యం చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న ఏడాది ప్రజల జీవితాల్లో రంగురంగుల వసంతం వెల్లివిరియాలన్నారు. చెడుపై మంచి గెలిచే సాంప్రదాయ ప్రతీక హోలీ పండుగ అన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా చెడుపై మంచి గెలుస్తుందని, మీరందరూ ఆశీర్వదిస్తే ఇది సాధ్యమన్నారు. కార్యక్రమంలో అంబటితో పాటు స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు బాపట్ల నా లక్ష్యం: కోనా రఘుపతి

బాపట్ల,మార్చి25,ప్రభాతవార్త: బంగారు బాపట్ల నా లక్ష్యమని శాసన సభ్యులు కోనా రఘుపతి అన్నారు.మండల పరిదిలోని మూలపాలెం గ్రామంలో అదివారం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని కోనా రఘుపతి,ఎంపి అభ్యర్ధి నందిగామ సురేష్‌లు కలిసి ప్రారంబించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనా రఘుపతి మాట్లాడుతూ బాపట్ల శాసన సభ్యునిగా మూడవసారి తనను,ఎంపి అభ్యర్ధిగా నందిగం



సురేష్‌కు రెండవసారి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అవకాశం కల్పించారన్నారు. పరిపాలనను పేదవారి ఇంటికే తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతి పేద వాడు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలనే తలంపుతో అనేక సంక్షేమ పదకాలను అమలు చేస్తున్నాడన్నారు. తాను ఏ కార్యక్రమాన్ని నిర్వహించినా తలపెట్టినా మూలపాలెం నుంచి ప్రారంబించడం తనకు అలవాటన్నారు . అదే విధంగా ఎన్నికల ప్రచారాన్ని కూడా మూలపాలెం నుంచి ప్రారంబించానన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇద్దరిని మరళా గెలిపించాలని ఆయన కోరారు.ఎంపి అభ్యర్ధి నందిగామ సురేష్ మాట్లాడుతూ జన్మోహన్‌రెడ్డి ఈ ఇదేళ్ల పాలనలో పేదల కోసం సుపరిపాలన,సంక్షేమ పాలన అందించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి దేవాలయంలో లక్ష తమలపాకులతో ఆకు పూజ

గుంటూరు విద్య, మార్చి 25,ప్రభాతవార్త : తెలుగు సినీహీరోరామ్ చరణ్ జన్మదిన వారోత్సవాల సందర్భంగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు,అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల రవీంద్రబాబుల ఆధ్వర్యంలో కొత్తపేటలోని ఆంజనేయస్వామి దేవాలయంలో లక్ష తమలపాకులతో ఆకు పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే మాస్ హీరోగా ప్రేక్షకుల హృదయాలను రామ్‌చరణ్ కొల్లగొట్టారని వెల్లడించారు.ఈనెల 27వ తేదిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినం పురస్కరించుకొని పలుసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.రామ్‌చరణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా సోమవారం కొత్తపేట



ఆంజనేయస్వామి దేవాలయంలో లక్ష ఆకు పూజ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది.మెగాస్టార్ అభిమానులు పెద్దఎత్తున ఆకు పూజా కార్యక్రమంలో భక్తిశ్రద్దల మధ్య పాల్గొన్నారని పేర్కొన్నారు.అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల రవీంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు,అర్బన్ అధ్యక్షులు నేరేళ్ళ సురేష్ పాల్గొనా న్నరు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ రక్త దానం నేత్రదానం లాంటి పలు సేవా కార్యక్రమాలు చేపట్టి మెగాస్టార్ చిరంజీవి పద్మవిభూషణుడయ్యారని కొనియాడారు.సమాజ హితాన్ని కాంక్షిస్తూ మెగా ఫ్యామిలీ ఇతోధికంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు.కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అడపా మాణిక్యాలరావు,రామ్‌చరణ్ అభిమానులు పాల్గొన్నారు.

# కేశినేని చిన్నికి ఎంపి సీటుపట్ల హర్షం

ఎ కొండూరు, మార్చి 25, ప్రభాతవార్త :విజయవాడ తెలుగుదేశం పార్టీ ఎంపి అభ్యర్ధి కేశినేని శివనాధ్ (చిన్ని)కి విజయవాడ ఎంపి సీటును తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ సిఎం చంద్రబాబు నాయుడు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్వి నారా లోకేష్‌బాబు కేటాయించడం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం సల్మాన్ హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా ఫైజాన్ సల్మాన్ గొల్లపూడిలోని వారి నివాస గృహం నుండి కేశినేని చిన్ని కార్యాలయానికి వెళ్లి సల్మాన్ సౌదీ అరేబియాలోని మక్కా మదీనా నుండి తీసుకొచ్చిన పవిత్ర మక్కా దుస్తులను తీసుకొచ్చి మత గురువు ఎస్ఎం యజ్దాన్ చేతుల మీదుగా తొడిగించి వారిని అభినందించారు. సల్మాన్ మక్కా యాత్రలో మస్జీ దెవబలీ ప్రాంగణంలో



ప్రార్ధన జరిపినట్లు సల్మాన్ తెలిపారు. ఫైజాన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లీం సోదరులందరూ తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి బలపర్చిన ఉమ్మడి అభ్యర్ధులను ఎంపి కేశినేని చిన్ని ఎంపిగా భారీ మెజార్టీలో 7 అసెంబ్లీ స్థానాల్లో టిడిపి అభ్యర్ధులను గెలిపించి రాష్ట్రాభివృద్ధికి ముస్లీంల అభివృద్ధికి సంక్షేమానికి పాటుపడే తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని ముస్లీంలను కోరారు.

## అమరావతి వార్త



# సకల శుభాలకు మూలం మహాలక్ష్మమ్మ తల్లి

### -విగ్రహ పున:ప్రతిష్ఠాపనలో డాక్టర్ 'పెమ్మసాని' దంపతులు

అమరావతి, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి: మహాలక్ష్మి అంటేనే సకల శుభాలకు మూలమని, ఆ తల్లి దయంతో రాష్ట్రానికి పట్టిన చీడ వీడిపోవాలని గుంటూరుపార్లమెంట్ ఉమ్మడి టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సోమవారం సిటీలోని 55వ డివిజన్ బుచ్చయ్యతోటలోని శ్రీమహాలక్ష్మమ్మ అమ్మవారి ఆలయంలో విగ్రహ పున:ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పెమ్మసాని దంపతులతోపాటు గుంటూరు తూర్పు ఉమ్మడి టిడిపి అభ్యర్థి మొహమ్మద్ నజీర్ తదితరులు పాల్గొన్నారు..తొలుత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం మధ్యాహ్నం భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.



జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి ఆధ్వర్యలో జరిగిన ఈ కార్యక్రమంలో నగర టిడిపి అధ్యక్షుడు డేగల ప్రభాకర్, ఆలయ సేవా సమితి సభ్యులు, పలువురు టిడిపి కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు

# 'లఘు ఉద్యోగ భారతి' వనరులు, అవకాశాలతో ప్రగతిబాటలో పయనించాలి

### - రాష్ట జనరల్ సెక్రటరీ తులసీ యోగీష్

గుంటూరు, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి: లఘు ఉద్యోగ భారతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగం సభ్యులసమావేశాన్ని అరండల్ పేటలోని యోగిభవన్‌లో నిర్వహించారు..రాష్ట్ర జనరల్ సెక్రటరీ తులసీ యోగీష్ ఆధ్వర్యంలోజరిగిన సమావేశంలో లఘు ఉద్యోగభారతి నేషనల్ సంఘటన్ మంత్రి ప్రకాష్ చంద్ర, లఘు ఉద్యోగ భారతి నేషనల్ వైస్‌ప్రెసిడెంట్, నేషనల్ ఇఎస్ఐ బోర్డు సభ్యుడు హరిహరన్ రామమూర్తి, నేషనల్ వర్కింగ్‌కమిటీ సభ్యులు ఆనంత్ గోటేటి, అన్నేకృష్ణ బాలాజీ, స్టేట్



ప్రెసిడెంట్ ఎం.వెంకటేశ్వరరావు, తులసి గ్రూప్ ఛైర్మన్ తులసి రామచంద్రప్రభు పాల్గొన్నారు. ఈసందర్భంగా తులసి యోగీష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రతి జిల్లా ఎన్నో సహజ, మానవ వనరులు కలిగి, మాన్యుఫ్యాక్చరింగ్, సర్వీస్, ఎక్స్‌పోర్ట్ లాంటి రంగాలకు అనుకూలంగా ఉన్నాయన్నారు. రాబోయే 25 సంవత్సరాల్లో భారత్ అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి చెంది విశ్వగురుగా ప్రపంచానికి తన సేవలను అందించటానికి సిద్ధంగా ఉందన్నారు. రాబోయే అయిదేళ్లలో భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే దేశంలోని అన్ని రాష్ట్రాలు అభివృద్ధిచెందాలని అన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి చెంది దేశ అమృతకాల సంకల్పంలోభాగస్వామి అవ్వాలని అన్నారు. ఆ దిశగా మనందరం లఘుఉద్యోగ భారతి ద్వారా ఉన్న వనరులను,అవకాశాలను ఉపయోగించుకుని ప్రగతిని సాధించాలని, ఇతర రాష్ట్రాలకు మన రాష్ట్రం మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. ముఖ్యఅతిథి ప్రకాష్ చంద్రమాట్లాడుతూ, భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవని, కుటీర, చిన్నతరహా పరిశ్రమల స్థాపన వాటికి కావాల్సిన ఆర్థిక వనరులు, అనుమతుల కోసం ప్రభుత్వ విభాగాలను సంప్రదించాలని అన్నారు. తులసి సీడ్స్ అధినేత తులసి రామచంద్ర ప్రభు మాట్లాడుతూ, పరిశ్రమకు కావాల్సిన వ్యాపార అభివృదత్ధికి తీసుకోవాల్సిన మెలకువలు, వ్యాపార నిర్వహాలోఏర్పడే అంతర్గత సమస్యలను ఎలా అధిగమించాలనే అంశాలను వివరించారు. కార్యక్రమంలో హరిహరన్ రామ్మూర్తి, స్టేట్ ప్రెసిడెంట్ మాదాల వెంకటేశ్వరరావు, ఎపి షూ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చుక్కపల్లి అరుణ్‌కుమార్ తదితరులు మాట్లాడారు. సభకు అనంత్ గోటేటి అధ్యక్షత వహించారు.. రాష్ట్ర నలుమూలల నంచి చిన్నతరహా, కుటీర పరిశ్రమలకు సంబంధించిన లఘు ఉద్యోగ భారతి సభ్యులు హాజరయ్యారు.

# అంగరంగ వైభవంగా కళ్యాణమహోత్సవం

### --వెంకటాచల కళ్యాణ మహోత్సవంలో మంత్రి విడదల రజిని

గుంటూరు విద్య, మార్చి 25,ప్రభాతవార్త : స్థానిక పాతగుంటూరు నందివెలుగురోడ్డు వస్త్రనగర్‌లో వేంచేసియున్న శ్రీపద్మావతి గోదాసమేత కామ్యసిద్ధి వెంకటాచల స్వామి కళ్యాణమహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పలువురు రాజకీయ ప్రముఖులు అతిధులుగా విచ్చేశారు.దేవస్థాన కమిటీ అధ్యక్షులు బూసిరెడ్డి



మల్లేశ్వరరెడ్డి,కార్యదర్శి ఎం.వి.శేషగిరిరావు ఇతర కమిటీ సభ్యులు గుంటూరు నగర ప్రాంత భక్తుల సమక్షంలో దేవస్థాన 9వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.మంత్రి విడదల రజిని దేవస్థానం కమిటీ అధ్యక్షులు మల్లేశ్వరరెడ్డి సాదర స్వాగతం పలికి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

# ఐపిఎల్ ఆఫర్లు

విజయవాడ, మార్చి 25, ప్రభాతవార్త :ప్రముఖ టెలికామ్ ఆపరేటర్ ఈ ఐపిఎల్ సీజన్‌లో క్రికెట్ వీక్షణ అనుభవాన్ని మెరుగుపరచడానికి ఉత్తేజకరమైనఆఫర్‌లు అదనపు బోనస్ డేటా ప్యాకేజీలను ప్రకటించింది. ఇప్పుడు విభిన్న ధరల శ్రేణిలో డిస్కౌంట్‌లో డేటా ఆఫర్‌లను పొందవచ్చని, హైలెట్‌లు, తాజా స్కోర్ అప్‌డేట్‌లు డేటా పరిమితి ఆలోచించకుండా క్రికెట్ వీక్షణ అనుభవాన్ని పెంచుకోవడానికి వీలు కల్పించినట్టు పేర్కొంది.



# కమనీయం... నృసింహుని దివ్యరథోత్సవం

### పాల్గొన్న లోకేష్, డాక్టర్ పెమ్మసాని

మంగళగిరి, మార్చి 25,ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా పేరుగాంచిన మంగళగిరి శ్రీలక్ష్మీనరసింప శస్వామి శ్రీవారి దివ్య రథోత్సవం వైభవంగా సాగింది.యువనేత నారా లోకేష్,పెమ్మసాని చంద్రశేఖర్‌లు సోమవారం మధ్యాహ్నం శ్రీవారి రథోత్సవంలో ఉతా స్రహంగా పాల్గొని రథాన్ని లాగారు.శ్రీమాన్ మాడభూషి వేదాంతాచార్యలు నేతృత్వంలో సాగిన ఈ ఉత్సవంలో నమో లక్ష్మీ నారసింహా నామస్మరణతో మంగళగిరి వీధులు హోరెత్తాయి.భక్తులు జయజయ ధ్వానాలు,మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా సాగిన స్వామివారి రథోత్సవంలో భక్తిపారవశ్యం పొంది పోర్లింది.వివిధ రకాల పుషా ్పలు,మామిడి, అరటి తోరణాలతో దివ్యరథాన్ని శోభాయమానంగా అలంకరించారు.స్వసి ్తశ్రీ చాంద్రమానేన శోభకృత్ నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధపౌర్ణమి సందర్భంగా కనుల పండువగా సాగిన ఈ రథోత్సవంలో రాష్ట్ర నలుమూలల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చిరు. ఉత్సవానికి విస్తృత ఏర్పాటు చేసిన మంగళగిరి పద్మశాలీయ శ్రీలక్ష్మీనరసింహా స్వామి రథచక్రాల బృందం కమిటి సభ్యులను యువనేత లోకేష్ అభినందించారు.



# ఎస్ఆర్ఎంలో ఘనంగా సాంస్కృతిక ఉత్సవం

### --ఉర్రూతలూగించిన సింగర్ నీతిమోహన్ మ్యూజికల్ షో

మంగళగిరి, మార్చి 25,ప్రభాతవార్త : ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నాలుగు రోజుల క్రిందట ప్రారంభమైన విద్యార్థుల సాంస్కృతిక ఉత్సవం ఘనంగా ముగిసింది.చివరిరోజు జరిగిన ప్రఖ్యాత బాలీవుడ్ సింగర్ నీతిమోహన్ మ్యూజికల్ షో విద్యార్థులను ఉర్రూతలూగించింది.వేలాది మంది విద్యార్థుల కేరింతలతో యూనివర్సిటీ కా ్యంపస్ హోరెత్తింది.టాలివుడ్,బాలివుడ్ సిని గేయాలతో సింగర్ నీతిమోహన్ విద్యార్థులను అలరించింది.ఈ సందర్భంగా శాస్త్రీయ సంగీతం,నృత్యం,థియేటర్ ప్రదర్శనలు జరిగాయి.విజేతలకు యూనివర్సిటీ యాజమాన్యం బహుమతులను ప్రధానం చేసింది.కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ చాన ్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా,రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ప్రేమ్‌కుమార్,సూ ్టడెంట్ అఫైర్స్ డైరెక్టర్ అనిల్ నిగమ్,రేవతి బాలక్రిష్ణన్,సీఎల్ఎం డైరెక్టర్ సూర్యవంశీ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలో స్వర సమస్యలపై నిర్లక్ష్యం తగదు

గుంటూరు కల్చరల్, మార్చి 25,ప్రభాతవార్త : పెద్దవయస్సులో స్వరపేటిక కండరాలు పటుత్వం కోల్పోవటం వలన ఎక్కువగా స్వర సమస్యలు వస్తుంటాయని వాటిని నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించాలని అవగాహన సంస్థ ఆరోగ్యసభలో ప్రముఖ ఇఎన్‌టి సర్జన్ డాక్టర్ వి.ఫణీంద్రకుమార్



అన్నారు.సంస్థ కార్యాలయంలో వృద్ధుల్లో వచ్చే గొంతువా ్యధులు,స్వర సమస్యలు అనే అంశంపై ఆరోగ్యసభ జరిగింది.సభకు అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు.ఆరోగ్యసభలో ఇఎన్‌టి సర్జన్,స్పీచ్ థెరపిస్ట్ డాక్టర్ వి.ఫణీంద్రకుమార్ మాట్లాడుతూ బొంగురు గొంతు,హీనస్వరం,ఎక్కువగా పొలమారటం,మగవారికి ఆడగొంతు,ఆడవారికి మగగొంతులాంటివి స్వర సమస్యలుగా గుర్తించబడ్డాయని, అయితే గొంతు క్యాన ్సర్‌ను గుర్ ్తించడంలో మాత్రం తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందన్నారు.

# చదువే ఆయుధం :ప్రొఫెసర్ భూషణం



గుంటూరు విద్య, మార్చి 25,ప్రభాతవార్త : సో ్కప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ దేవరపల్లి కొండలరావు,ఉమెన్ స్టడిస్ (ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం) ఆధ్వర్యంలో నందివెలుగు రోడ్డు బాలాజీ నగర్ సిసిఎఫ్ కమ్యూనిటీహాల్లో యానాదికాలనీ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.హోలీ పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ భూషణం విచ్చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆత్మస్థైర్యంతో జీవించాలని స్వీయ రక్షణ నైపుణ్యాలు కలిగి ఉండాలని చదువే అయుధం కాబట్టి బిడ్డలను కష్టపడి చదివించుకొని మంచి భవిష్యత్తుతో జీవించమని సూచించారు.స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కొండలరావు చేస్తున్న సేవలను ప్రశంసించారు.ప్రొఫెసర్ రాజు మాట్లాడుతూ పేపర్లు ఏరుకునే వృత్తిలోకి మీ పిల్లలను తీసుకెళ్ళవద్దని,రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న విద్యా పథకాలను అందిపుచ్చుకొని పిల్లలను బాగా చదివించుకోవాలని పిలుపునిచ్చారు.సో ్కప్ ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా ఎండివో కొక్కికిగడ్డ నేతాజీ దాత సహాయంతో మహిళలకు చీరలు పంపిణీ ని ముఖ్యఅతిధులుగ ప్రొఫెసర్ భూషణం ప్రొఫెసర్ రాజు,బ్యాంకు మేనేజర్ మల్లేశ ్వరీ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.పిల్లలకు బిస్కట్లు పంపిణీచేశారు.కార్యక్రమంలో నెహెమ్యా,పెద్దలు,పిల్లలు పాల్గొనా న్నరు.

## ఎన్నికలనాటికి వైసిపిలో మిగిలేది జగన్, తన అభ్యర్థులే : ప్రత్తిపాటి

నాదెండ్ల, మార్చి25, ప్రభాతవార్త: ఎన్నికల నాటికి వైసిపిలో మిగిలేది జగన్, తన అభ్యర్థులే అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. వైసిపిలో మిగిలిన నాయకులు, కార్యకర్తలు అంతా తలోదిక్కు చూసుకోవడం ఖాయమని, తెలుగుదేశం పార్టీలోకి నిరంతరంగా కొనసాగుతున్న వలసలే అందుకు నిదర్శనం అనిప్రత్తిపాటి పేర్కొన్నారు. నియోజకవర్గంలో రోజురోజుకు ప్రత్తిపాటికి మద్దతు పెరుగుతూ వస్తుంది గత కొన్నిరోజులుగా



నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపినుండి టిడిపిలోకి వలసల జోర్లు కొనసాగుతున్నాయి. గణపవరం గ్రామానికి చెందిన 100 మంది వైసిపి కార్యకర్తలు ప్రత్తి పాటి సమక్షంలో టిడిపిలో చేరారు. అంబేద్కర్ కాలనీకి చెందిన వారు జంపని బ్రదర్స్ ఆధ్వర్యంలో పెనుముల రుద్రయ్య, పెనుముల బాబు, పాటిబండ్ల రామసుబ్బారావు, వంగలపూడి శ్యాంబాబు, పెనుమల పౌలు, తాళ్లూరి దాసుతో పాటు ఎస్సి కాలనీకి చెందిన 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరాయి. సోమవారం పట్టణంలోని ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో వీరందరూ టిడిపిలోకి చేరగా వారందరికి ప్రత్తిపాటి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ వైసిపి పాలనలో ఏనాడు చూడని అరాచకాలు చూస్తున్నామని అన్నారు. దళితుడిని చంపి డోర్‌డెలివరి చేయడం, వైద్యుడికి వేదించి చంపడం, మహిళలకు రక్షణ లేకపోవడం, వేలకోట్ల డ్రగ్స్ మాఫియా నడపడం లాంటి వైసిపి రాక్షస పాలనకు అద్దం పడుతున్నాయని తెలిపారు. టిడిపిలో పార్టీని నమ్ముకున్న ప్రతి కుటుంబాన్ని అన్నివిదాల ఆదుకుంటామని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు.

## 'ఇఫ్తార్ విందు ఐక్యత, సామరస్య జీవనానికి నిదర్శనం '

చిలకలూరిపేట, మార్చి25, ప్రభాతవార్త: ఇఫ్తార్ విందులు ఐక్యత, సామరస్యజీవనానికి నిదర్శనం అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఇస్లాం కోరుకునేది కూడా విశ్వమానవ శాంతి, సమసమాజం భావన అని, అదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు.



పట్టంణంలోని కెబి రోడ్‌లో ఉన్న అమీనియా మసీదులో షేక్ నాగూర్, 19వ వార్డు జనసేన నాయకుడు షేక్ సుభాని, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ప్రత్తిపాటి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దువా చదివి, ముస్లిం మతపెద్దలతో కలసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం విందులో ప్రత్తిపాటి స్వయంగా భోజనాన్ని వడ్డించారు. మత పెద్దలతో ప్రత్తిపాటి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్‌మాసం ఎంతో పవిత్రమైనదని, కఠినమైన ఉపవాస దీక్షల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కొనసాగుతున్న దుర్మార్గపు పాలన అంతం కావాలని ఈ సందర్భంగా అల్లాను కోరుతున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముస్లింలకు, వారి సంక్షేమానికి, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని గుర్తుచేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం రాగానే వారి ఆకాంక్షలకు అనుగుణంగా మరింత సంక్షేమం, అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## కందిమళ్ల రాజకుమారికి ఘననివాళి



చిలకలూరిపేట, మార్చి25, ప్రభాతవార్త: మండలంలోని మురికిపూడి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కందిమళ్ల హనుమంతరావు సతీమణి, ప్రముఖ వైద్యులు కందిమళ్ల వాసుదేవ అంకమ్మ చౌదరి తల్లిఅయిన కందిమళ్ల రాజకుమారి ఇటీవల మృతిచెందారు. కాగా ఆమె పెద్దకర్మను మురికిపూడి గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, షేక్ కరిముల్లా, కందుల రమణ, భీమవరపు సుబ్బారావు, గట్టినేని రమేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## టిడిపి కార్యకర్తలకు ప్రత్తిపాటి పరామర్శ

చిలకలూరిపేట, మార్చి25, ప్రభాతవార్త: పట్టణంలోని కొమ్మినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు టిడిపి కార్యకర్తలను సోమవారం సాయంత్రం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు. చికిత్స పొందుతున్న వారిలో వేల్పూరి నాగేశ్వరరావు, షేక్ ఖాదర్, షేక్ ఖాదర్‌వలీలను ప్రత్తిపాటి పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రత్తిపాటితో పాటు పార్టీ నాయకులు షేక్ కరిముల్లా, కందుల రమణ, ఆరికట్ల కోటేశ్వరరావు, షేక్ వహబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి అన్నిపార్టీలకు ఒకే విధంగా వర్తింపజేయాలి :బాలాజీ

చిలకలూరిపేట, మార్చి25, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అన్నిపార్టీలకు ఒకే విధంగా వర్తింపచేయాలని, కానీ అధికారపార్టీ నేతల వత్తిళ్లకు తలొగ్గి కొంతమంది అధికారుల



కారణంగా కోడ్ సక్రమంగా అమలు కావడంలేదని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ ఆరోపించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారపక్షానికి ఒక రూలు, ప్రతిపక్షాలకు మరొక రూల్ అన్నవిధంగా కొంతమంది అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వివిధ కార్యాలయాల వద్ద, పార్క్‌లలో టిడిపి, జనసేన ఏర్పాటుచేసిన సిమెంట్ బెంచీలను ధ్వంసం చేస్తున్న అధికారులు, వైసిపి బెంచీలకు రంగులు వేసి వదిలివేస్తున్నారని ఆరోపించారు. వాహనాల తనిఖీ కార్యక్రమంలో కూడా ప్రతిపక్ష, అధికారపక్షం వారికి మధ్య వత్యాసం చూపుతున్నారని అన్నారు. వాలంటీర్లను ఎన్నికల కోసం అన్నిరకాలుగా వాడుకుంటున్నారని ఆరోపించారు. వృద్దులు, దివ్యాంగుల ఓట్లకు గాలం వేసేందుకు వైసిపి నాయకులు వాలంటీర్లను వినియోగిస్తున్నారని అన్నారు. ఇంటినుంచి ఓటు హక్కు వినియోగించేలా ఫారం12డి ధరఖాస్తులు వాలంటీర్ల ద్వారానే నమోదు చేయించి ఓటర్ల వివరాలన్నీ సేకరిస్తున్నారని, వైసిపికి ఓటు వేయకుంటే ఫించను నిలిపివేస్తామని బహిరంగంగానే బెదిరింపులకు పాల్పడటం దారుణమని అన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో ఉన్న అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ఎన్నికలలోప్రలోభాలకు, బెదిరింపులకు గురికాకుండా ప్రతి ఓటరు తనకు నచ్చిన వ్యక్తిని ఎన్నుకునే వాతావరణాన్ని కల్పించాలని కోరారు.

## జాతీయ క్యారమ్స్ పోటీలకు ఏయంజి విద్యార్థుల ఎంపిక

చిలకలూరిపేట, మార్చి25, ప్రభాతవార్త: విజయవాడు ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి కారమ్స్ పోటీలలో స్ధానిక ఏయంజికి చెందిన విద్యార్థులు పాల్గొని తమ క్రీడా ప్రతిభను





కనపరిచి జాతీయ సబ్‌జూనియర్ కార్యమ్స్ పోటీలకు ఎంపికయ్యారు. 46వ జాతీయ సబ్‌జూనియర్ క్యారమ్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈనెల28వ తేదీనుండి 31వ తేదీవరకు ఉత్తర ప్రదేశ్‌లోని వారణిసి పట్టణంలో జరగనున్నాయి. ఈ పోటీలలో ఏయంజి హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతన్న చాట్ల సన్నిడియోల్, డొక్కా బాలరాజులు ఎంపికయ్యారు. కాగా వీరిని సోమవారం సాయంత్రం పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఏయంజి ఇండియా ఇంటర్నేషనల్ డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతి, ఎపి స్టేట్ క్యారమ్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ జలీల్, రాష్ట్ర సెలక్షన్ కమిటి చైర్మన్ పాలమణి శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా క్యారమ్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంకెవి ప్రసాద్, ఏయంజి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎం కృపాదానం, వ్యాయామోపాధ్యాయులు రాజు, రాజేష్, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్ధిని, విద్యార్థులు వారిద్దరిని అభినందించారు.

## నేడు గుంటుపల్లి సంతాప సభ

పెదకాకాని, మార్చి25ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఉదయం 10.00 గంటలకు గుంటుపల్లి నాగేశ్వరరావు సంతాప సభను జయప్రధం చేయాలని జిల్లా తెలుగుదేశంనాయిబ్రహ్మణ సాధకార సభ్యులు కొమ్మూరి మల్లికార్జునరావు కోరారు. ఈ సభకు తెలుగుదేశం పార్టీ రాష్ట్రనాయకులు, రాష్ట్ర బిసీనాయకులు, జిల్లానాయకులు, అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయిబ్రాహ్మణ సోదరులు, సోదరీమణులు అందరూ పాల్గొని ఈ సభను జయప్రధం చేయాలని తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



## పేద విద్యార్థులకు రూ.25 వేల స్కాలర్‌షిప్





నరసరావుపేట, మార్చి 25 ప్రభాతవార్త : పట్టణంలో సోమవారం పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ అ ందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. బొల్లు రాజేశ్వరి - కృష్ణారావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూత అందించారు. చిలకలూరిపేట మండలం యడవల్లి గ్రామానికి చెందిన బొల్లు తారక్‌నాధ్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఆ విద్యార్థికి రూ.25 వేల స్కాలర్‌షిప్‌ను ట్రస్ట్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ బి.వి.కృష్ణారావు, వెంకటేశ్వర్లు, ఎం.రామకృష్ణ, బివిఏఎల్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ, త్యాగం ఏసుక్రీస్తు బోధనలు : డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, మార్చి 25 ప్రభాతవార్త : ప్రేమ, త్యాగం ఏసుక్రీస్తు బోధనలు అని టిడిపి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు.



రావిపాడు గ్రామంలో కనపర్తి బాలఏసు గుడి వరకు క్రైస్తవ సోదరులు శిలువ మార్గం పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబు పాల్గొన్నారు. క్రీస్తు బోధనలు ప్రజలు ఆచరిస్తే సమాజంలో అశాంతి, అల్లర్లకు స్ధానం ఉండదన్నారు. సమాజంలోని సాటివారిని ప్రేమించు ఆదరించు అనే క్రీస్తు మాటను ప్రజలంతా పాటించాలన్నారు. ప్రతి ఏడాది క్రైస్తవ సోదరులు ఉపవాస ప్రార్ధనలు నిర్వహించడం ఆనందదాయకమన్నారు. క్రీస్తు ప్రేమ, ఆశీర్వాదాలు ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబుతో పాటు పెద్ద ఎత్తున భక్తులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరలు, పెన్షన్ల పంపిణీ

నరసరావుపేట, మార్చి 25 ప్రభాతవార్త : పట్టణంలోని 3వ వార్డు పరిధిలో ఉన్న పనసతోటలో సోమవారం చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చేయూత ఫౌండేషన్ నిర్వాహకులు, విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి గౌస్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. హాజరైన



వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడారు. విద్యుత్‌శాఖలో విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన గౌస్ సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషమన్నారు. గత 14 సంవత్సరాలుగా ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి నెల వాలంటీర్ల ద్వారా ప్రతి గడపకు రూ.3 వేలు పెన్షన్ అందిస్తున్నారని తెలిపారు. వీటితో పాటు ఏ కార్యాలయం చుట్టూ, ఏ రాజకీయ నాయకుని చుట్టూ తిరగకుండా చేయూత, అమ్మఒడి వంటి ఎన్నో పథకాలు అందించడం జరుగుతుందన్నారు. అటువంటి పార్టీని, ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. డ్వాక్రా రుణమాఫీలు, పెన్షన్‌లు, ఇంటి స్థలాలు, అన్ని రకాల సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తిరిగి రావాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, పార్టీ నాయకులు మద్దిరెడ్డి నరసింహారెడ్డి, ఎన్.కె.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## 'అధికారపార్టీకి తొత్తులుగా పోలీసులు, ఎన్నికల అధికారులు'

నకరికల్లు, మార్చి 25 ప్రభాతవార్త : అధికారపార్టీకి తొత్తులుగా పోలీసులు, ఎన్నికల అధికారులు వ్యవహరిస్తున్నారని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ ఎంపిపి నాగోతు శౌరయ్య అన్నారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించిన తర్వాత కూడా రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితి ఉండటం శోచనీయమన్నారు. ఎన్నికల కోడ్ అమలులో అధికారపార్టీకి ఒక రకంగా, ప్రతిపక్ష టిడిపి, జనసేనలకు మరో రకంగా అమలు చేస్తున్నారంటే ఎటువంటి పద్ధతులలో అధికారులు వ్యవహరిస్తున్నారో అర్థమవుతుందన్నారు. గత నాలుగున్నరేళ్ళ కాలంలో ప్రభుత్వశాఖలను అధికారపార్టీ పూర్తిగా దుర్వినియోగం చేసిందన్నారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా అదే పద్ధతులను వాలంటీర్ల నుండి సచివాలయం అధికారులు, పోలీసులు కొనసాగుతున్నారని ఆరోపించారు. ఒక వైపు అధికార దుర్వినియోగం, మరో వైపు ప్రతిపక్ష పార్టీలపై దాడులు చేస్తూ భయాందోళనలకు గురి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలతో నాలుగున్నరేళ్ళు ఉంచిన అధికారపార్టీ విశాఖలో పట్టుబడిన డ్రగ్స్ నిల్వలు తెలుగుదేశానికి అంటగట్టే ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అదే విధంగా యథేచ్ఛగా అధికారపార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు మద్యాన్ని, డబ్బును రవాణా చేస్తుంటే కళ్లు మూసుకుంటున్న అధికార యంత్రాంగం టిడిపి, జనసేన నాయకులపై అడుగడుగునా తనిఖీలు జరుపుతున్నారని విమర్శించారు. పద్ధతులు మార్చుకోకుంటే తగిన గుణపాఠం చెప్తామని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య హెచ్చరించారు.

## సగర నరసింహాదాసుల ఉత్సవం

మంగళగిరి, మార్చి 25, ప్రభాతవార్త : మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో ఆదివారం రాత్రి శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వార్ల కళ్యాణ మహోత్సవాని న్ని పురస్కరించుకొని దేవస్థానం ఆవరణలో సగర నరసింహాదాసులు ఇనుప మేకులతో కూడిన పావుకోళ్ళపై ప్రదక్షిణలు నిర్వహించారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణాజిల్లాల నుంచి అనాదిగా ప్రతి ఏడాది సగర నరసింహదాసుల కుటుంబాలు బ్రహ్మోత్సవాల్లో స్వామివారి కళ్యాణ మహోత్సవం రోజున వచ్చి



ఆలయం చుట్టూ తిరుగుతూ ఉత్సవం నిర్వహిస్తారు. ఉత్సవంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని నరసింహదాసుల ఆశీస్సులు తీసుకుంటారు. కార్యక్రమంలో స్థానిక గంగా భగీరథ సగర సంఘం అధ్యక్షులు పందేలు సాంబశివరావు, సంఘం నాయకులు జుట్రూ ఏడుకొండలు, కర్నాటి శివసత్యనారాయణ, గండికోట రాజారావు, వీర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## అవి ప్రభుత్వ హత్యలే: కన్నా




సత్తెనపల్లి, మార్చి 25 ప్రభాతవార్త : కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలో ఒకే కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఇంటి యజమాని సుబ్బారావు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారని, ఆయన సతీమణి పద్మావతి, కుమార్తె వినయ ఇంటిలో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఆ కుటుంబానికి చెందిన మూడు ఎకరాల పొలం విక్రయించేందుకు ప్రయత్నిస్తే అధికారులు రెవిన్యూ రికార్డులను తారుమారు చేశారన్నారు. తమ ఆస్థి తమ పేరుతో రికార్డుల్లో లేకపోవడం వలన ఆ కుటుంబం మొత్తం మనస్థాపంతో ఆత్మహత్య చేసుకుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం యాక్ట్ చాలా ప్రమాదకరమైందన్నారు. ఏ వ్యక్తి అయినా ల్యాండ్ టైటిల్ ఆఫీసర్‌గా నియమించవచ్చన్నారు. భూ యజమాని హక్కులను రెవిన్యూ అధికారులు నిర్ణయించకూడదని గతంలో సుప్రీం కోర్టు చెప్పిందని ఈ సందర్భంగా మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.

## ఘనంగా శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి తిరుణాళ్ల



యడ్లపాడు, మార్చి 25, ప్రభాతవార్త : మండల పరిధిలోని చెంఘీస్ఖాన్‌పేటలో ఆదివారం రాత్రి నిర్వహించిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి 40వ తిరుణాల ఘనంగా నిర్వహించారు. భక్తులు అశేషంగా పాల్గొని స్వామిని దర్శించుకొని అనంతరం జరిగిన తిరుణాల కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నపాటి విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేయటం జరిగింది. అనేక తినుబండారాలు, బొమ్మల దుకాణాలు అధికంగా ఏర్పాటు చేసారు. కార్యక్రమాలను పంచాయితీ అధికారులు మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పూర్తి బందోబస్తు నిర్వహించారు.

## రంజాన్ మాసంలో 'హలీమ్' విశిష్టత



యడ్లపాడు, మార్చి 25, ప్రభాతవార్త : రంజాన్ మాసంలో దర్శన మించే వంటకాలలో ప్రధాన భూమిక పోషించేది హలీం. ఉపవాసాలుండే ముస్లింలు ఎక్కువగా ఇష్టపడి దీనిని స్వీకరిస్తారు. దీనిని తమ గృహాలలో తయారు చేసుకోవడం కొంచం కష్టతరమైనది. రోజంతా ఉపవాస దీక్షలో ఉండి శక్తిని కోల్పోయిన వారు హలీం ద్వారా శరీరంలో కొంత మేరకు శక్తిని పొందగలుగుతారు. . వ్యక్తిని అతని వ్యక్తిత్వాన్ని ఉన్నతంగా, ఉత్తమంగా తీర్చిదిద్దే కఠినతర మైన అధ్యాత్మిక మార్గం రోజు(ఉపవాసాలు) ప్రత్యేకత. ఈ పండుగ నెలరోజులు రోజా ఉన్నవారిలో సప్తవ్యసనాలను తొలగించి, ఇతరుల పట్ల దయా, కరుణ, ప్రేమ, వాత్యల్యాలను పెంపొందిస్తాయని ముస్లింలకు నమ్మకం. ఉపవాస దీక్ష మానసిక, శారీరక, అధ్యాత్మిక వికాసానికి దోహదపడుతుంది. సూర్యాస్తమయం తదుపరి మగ్రీబ్ నమాజ్ ముందుగా ఇఫ్తార్ లో దీక్షను విమిస్తారు. దైవభక్తి, క్రమశిక్షణ, ఈ కఠోర దీక్షద్వారా అలవరతాయి. సహరీ నుంచి ఇఫ్తార్ వరకు ఎలాంటి అన్న పానీయాలు తీసుకోరు. ప్రతిరోజు 5పూటలా నమాజ్ అచరించటం తప్పనిసరి. దీంతోపాటు రాత్రివేళలో ప్రత్యేక తరావిహ్ నమాజ్ అచరించడం రంజాన్‌మాసానికే ప్రత్యేకత. పవిత్ర ఖురాన్‌లోని 30 భాగాలలో రోజు ఒక భాగాన్ని 20 రకాతులుగా విభజించి తరావిహ్ నమాజ్‌లో పఠించటం విశేషం. ఈ విధంగా ముస్లింలు అచరించటం చాలా గొప్పవిషయం.

తయారి విధానం : గోదుమ రవ్వ, నెయ్యి, మటన్(బోన్‌లెస్)పుట్నాల పప్పు(తినేశనగ పప్పు), గరం మసాలా, ఉల్లిపాయలు, కొతిమేర, పుదీనా తోయారు చేసారు. లేత పొట్టేలు మాంసం అయితే రుచిగా ఉంటుందని నానుడి. మాంసాన్ని పెద్ద మందపాటి పాత్రలో సుమారు ఐదు గంటపాటు ఉడికిస్తారు. గోధుమ రవ్వ, పుట్నాల పోడి, గరం మసాల వేసి బాగా కలిపి మరో నాలుగు గంటలపాటు సన్నటి సెగపై(అడుగు అంటకుండా) ఉడికించాలి. బాగా మెత్తగా ఉడికిన తర్వాత ఈ మిశ్రమానికి నెయ్యి కలిపి మెత్తగా కలిసిపోయే వరకు పొడవాటి గుటా కర్రలతో రుబ్బాలి. వేడి వేడి హలీం తయారు అవుతుంది.

## మక్కెన కార్యాలయంలో హోలీ వేడుకలు



వినుకొండ, మార్చి25, ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు కార్యాలయంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మక్కెన పాల్గొని సుగాలీ సోదరులకు, ప్రజలకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనునాయక్, మాజీ సర్పంచ్‌లు గాలి నాగేశ్వరరావు, పసుపులేటి నరసింహారావు, మాజీ వైస్ ఎంపిపి గోనుగుంట్ల వెంకటేశ్వర్లు, చిన్ననాయక్, విష్ణునాయక్, మస్తాన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో రూట్‌మార్చ్

నూజెండ్ల, మార్చి25, ప్రభాతవార్త: మండలంలోని టి. అన్నవరం, గురప్పనాయుడుపాలెం గ్రామాల్లో



రూరల్ సీఐ సుధాకర్, ఐనవోలు ఎస్సై లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రూట్‌మార్చ్ నిర్వహించారు. ఎన్నికలు దృష్ట్యా సమసా త్మక గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

## నృసింహుని ఆశీర్వాదం ఏపికి అవసరం

మంగళగిరి, మార్చి 25, ప్రభాతవార్త : శ్రీలక్ష్మీనరసింహాస్వామి అనుగ్రహం ఆంధ్ర ప్రదేశ్‌కు అవసరం. ఆ




స్వామి కృపాకటాక్షాలతో త్వరలో టిడిపి ప్రభుత్వం ఏర్పడబోతుందని టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షులు నారా లోకేష్, గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో జరుగుతున్న రథోత్సవంలో యువతనే లోకేష్‌తో కలసి డాక్టర్ పెమ్మసాని సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులతో కలసి లోకేష్ రధాన్ని లాగారు. పెమ్మసాని తొలుత పానకాల స్వామి దర్శనం చేసుకోగా, అనంతరం దిగువ పర్వతానికి ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి దేవాలయానికి వెళ్ళి దర శనంతోపాటు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణానికి వెలుపల ఉన్న స్వామివారి ఉత్సవ విగ్రహాం ఉన్న రధాన్ని లోకేష్‌తో కలసి ముందుకు తీసుకెళ్ళారు. ఈక్రమంలో జయహో నరసింహ అంటూ భక్తులు భక్తిపారవశ్యం కొద్ది తరించిపోయారు. కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ, జిల్లా, నియోజకవర్గ నేతలు పాల్గొన్నారు.

# టీడీపీ నేతలపై సీఐ లాఠీచార్జి

మాచర్ల, మార్చి 25 ప్రభాతవార్తః టీడీపీ నేతలపై సీఐ లాఠీచార్జి చేసిన సంఘటన మండల కేంద్రమైన కారంపూడిలో సోమవారం రాత్రి జరిగింది. సీఐ చిన మల్లయ్య తన సిబ్బందితో కారంపూడి పట్టణంలోని బస్టాండ్ సెంటర్ వద్ద గల టీస్టాల్‌కు చేరుకున్నారు. అక్కడ టీడీపీ నేతలపై ఒక్కసారిగా లాఠీతో విరుచుకుపడ్డారు. దుర్భాషలాడుతూ విచక్షణా రహితంగా లాఠీచార్జి చేశారు. ఇదేమని ప్రశ్నించిన టీడీపీ నేత చప్పిడి రాము తలపై సర్వీసు రివాల్వర్





పెట్టి బూతులు తిట్టారు. నీ సంగతి తేలుస్తా అంటూ రామును బలవంతంగా పోలీసు జీపులో ఎక్కించుకొని స్టేషన్‌కు తరలించారు. ఈలోగా ఎస్ఐ రామాంజినేయులు అక్కడకు చేరుకొని టీడీపీ నేతలపై లాఠీచార్జికి దిగారు. విచక్షణ లేకుండా లాఠీలకు పనిచెప్పి టీడీపీ నేతలను అక్కడి నుంచి తరిమికొట్టారు. కాగా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు దాదాపు 200 మంది పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ఆందోళన చేశారు. దీంతో రామును స్టేషన్ నుంచి బయటకు పంపించారు.

## 'అభివృద్ధి కావాలంటే బ్రహ్మారెడ్డిని గెలిపించుకోవాలి'

మాచర్ల, మార్చి 25 ప్రభాతవార్తః మాచర్ల నియోజకవర్గంలో అభివృద్ధి కావాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిని గెలిపించుకోవాలని టీడీపీ సీనియర్ నేత



యాగంటి మల్లికార్జునరావు అన్నారు. సోమవారం పట్టణంలోని ఆజాద్‌నగర్‌లో నిర్వహించిన బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. నేతలు ఇంటింటికి తిరిగి ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ 6 పథకాలను వివరించారు. రాష్ట్ర భవిష్యత్ బాగుండాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్ 6 పథకాలను అమలు చేస్తారన్నారు. పేదలను ధనికులను చేయడమే ఉమ్మడి కూటమి లక్ష్యమన్నారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో యెనుముల కేశవరెడ్డి, కొమెర దుర్గారావు, విద్యాధరణి మురళి, షేక్ సుభాని, నాగూర్‌బాషా, మస్తాన్‌వలి, మైనా, గోగుల సీతారెడ్డి, మంజుల అంజి, కోమటి వీరు, సంబోజు వేణు, కంభంపాటి అనిల్, జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాద్, లాలాగౌడ్, షేక్ మోదీన్, నర్రా గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలంతా ఐక్యంగా ఉండాలి : మాచర్ల రూబెన్

మాచర్ల, మార్చి 25 ప్రభాతవార్తః మాదిగలంతా ఐక్యంగా ఉండి ఉమ్మడి కూటమికి మద్దతు తెలపాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు మాచర్ల రూబెన్ అన్నారు. పట్టణంలోని మాదిగల కమ్యూనిటి హాలులో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో అధికార



పార్టీ నేతల నిర్ణయాలతో మాదిగలు విసిగి వేసారి పోయారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా నిలిచిందని, రాష్ట్రంలో ఉమ్మడి కూటమిని గెలిపించుకునేందుకు మనమంతా కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో ఎస్సీ కాలనీలో అభివృద్ధికి దూరంగా ఉన్నాయన్నారు. అభివృద్ధి సాధించాలంటే ఉమ్మడి అభ్యర్థి గెలిపించుకోవాలన్నారు. ఈ సమావేశంలో జరుగుమల్లి రాజారావు, మాచర్ల దానియేలు, బొల్లెద్దుల శివ, మాచర్ల చినబాబు, సందీప్, కొమ్ము రాజు, తీగల రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలోనే అన్ని వర్గాలకు సముచితస్థానంః ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల, మార్చి 25 ప్రభాతవార్తః వైసీపీలోనే అన్ని వర్గాలకు సముచితస్థానం సాధ్యమని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి పట్టణంలోని 31వ వార్డుకు చెందిన 50 టీడీపీ ఎస్సీ కుటుంబాలు ఆ పార్టీని వీడి వైసీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పీఆర్కే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ ప్రభుత్వం ఎస్సీలకు అన్ని రంగాల్లో



సముచితస్థానం కల్పించిందన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు ఎంతగానో తోడ్పాటు అందించామన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు మరింతగా అమలు కావాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైసీపీతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని గెలిపించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## 'క్షయవ్యాధి పట్ల అప్రమత్తం అవసరం'

గుంటూరు విద్య, మార్చి 25,ప్రభాతవార్త : గుంటూరు జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవ ర్యాలీ,సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మీ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.ప్రపంచ క్షయ దినోత్సవాన్ని




పురస్కరించుకొని ప్రజలకు క్షయవ్యాధి పట్ల అవగాహన కల్పించారు.ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి ప్రారంభమై మెడికల్ కాలేజీ మీదుగా గుంటూరు గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి వరకు సాగింది.సమావేశంలో డిఎంహెచ్ఓ తోపాటు జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్‌కుమార్,ప్రముఖ శ్వాసకోశ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ జి.బాబురావు,ఎన్‌సిడి సిడి జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఏ.శ్రావణబాబు తదితరులు పాల్గొని క్షయవ్యాది గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కే.విజయలక్ష్మీ మాట్లాడుతూ 2025 చివరి నాటికి క్షయను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతిఒక్కరూ క్షయవ్యాధి గురించి అవగాహన పెంచుకోవాలని కోరారు.

## వైకాపా నాయకులు టిడిపిలో చేరిక

పొన్నూరు, మార్చి 25,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, సుద్దపల్లి గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయకులు కంకణాల నాంచారయ్య(నానిబాబు) ఆధ్వర్యంలో పులువురు వైకాపా కార్యకర్తలు టిడిపిలో చేరారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ



నరేంద్రకుమార్ పార్టీలో చేరుతున్నవారికి కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాంచారయ్య మాట్లాడుతూ ఈసారి భారీ మెజార్టీతో నరే ంద్రకుమార్ గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, ఉయ్యూరు నాగరాజు, మట్టుపల్లి శివయ్య తదితరులున్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా రావి వెంకటరమణ..?

పొన్నూరు, మార్చి 25,ప్రభాతవార్త: కార్యకర్తల గౌరవం పెంచేలా ఒక అద్భుతమైన నిర్ణయం తీసుకొంటామని మాజీ ఎమ్మెల్యే, మాజీ సమన్వయకర్త, వైకాపా బహిష్కృతనేత రావి వెంకటరమణ అన్నారు. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా రావి అభిమానులు, కార్యకర్తలు రావి వెంకటరమణపై ఒత్తిడి పెంచారు. దీంతో రావి వెంకటరమణ మళ్ళీ ప్రజా జీవితంలోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం చేబ్రోలు, పొన్నూరు పట్టణ, మండలంలోని పలువురిని పరామర్శిం



చేందుకు వచ్చారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా పనిచేసిన రావి ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ప్రత్తిపాడు ఎస్సీ రిజర్వు కావడంతో రావికి అక్కడ అవకాశం లేకుండా పోయింది. వైఎస్ జగన్మోహనరెడ్డి వైకాపా స్థాపించిన తర్వాత పార్టీలో చేరి పొన్నూరును ఎంచుకొన్నారు. పొన్నూరు సమన్వయకర్తగా సుదీర్ఘకాలం పనిచేశారు. 2014ఎన్నికల్లో ఓటమి చెందారు. ఆ తర్వాత కూడా నియోజకవర్గంలోని కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటూ పార్టీని బలోపేతం చేశారు. వైకాపా అధిష్ఠానం అమలు చేసే వివిధ రకాల పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళారు. నియోజకవర్గంలో అనేకసార్లు వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రతి ఇంటికి చేరువయ్యారు. 2019లో నోటిఫికేషన్‌కు 20రోజుల ముందు పొన్నూరును సామాజిక సమీకరణల నేపథ్యంలో కిలారి వెంకట రోశయ్యకు కేటాయించారు. అప్పట్లో రావి ఆదేశాల మేరకు పార్టీ క్యాడర్ అంతా కిలారి గెలుపుకు కృషి చేశారు. కిలారి తమ ప్రత్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌పై స్వల్ప మెజార్టీతో గెలిచారు. అప్పట్లో టిడిపి, జనసేన, కాంగ్రెస్, బిజెపి పార్టీలు విడివిడిగా పోటీ చేశాయి. ఆ ఎన్నికల్లో జనసేనకు సుమారు 12వేలు, కాంగ్రెస్‌కు రెండువేలు, ఓట్లు వచ్చాయి. కిలారి ఎమ్మెల్యే అయినప్పటి నుంచి పార్టీలో సీనియర్లుగా, పార్టీ పెట్టినప్పటి నుంచి ఉన్న కార్యకర్తలకు, నాయకులకు ప్రాధాన్యత ఇవ్వకపోగా రావి వెంకటరమణ వర్గం ఎన్నికల్లో తనకు వ్యతిరేకంగా చేశారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని రావి వర్గం ఆరోపిస్తూ ఉంది. ఏది ఏమైతేనేమి రావి వర్గానికి, ఎమ్మెల్యే కిలారి మధ్య గ్యాప్ పెరిగింది దీంతో రావి వర్గం పార్టీకి దూరంగా ఉంటూ వచ్చారు. రావి వర్గానికి సంబంధించిన నాయకుల ఇళ్ళల్లో వేడుకలకు రావి వెంకటరమణ వచ్చేవారు. రావి వచ్చినప్పుడల్లా పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీలు, బాణా సంచా కాలుస్తూ సంబరంలా నిర్వహిస్తుండడంతోపాటు వాట్సాప్ గ్రూపుల్లో రావి వర్గం ఎమ్మెల్యే కిలారిపై అసత్యారోపణలతో పోస్టులు పెట్టడం వంటి వాటిపై కిలారి పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పార్టీ అధిష్టానం రావి వెంకటరమణను ఎలాంటి సంజాయిషీ అడగకుండా నిర్మోహమాటంగా, నిర్భయంగా, నిరభ్యంతరంగా రావిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రచార, ప్రసార మాధ్యలలో ప్రకటించింది. దీంతో రావి నియోజవర్గానికి దూరంగా వుంటూ వచ్చారు. సస్పెండ్ చేసే ముందు ఏ పార్టీ అయినా సదరు వ్యక్తి సంజాయిషీ అడిగి, వారి వాదన కూడా విని చర్యలు తీసుకొంటుంది. కానీ రావి వెంకటరమణ విషయంలో అది ఏమీ జరగలేదు. అయితే రావి వర్గం మాత్రం రోశయ్యకు అసమ్మతిగానే ఉంటూ వచ్చారు. ఇటీవల కిలారి వెంకట రోశయ్యను పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో మళ్ళీ రావి వెంకటరమణకు అవకాశంఉంటుందని ఆయన వర్గం భావించింది. రావి వర్గానికి జలక్ ఇచ్చే విధంగా పార్టీ అంబటి మురళీకృష్ణను పొన్నూరు వైకాపా అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో ఇక రావి వర్గం మన సత్తా అధిష్ఠానానికి చాటాల్సిందే...పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీని నమ్ముకొని, పార్టీని బలోపేతం చేసి టిడిపి కంచుకోటగా ఉన్న పొన్నూరును వైకాపా ఖాతాలో వేస్తే మనపైనే చిన్న చూపుచూస్తుందని భావించింది. ఇక రావి వర్గం వివిధ గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి చివరికి రావి వద్దకు వెళ్ళి మళ్ళీ మనం స్వతంత్ర అభ్యర్థిగానైనా,లేక కాంగ్రెస్ పార్టీలో చేరి అయినా పొన్నూరు ఎమ్మెల్యేగా రావి వెంకటరమణను గెలిపించుకోవాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. దీంతో రావి కూడా తన స్పీడ్ పెంచారు. త్వరలో తమ వైఖరిని తెలియజేస్తానని, కార్యకర్తలు తలెత్తుకుని తిరిగేలా నిర్ణయం తీసుకొంటానని విలేకర్ల సమావేశంలో చెప్పారు. గతంలో పార్టీలన్నీ విడివిడిగా పోటీచేయడంతో వైకాపాకు కలిసొచ్చిందని, ఈసారి బిజెపి, జనసేన,టిడిపి ఉమ్మడిగా పోటీ చేస్తుండడంతో వైకాపాకు కొద్దో గొప్పో నష్టం జరుగుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్న తరుణంలో...రావి వర్గం రావి వెంకటరమణను పోటీకి దించడంతో ఇక వైకాపా పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని పలువురు పార్టీ నాయకులు చెప్తున్నారు. తాజా రాజకీయ పరిణామాలను గ్రహించిన ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ తమ గెలుపు లాంఛనమేననే అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తుంది. వైకాపా అభ్యర్థి అంబటి మురళీకృష్ణ ఇప్పటికే నియోజకవర్గంలో తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. రావి వర్గానికి చెందిన వారిని కూడా కలిసి సహకరించాలని కోరినప్పటికీ, అంబటి కలిసిన నాయకులంతా రావి వద్దకు వెళ్ళడం, రావిని రంగంలోకి దింపడం వంటి చర్యలు చకా చకా సాగిపోతున్నాయి. ఇక రావి వెంకటరమణ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనని అన్ని రాజకీయ పార్టీలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి.

## 27న హుండీ లెక్కింపు

గుంటూరు విద్య, మార్చి 25,ప్రభాతవార్త : గుంటూరు పట్టణం కొత్తపేటలోని శ్రీ జగన్నాధస్వామి వారి దేవస్థానం శ్రీఆంజనేయస్వామి వారి దేవస్థానం, లాలాపేటలో శ్రీ వేంకటేశ్వరసా ్వమి వారి దేవస్థానంలోని శ్రీస్వామి వార్ల హుండీలకు ఈనెల 27వ తేది బుధవారం ఉదయం 8గంటల నుంచి తెరచి లెక్కించబడునని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలిపారు.

## 'సాధారణ బీమా పెన్షనర్ల సమస్యలపై ప్రభుత్వం చిత్తశుద్ధి కనబర్చాలి'

గుంటూరు కల్చరల్, మార్చి 25,ప్రభాతవార్త : మిగతా ప్రభుత్వ రంగ బ్యాంకులు,భీమా కంపెనీల విశ్రాంత ఉద్యోగులకు ఇస్తున ్నట్లే సాధన భీమా విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్,ఇతర సదుపాయాల విషయంలో సమానత్వాన్ని ప్రదర్శించేటుట్లుగా కేంద్రస్థాయిలో పోరాటం చేస్తున్నట్లు సాధారణ భీమా పెన్షనర్ల సంఘం జాతీయ నాయకులు గురుమూర్తి పేర్కొన్నారు.స్థానిక నగరాలు పాండురంగ నగర్‌లోని నవీన విద్యాసంస్థల సమావేశ మందిరంలో జిల్లా సాధారణ భీమా పెన్షనర్ల అసోసియేషన్




రెండో వార్షిక సర్వసభ్య సమావేశం నిర ్వహించారు.గద్దె పానకాలరావు సభకు అధ్యక్షతత వహించగా మన ్నవ సాంబశివరావు కార్యదర్శి నివేదికను సమర్పించారు.ముఖ్యఅతిథి జాతీయ నాయకులు గురుమూర్తి మాట్లాడుతూ సాధారణ భీమా సంస్థలు నాలుగింటిని విలీనం చేయాలని,భీమా పరిశ్రమకు రక్షణ కల్పించాలని,సాధారణ భీమా ఉద్యోగుల వేతన సవరణను సత్వరమే చేయాలని ప్రభుత్వంపై పోరాటం చేస్తున ్నట్లు వివరించారు.సావిత్రిభాయి ఫూలే స్ఫూర్తితో సాధారణ భీమా మహిళా పెన్ ్షనర్స్ సంఘం సామాజిక బాధ్యతతో చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమన్నారు.ఈ సందర్భంగా మహిళా పెన్షనర్లు ఇందిరా ప్రేమజ్యోతి శారదలను ఘనంగా సత్కరించారు.సాధారణ భీమా పెన్షనర్లకు ఉద్యోగులకు జీతాలు పెరిగినప్పుడు పెన ్షన్ అప్‌డేషన్ ఇవ్వాలని ఫ్యామిలీ పెన్షన్ 30శాతం పెంచాలని జిలా ్ల సాధారణ సర్వసభ్య సమవేశ మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది.కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పివి సుబ్బారావు,కార్యదర్శి సాల్మన్‌రాజు,కోశాధికారి కృష్ణారావు, ఆదినారాయణ,వై.చిన్నపరెడ్డి విశ్రాంత ఉద్యోగులు మహిళా ఉద్యోగులు తదితరులు పెద ్దఎత్తున పాల్గొన్నారు.

## స్వామివారికి వైభవంగా పుష్పయాగ మహోత్సవం

బాపట్ల,మార్చి25,ప్రభాతవార్త: పట్టణంలోని చీల్‌రోడ్డులో వేంచేసి యున్న పాండురంగస్వామి దేవాలయంలో స్వామివారికి ఆదివారం శ్రీ లలితాపీఠం అద్వర్యంలో శ్రీ లక్ష్మీ సమేత వేంకటేశ్వరస్వామి వారి కి అంత్యంత వైభవంగా పుష్పయాగం నిర్వహించారు.దీనిలో బాగంగా స్వామివారికి చదుర్ధశ కలశ పంచామృత అభిషేకం,అత్యంత వైభవంగా జరిగింది.అనంతరం



పద్మపుష్పయుక్త ఐశ్వర్యప్రధ లక్ష్మిహోమం నిర్వహించారు.శ్రీ లలితా త్రిపుర సుందరి పీఠం నిర్వాహకులు నెమలికంఠి మానుమంతరావు అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేదూరి వెంటక అప్పలాచార్యులు,రొంపిచర్ల కేశవాచార్యులు,పరాశరం రఘురామాచార్యులు యాజ్ఞీక పర్యవేక్షణలో జరిగింది.దేవస్థాన ధర్మకర్త మార్టూరి బదరీనారాయణ,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో 'అంబటి' విస్తృత పర్యటన

పొన్నూరు, మార్చి 25,ప్రభాతవార్త: పొన్నూరు అసెంబ్లీ అభ్యర్థిగా రంగంలోకి దిగిన అంబటి మురళీకృష్ణ నియోజకవర్గంలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. నియోజకవర్గంలోని మూడు మండలాల్లో పర్యటిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. తనను గెలిపిస్తే పొన్నూరు నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతానని, యువతకు కూడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తానని చెప్తున్నారు.



నియోజకవర్గం గత పాలకుల హయాంలో పూర్తిగా వెనుకబడిందని, నరేంద్రకుమార్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని నరేంద్రకుమార్‌పై మాట బాణాలను సంధిస్తున్నారు. తాను ఇప్పటికే నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజల సాధక బాధలను దగ్గరగా చూశానని,ఎమ్మెల్యేగా గెలిస్తే అంతకంటే ఎక్కువ సేవ చేస్తానని చెప్తున్నారు. పట్టణంలో 8,9వార్డుల్లో పర్యటించారు. వార్డునాయకులు అంబటికి స్వాగతం పలికారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. నిస్వార్ధంగా సేవ చేయడమే తన ముందున్న కర్తవ్యమని చెప్తున్నారు. తాను పూర్తిగా నాయకులకు, కార్యకర్తలకు స్వేచ్ఛనిస్తానని చెప్తున్నారు. గతంలోని వ్యవహారాలు తనకు తెలియదని, అలాంటి తప్పులు తాను చేయనని భరోసా ఇస్తున్నారు. పట్టణంలోని పలువురు డాక్టర్లను కలిశారు.మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి,యందేటి వెంకటసుబ్బయ్య, అంబటివెంకటేశ్వరరావు, అమిరినేని సాంబశివరావు, చక్కా హరీష్, మూకిరిల అనీల్‌కుమారి, జాకబ్‌పాల్, నాగరాజు, ఆకుల వెంకటేశ్వరరావు, షేక్ నాజర్, ఆరేటి మధుసూధనరావు, మంద్రు అనిత, రమేష్ తదితరులున్నారు.

## రేపు హుండీ లెక్కింపు

పొన్నూరు, మార్చి 25,ప్రభాతవార్త: పట్టణంలో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయంలో స్వామి, అమ్మవార్లుకు భక్తులు సమర్పించిన కానుకలను ఈ నెల 27వ తేదీ ఉదయం 9గంటలకు లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొనవచ్చని చెప్పారు.

## ఘనంగా శ్రీతిరపతమ్మ గోపయ్య స్వామి వారి తిరుణాళ్ల

కొల్లిపర,మార్చి 25 ప్రభాతవార్త: మండలంలో శ్రీతిరపతమ్మ గోపయ్య స్వామి వారి తిరుణాళ్ళ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.మహిళా భక్తులు పొంగళ్ళు చేసుకుని స్వామి వార్లకు



నైవేద్యంగా తీసుకెళ్ళారు.పసుపు,కుంకుమ,గాజులు అమ్మవార్లకు సమర్పించారు.మొక్కుబడులు తీర్చుకున్నారు.చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీతిరపతమ్మ గోపయ్య స్వామి వారి దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అసౌక్యాలు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.ఎస్ఐ రవీంద్రరెడ్డి ఆద్వర్యంలో గట్టి



బందోబస్తు నిర్వహించారు.అదే విధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీతిరపతమ్మ గోపయ్య స్వామి వారి తిరుణాళ్ళు ఘనంగా జరిగాయి.ఆలయాలు విద్యుత్ కాంతులతో దగదగ మెరిసాయి.

## గ్రామాల్లో హోలీ వేడుకలు

కొల్లిపర,మార్చి 25 ప్రభాతవార్త: యువతీ..యువకులు రంగులతో సందడే..సందండి చిన్నారులు ..మహిళలు...వృద్ధులు సైతం మండల గ్రామాల్లో హోలీ పండుగ వేడుకలను కేరింతలు కొడుతూ ఉత్సాహంగా జరుపుకున్నారు.యువతీ..యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఉట్టి కొట్టే



కార్యక్రమంలో పాల్గొన్నారు.కొల్లిపరలో..మార్వాడీ..రాజస్ధాన్ చెందిన యువతీ యువకులు డప్పు విన్యాసాలతో రంగులు చిమ్ముకుని చిందులు వేస్తూ గ్రామ పురవీధుల్లో ఆనందంగా పండుగ జరుపుకున్నారు.సుగాళీ కాలనీలో హోలీ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.వారసులు పుట్టిన ప్రతి ఒక్కరి కుటుంబం తెల్లవారు జామున హోలీ మంటలను వేసి పండుగ జరుపుకున్నారు.

# లెజెండ్ మూవీ కలర్స్ ప్రభావం

బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీనుకలిసి మూడు బ్లాక్ బస్టర్స్ అందించారు.. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్, వారాహి చలనచిత్రంబ్యానర్లపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట , అనిల్ సుంకర ,సాయికొర్రపాటి నిర్మించిన చినరతం లెజెండ్.. వారి సెకండ్ కొలాబరేషన్‌లో మార్చి 28న విడుదలై 10 సంవత్సరాలు పూర్తిచేసుకుంది.. లెజెండ్ 10 ఇయర్స్ పురస్కరించుకుని మేకర్స్ మార్చి30న రీరిలీజ్ చేస్తున్నారు. తాజాగా రీరిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు... ఈ



బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌లో మరోసినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నందమూరి బాలకృష్ణ, బోయపాటి బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ లెజెండ్‌ను రీరిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించటం ద్వారా ప్రజెంట్ సర్‌ప్రైజ్ అందించారు.. ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు.. మరో 5 రోజుల్లో థియేటర్లలో ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రీరిలీజ్‌గా రాబోతోంది.

**నాని మూవీవర్క్స్ , రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ, ఆయుషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటించిన ఈచిత్రం కలియుగం పట్టణంలో.. కొత్తకాన్సెప్ట్‌తో రాబోతోంది. ఈమూవీకి కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం రమాకాంత్‌రెడ్డి నిర్వహిస్తున్నారు.. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, జి,మహేశ్వరరెడ్డి, కాటం రమేష్ నిర్మించిన ఈచిత్రం మార్చి29న రాబోతోంది.. ఈ నేపథ్యంలో ప్రముఖ నటుడు నరేష్ రామ మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే..**

# థియేటర్లలో చూడాల్సిన సినిమా:


సీనియర్ నటుడు గుమ్మడి గారికి బంధువు, గుమ్మడిగారు నరేష్ కి తాతయ్య వరుస అవుతారు.. అలా మొదట్నుంచి సినిమాల మీద ఆసక్తి ఏర్పడింది.. తెలుగువారైనా నరేష్ తల్లిదండ్రులు చెన్నైలో స్థిరపడటంతో అక్కడ తమిళ పరిశ్రమలో ప్రయత్నాలు మొదలుపెట్టారు.. పలు



యాడ్స్ ,సినిమాలు చేసిన నరేష్ రామ మీడియాతో మాట్లాడారు. అవకాశాల కోసం వెయిట్ చేస్తూ ఉండగా, ఈ సినిమా కోడైరెక్టర్ నన్ను పిలిచి ఈ ఆఫర్ ఇప్పించారు.. .డైరెక్టర్ రమాకాంత్‌రెడ్డి నా ప్రొఫైల్ చూసి ఒకే చేశారు.. ఆ పాత్ర బాగుంటుంది.. నాకు కథ నచ్చింది.. అందుకే ఈసినిమా చేశాను.. డైరెక్టర్ చాలా కూల్ . తనకి కావాల్సినట్టుగా నాకు చెప్పి చేయించుకున్నారు. ఆయనతో ఇంకా వర్క్ చేయాలని ఉంది.. హీరో విశ్వ కార్తికేయ బిజీగా ఉన్నారు. నిర్మాతుల బాగా క్లోజ్ అయ్యారు. బ్రదర్‌లా ఉండేవారు.. ఇది ఒక థ్రిల్లర్ మూవీ అని తెలిపారు.. అందరూ థియేటర్లలోచూసి ఎంజయ్ చేసే సినిమా అన్నారు.. మార్చి29న ఈసినిమా రాబోతోందని తెలిపారు..

# 'శ్రద్ధాకపూర్ చెప్పకనే చెప్పేసింది...

బాలీవుడ్ హీరోయిన్ శ్రద్ధాకపూర్ రచయిత రాముల్ మోడీతో ప్రేమలో ఉందంటూప్రచారం సాగుతోంది... ఈ జంట తమ బంధాన్ని అధికారికం చేసిందని భావిస్తునాననరు. శ్రద్ధా ఇటీవల సోషల్‌మీడియా పోస్ట్ అభిమానుతో ఇంటరాక్షన్ చాలా సందేహాలకు తెర దించాయి..ఇపుడామె రిలేషన్‌షిప్ ఉన్నతస్థితిలో ఉన్నట్టు తెలుసోతనంది..తొలుత ఆనంత్ అంబానీ, రాధిక మర్చంట్ ప్రీవెడ్డింగ్ వేడుకలకు బయలుదేరినపుడు విమానాశ్రయంలో వీరిద్దరూ కలిసే ఫొటోలు దిగారు.. కొన్ని రోజుల క్రితం వారి సంబంధానికి ఇరువైపులా కుటుంబాలు ఆమోదం తెలిపాయనే ఊహాగానాలు సాగాయి.. ఇపుడు ఆశ్చర్యకంగా శ్రద్ధా స్వయంగా రాహుల్ మోడీతో అనుబంధంపై లీకులు ఇచ్చింది.



# శ్రీదేవి మూవీస్ కొత్త చిత్రం ప్రారంభం

ముచ్చటగా మూడోసారి మోహనకృష్ణ ఇంద్రగంటి, శ్రీదేవిమూవీస్ కాంబినేషన్‌లో కొత్త చిత్రం ప్రారంభమైంది.. ప్రియదర్శి ,రూప కొడువాయూర్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. శ్రీదేవి మూవీస్ సంస్థలో ప్రొడక్షన్ నెం.15గా రూపొందుతోంది.. ఈచిత్రం సోమవారం ఉదయం సంస్థ కార్యాలయంలో పూజాకార్యక్రమాలతో ప్రారంభమైంది.. దేవుని పటాలపై చిత్రీకరించిన ముహూర్తపు దృశ్యానికి నిర్మాత శివలెంకకృష్ణ ప్రసాద్ సతీమణి అనిత క్లాప్ ఇచ్చారు.. దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ సతీమణి ఉమా మహేశ్వరి కెమెరా స్విచ్చాన్‌చేశారు.. నిర్మాత శివలెంక మాట్లాడుతూ, ప్రియదర్శికి హీరోగా యాప్ట్ సబ్జెక్ట్ ఇది అని అన్నారు. తెలుగమ్మాయి రూపకొడువాయూర్ ఇందులోహీరోయిన్‌గా నటిస్తోందనితెలిపారు. ఇదోక్యూట్‌ఫిల్మ్ అని అన్నారు.. స్వీట్ ఎంటర్‌టైనర్‌గా చక్కటి వినోదంతోపాటు మంచి భావోద్వేగాలకు అధిగ ప్రాధాన్యం ఉంటుందన్నారు..






న్యూ ఫొటో లుక్: శ్రీలీల

# 'ధూం దాం' మూవీ కొత్త పోస్టర్

చేతన్‌కృష్ణ, హెబ్బాపటేల్ జంటగా నటిస్తున్నచిత్రం ధూం దాం.. సాయికుమార్, వెన్నెల కిశోర్, పృథ్వీరాజ్, గోపరాజు నటిస్తున్నారు. ఈచిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్‌పై రామ్‌కుమార్ నిర్మిస్తున్నారు.. ధూం దాం సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు సాయి కిశోర్ రూపొందిస్తున్నారు.. చిత్రీకరణ దశలో ఉంది.. ఈసినిమా ఈసమ్మర్‌కు విడుదల కావటానికి రెడీ



అయ్యింది., తాజాగా హోలీ పండుగ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. విదేశీ లొకేషన్స్‌లో చేతన్, హెబ్బా జంటగా నడుచుకుంటూ వస్తున్నారు. లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రాబోతోంది.. త్వరలోనే సినిమా థియేట్రికల్ రిలీజ్ డేట్ అనౌన్స్ చేయనున్నారు.

# గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి.. గీతం విడుదల

విశ్వక్‌సేన్ ...సినిమాల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ,,, పలు విజయాలను సొంతం చేసుకుంటున్నారు. ఇపుడు ఆయన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి అనే మరో వైవిధ్యమైన చిత్రంలో నటిస్తున్నారు.. ఇందులో ఆయన మాస్‌ని మెప్పించే గ్యాంగ్‌స్టర్‌పాత్రలో కన్పించనున్నారు. ఇటీవల విడుదల తేదీని ప్రకటించిన యూనిట్.. సినిమా ప్రమోషన్స్‌లో జోరుపెంచేసింది.. సంగీత దర్శకుడు యువన్ శంకర్‌రాజా ఈచిత్రానికి సంగీతం అందిసున్నారు.. ఇప్పటికే ఆయనస్వరపరిచిన ఆల్బమ్ నుంచి విడుదలైన మెలోడీ సాంగ్ విశేషంగా ఆకట్టుకుంది.. ఈ పాట యూట్యూబ్‌లో దాదాపు 50 మిలియన్ల వీక్షణలతో చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఇపుడు చిత్రంయూనిట్.. ఈసినిమా



నుంచి మోత అనే మరో పాటను విడుదల చేసింది... యువన్ శంకర్ రాజా తనదైన శైలిలో మాస్‌ను మెప్పించేలా ఈ పాటను స్వరపరిచారు.. ఆస్కార్ విజేత చంద్రబోస్ సాహిత్యం అందించారు. హోలి రోజున మోత పాటను విడుదల చేసి, పండుగ వాతావరణానిన మరింత సందడిగా మార్చింది యూనిట్.. అందాల తార అయేషా ఖాన్ ఈ ప్రత్యేకపాట కోసం విశ్వక్‌సేన్‌తోకలిసి తెరను పంచుకోవటం అదనపు ఆకర్షణగా నిలిచింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపైసూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.. ఈచిత్రానికి కృష్ణచైతన్య దర్శకత్వం వహిస్తున్నారు. మే 17న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలకానుంది.

# ఇంతటి డైరెక్టర్‌ను నా కెరీర్‌లో చూడలేదు:...

మిల్కీ బ్యూటీ తమన్నా ... తాజాగా వరుస ప్రాజెక్టుల్లో నటిస్తూ తనసత్తా చాటుకుంటోంది. ఇండ్రస్టీలో 19ఏళ్ల కెరీర్‌ను పూర్తిచేసుకుంది.. ఇపుడు ఫుల్ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. బాలీవుడ్, టాలీవుడ్‌ల్లో సినిమాలతోపాటు వెబ్‌సిరీస్‌ల్లో నటించి ఫ్యాన్స్‌ను అలరిస్తోంది. ఇపుడు తెలుగులో ఓ చిత్రం చేస్తోంది. 2022లో ఓటిటిలో విడుదలై సూపర్‌హిట్ అందుకున్న ఓదెల రైల్వేస్టేషన్ మూవీకి సీక్వెల్‌గా ఓదెల 2 తెరకెక్కుతోంది.. ఇందులో తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోంది.. మహాశివరాత్రి సందర్భంగా మేకర్స్ ఈచిత్రం నుంచి విడుదలచేసిన ఆమెలుక్‌కు అనూహ్య స్పందన వచ్చిన విషయం విదతమే. ఈసీక్వెన్స్‌కు సంపత్ నంది క్రియేటర్‌గా పనిచేస్తున్నారు.. అంతేకాకు ఒడా సహనిర్మాతగా కూడ ఉన్నారు. ఇదిలా ఉంటే తమన్నా లుక్ కోసం కాస్ట్యూమ్స్ డిజైనర్ నుంచి పోస్టర్ డిజైనింగ్ వరకు పనిచేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్ చెబుతూ, సోషల్ మీడియాలో పోస్ట్‌పెట్టారు. ఈ పోస్ట్‌కు తమన్నా రిప్లై ఇస్తూ, సంపత్ నందిపైప్రశంసలు కురిపించారు. సినిమా తీయటం అనేది అందరూ సమన్వయంతో పనిచేయటం అని నేను గట్టిగా నమ్ముతా నని, ఒక్క విజన్‌తో మూవీ మొదలైనా టీమ్‌అంతా కలిసి పనిచేస్తే మంచి అవుట్‌పుట్ వస్తుందని తెలిపారు. సంపత్ నంది దీన్ని బాగా అర్థం చేసుకున్నారని, నా 19 ఏళ్ల కెరీర్‌లో సంపత్ నంది లాంటి డైరెక్టర్‌ను, ఇలా ప్రతి ఒక్కరి సహకారాన్ని ప్రశంసించటం ఎపుడూ చూడలేదన్నారు. అందరూ సమష్టిగా కలిసి పనిచేస్తే పోస్టర్ ఫైనల్ లుక్ వచ్చిందని, అది అందరికీ నచ్చింది .అంటూ తమన్నా పెట్టిన పోస్ట్ హాట్ టాపిక్‌గా మారింది.



26-3pg5.qxd:26-3pg5.qxd 01/01/01 6:35 AM Page 1



# బిజెపిలో చేరిన గాలి జనార్దన రెడ్డి

## కుటుంబసభ్యులతో కలిసి యెడియూరప్ప సమక్షంలో పార్టీలో చేరిక, కెఆర్‌పిపిని బిజెపిలో విలీనం



**బెంగళూరు, మార్చి 25:** మైనింగ్ దిగ్గజంగా పేరు పడిన మాజీ బిజెపినేత మళ్లీ బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్‌రెడ్డి తన కుటుంబసభ్యులు స్నేహితులతో సహా బిజెపిలో చేరారు. మాజీ సీఎం బివై యెడియూరప్ప సమక్షంలో ఆయన స్థాపించిన కల్యాణ రాజ్యప్రగతిపక్ష (కెఆర్‌పిపి) పార్టీని బిజెపిలో విలీనంచేస్తున్నట్లు ప్రకటించారు. రెండు దశాబ్దాలపాటు బిజెపిలో తనకు సంబంధాలున్నాయని, మళ్లీ సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉందన్నారు. ఆయన భార్య అరుణా లక్ష్మి, కుటుంబసభ్యులు మొత్తం బిఎస్ యెడియూరప్ప సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కర్ణాటక బిజెపి అధ్యక్షుడు బివై విజయేంద్ర ఇతర నేతలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటీవలే కేంద్రహోం మంత్రి అమిత్‌షాను కూడా కలిసిన రెడ్డి తన ప్రాంతీయ పార్టీని బిజెపిలో విలీనంచేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఫిబ్రవరిలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఆయన మాత్రం కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు పలికారు. ప్రధానిగా నరేంద్రమోడీని మూడోసారి చూడాలన్న లక్ష్యంతోనే తాను బిజెపిలో చేరుతున్నానన్నారు. ఎలాంటి బయటి నుంచి మద్దతు వంటివి కాకుండా తాను నేరుగా బిజెపిలో చేరి పనిచేయాలనుకున్నట్లు తెలిపారు. తాను బిజెపిలోనే రాజకీయ జన్మఎత్తానని, అందువల్లనే అదేపార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. తన రాజకీయ ప్రగతికి యెడియూరప్ప పునాదులు వేసారన్నారు. అలాంటి నేత కుమారుడు విజయేంద్రతో కలిసి ఇపుడు పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. ఒక సామాన్య కార్యకర్తగా సేవలందిస్తానని ఎలాంటి షరతులు తనకు లేవని, ఎలాంటి అంచనాలుకూడా లేవని, పార్టీ ఎలాంటి బాధ్యతలు అప్పగించినా పనిచేస్తానన్నారు. నా రక్తంలో ఎప్పుడూ బిజెపి ఉందని, కొన్ని కారణాలరీత్యా తాను బయటికి వెళ్లానని, ఇపుడు మళ్లీ తన తల్లి ఒడిలోకి వస్తున్నట్లుగా ఉందన్నారు. 13 ఏళ్ల తర్వాత బిజెపి కార్యాలయానికి రావడం వల్ల ఎలాంటి బాధలేదని ఎంతో సంతోషంగా ఉందన్నారు. కల్యాణ కర్ణాటక ప్రాంతంలో బిజెపిని మరింత పటిష్టంచేసేందుకు గాలిజనార్ధన్ సేవలు వినియోగించుకుంటామని బిజెపిరాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర చెప్పారు. నరేంద్ర మోడీ నాయకత్వం, బిజెపి సిద్ధాంతాలు నచ్చి రెడ్డి మళ్లీ పార్టీలో చేరారని, ప్రధానిగా మళ్లీ మోడీనే ఎన్నుకునేందుకు కర్ణాటక కృషికూడా ఎంతో కీలకమని అన్నారు. మొత్తం 28 లోక్‌సభ స్థానాలను గెలిపించి మోడీని మూడోసారి ప్రధానిగా చూస్తామన్నారు. మైనింగ్ కుంభకోణంలో జనార్ధన్‌ను సిబిఐ అరెస్టు చేసిన తర్వాత 12 ఏళ్లపాటు క్రియాశీలక రాజకీయాలకు జనార్ధన్ దూరంగా ఉంటూ వచ్చారు. 20189 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన సన్నిహితుడు మిత్రుడు బి.శ్రీరాములు కోసం మొలకల్మూరు నియోజకవర్గంలో ప్రచారం చేసారు. 2015లో బెయిల్‌పై వచ్చిన తర్వాత జనార్ధన్‌రెడ్డిన బళ్లారి, ఆంధ్రప్రదేశ్‌లోని కడప, అనంతపూర్‌జిల్లాలకు వెళ్లకూడదని సుప్రీంకోర్టు ఆంక్షలు విధించింది. ఈ షరతుల వల్లనే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కొప్పల్ జిల్లాలోని గంగావతినుంచి పోటీ చేసారు. బిజెపి తనపట్ల అనుసరించిన వైఖరికి అసంతృప్తి చెందిన జనార్ధన్ కొత్తపార్టీని స్థాపించారు. కరుణాకర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, శ్రీరాములు వంటివారు మాత్రం బిజెపిలోనే ఉండిపోయారు.



## లోక్‌సభ స్పీకర్‌పై వసుంధరరాజే విధేయుడి పోటీ

### కాంగ్రెస్ అభ్యర్థుల ఆరో జాబితా వెల్లడి

### రసవత్తరంగా రాజస్థాన్ ఎన్నికల రంగం

**న్యూఢిల్లీ, మార్చి 25:** కాంగ్రెస్‌పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఆరో జాబితాను విడుదలచేసింది. ఈసారి కీలక స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించింది. రాజస్థాన్‌లోని కోట నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ప్రస్తుత లోక్‌సభ సభ్యుడు ఓంబిర్లాపై ప్రహ్లాద్ గుంజాల్‌ను పోటీకి దించింది. అలాగే అజ్మీర్ స్థానంలో రామచంద్రచౌదరి, రాజ్‌షమంద్ స్థానంలో సుదర్శన్‌రావత్; భిల్లావారానుంచి దామోదర్ గుర్జార్, తిరునల్వేలినుంచి సి రాబర్ట్‌బ్రూస్‌లకు పార్టీ టికెట్లు ఇచ్చింది. రెండు రోజులక్రితమే గుంజాల్ జైపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ సీఎం అశోక్ గెహ్లోత్; పార్టీ రాజస్థాన్ చీఫ్ గోవింద్ సింగ్ దోతాస్రాలసమక్షంలో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. రెండురోజులకే అయనకు కీలకమైన లోక్‌సభ స్పీకర్‌పోటీచేసే కోట స్థానం దక్కింది. మాజీ ముఖ్యమంత్రి వసుంధరరాజేకు అత్యంత విధేయుడిగా కొనసాగిన గుంజాల్ కోటా ఉత్తర స్థానంనుంచి రెండుసార్లు గెలిచారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. గుంజాల్ రాకతో హదోతి ప్రాంతంలో పార్టీకి ఎంతోప్రయోజనం కలుగుతుందని పార్టీ నేతలు చెపుతున్నారు. ఈ జాబితాతో కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకూ మొత్తం 190 మంది అభ్యర్థులను ప్రకటించింది.

# మహువాపై రాజమాత పోటీ!

## బెంగాల్ కృష్ణనగర్‌పై బిజెపి నజర్



**కోల్‌కత్తా, మార్చి 25:** పార్లమెంటులో బహిష్కరణ వేటు పడిన ఎంపి మహువా మొయిత్రాపై ఇపుడు రాజకుటుంబీకురాలిని పోటీకి దించి బిజెపి తన పతాకస్థాయి రాజకీయాలను ప్రారంభించింది. కృష్ణనగర్ రాజమాత కుటుంబీకురాలు అమృతారాయ్‌ను బిజెపి ఎన్నికల్లో కృష్ణనగర్ లోక్‌సభ స్థానంనుంచి పోటీకి దించింది. ఈ స్థానంనుంచేప్రాతినిధ్యం వహిస్తున్న మహువా అవినీతి ఆరోపణల వివాదాలపై గత ఏడాది బహిష్కరణకు గురయానయరు. ఆదివారం రాజ్‌మాతా అమృతారాయ్‌ను బిజెపి ఐదోజాబితాలోప్రకటించింది. ఓపక్క సిబిఐ అధికారులు తమ కోల్‌కత్తా నివాసాల్లో సోదాలుచేయడం, మరోపక్క కృష్ణనగర్ టిఎంసి అభ్యర్థిగా ఆమె పోటీలోకి రావడం అటు టిఎంసి, ఇటు బిజెపి వర్గాల్లో అనూహ్యపరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. 49 ఏళ మొయిత్రా 2019 లోక్‌సభ ఎన్నికల్లో సులువుగా గెలిచారు. 60 వేల ఓట్ల తేడాతో ఆమె బిజెపి చెందిన కల్యాన్ చౌబేను ఓడించారు. ఈమాజీ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ ఎంపిగానే కాకుండా నియోజకవర్గంలోను, పార్లమెంటులో కూడా తన ఆవేశపూరితమైన ప్రసంగాలతో అందరినీ ఆకర్షించారు. వాడివేడి పదజాలం వినియోగిస్తూ సోషల్‌మీడియాలోకూడా చురుకుగా ఎదిగారు. 2009 నుంచి కృష్ణనగర్ టిఎంసి ఖాతాలోనే ఉంది. తపస్‌పాల్ సిపిఎంఅభ్యర్థిగా 1971 నుంచి 1999వరకూ కొనసాగారు. టిఎంసి తపస్ నుంచి తన ఖాతాలో వేసుకుంది. ఈసారి ఎన్నికల్లో గట్టిపోటీ ఉంటుందని అంచనా. రాజరిక కుటుంబం రాజ్‌మాతకు ఉన్న పలుకుబడి పరపతి వంటివి తమ అభ్యర్థి విజయానికి దోహదంచేస్తాయని అంచనావేసి బిజెపి అమృతారాయ్‌ను దించింది. పార్లమెంటులో ప్రశ్నించేందుకు వ్యాపార వేత్త దర్శన్ హీరా నందాని నుంచి రెండుకోట్ల నగదు, విలాసవంతమైన బహుమతులు లగ్జరీ కార్లు తీసుకున్నారన్న ఆరోపణలపై పార్లమెంటు నైతిక విలువల కమిటీ విచారణచేసి ఆమెపై క్రమశిక్షణకు సిఫారసులు చేసింది. బెంగాల్‌లో టిఎంసి ఇపుడు సొంతంగా పోటీచేస్తున్న సంగతి తెలిసిందే. సిపిఐఎం, కాంగ్రెస్ అభ్యర్థులతో డీల్ లేకపోవడంతో టిఎంసి సొంతంగానే నడుస్తోంది. 42 లోక్‌సభ స్థానాల్లో అభ్యర్థులను గెలిపించుకుంటామని చెపుతోంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల తర్వాత అత్యంత కీలకంగా బెంగాల్ కొనసాగుతోంది. బిజెపికి కూడా ఇపుడు బెంగాల్ అత్యంత కీలకంగా మారుతోంది. గత ఎన్నికల్లో 17 స్థానాలు సాధించిన బిజెపి ఈసారి మొత్తం లాగేసుకోవాలని చేస్తున్న బిజెపి యత్నాలను టిఎంసి ఎలా తిప్పికొడుతుందో చూడాల్సిందే.

# అభ్యర్థి, ప్రత్యర్థులు కుటుంబసభ్యులే!

## బారామతిలో అజిత్, శరద్ ఎన్సీపీ అభ్యర్థుల పోటాపోటీ



**బారామతి, మార్చి 25:** మహారాష్ట్రలోని బారామతి రాజకీయాలు రానురాను తారస్థాయికి వెళ్లాయి. మహారాష్ట్రకు చక్కెరపాత్రగా అభివర్ణించే బారామతి స్థానంలో ఇపుడు కుటుంబ రాజకీయ పోరు కొనసాగుతోంది. ఈ నియోజకవర్గంనుంచే ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ ఆరుపర్యాయాలు గెలిచారు. ఈ నియోజకవర్గంలో పవార్ కుటుంబీకులకే మంచి పట్టు ఉంది. చక్కెర ఫ్యాక్టరీలు ఎక్కువగా ఉండే ఈ నియోజకవర్గంలో ప్రస్తుత ఎంపి సుప్రియా సూలే గట్టిపోటీ ఎదుర్కొంటున్నారు. ఓపక్క అజిత్‌వర్గం, శరద్ వర్గం అంటూ వచ్చిన చీలికలు ఇపుడు సుప్రీం కోర్టు తలుపుతట్టిన సంగతి తెలిసిందే. మరోపక్క రాజకీయాలు కూడా ఈ చీలికలను మరింత పెంచుతున్నాయి. సుప్రియా సూలేపై మహారాష్ట్ర డిప్యూటి సిఎం అజిత్‌పవార్ సతీమణి సునేత్ర పోటీచేస్తున్నారు. 1996 నుంచి 2004వరకూ నిరాఘాటంగా ఎన్నికయిన శరద్‌పవార్‌కు ఇపుడు ఈ నియోజకవర్గంలో అభ్యర్థిని గెలిపించుకోవడం ప్రతిష్టాత్మకంగా మారుతోంది. కాంగ్రెస్ పార్టీనుంచి వేరుపడి ఎన్సీపీని స్థాపించిన తర్వాత కూడా 1999 నుంచి 2004వరకూ శరద్‌పవారే ఎన్నికవుతూ వచ్చారు. పార్టీ రహితంగా పవార్ వెంటనే బారామతి ప్రజలు నడుస్తూ వచ్చారు. 2009 నుంచి బారామతి నుంచి ఇప్పటివరకూ పార్టీయేతర అంటే బిజెపికానీ, శివసేన అభ్యర్థికానీ గెలిచిందిలేదు. సుప్రియా సూలే ఈసారి నాలుగోసారి ఎన్నికయ్యేందుకు నియోజకవర్గంలో కష్టపడుతున్నారు. బిజెపికి చెందిన కంచన్ రాహుల్‌కుల్‌ను 2019 ఎన్నికల్లో ఆమె 1.5 లక్షల ఆధిక్యంతో ఓడించారు. చ అయితేనాలుగోసారి ఆమెకు గెలుపు అంత సులువుకాదని తెలుస్తోంది. బాబాయి అజిత్‌పవార్ చీలిక వర్గంగా ఏర్పడి బిజెపితో జట్టుకట్టి డిప్యూటి సిఎం పదవిని పొందడంతో ఇపుడు ఎన్నికల్లో తన అభ్యర్థులను గెలిపించుకోవడంకోసం కృషిచేస్తున్నారు. బారామతి స్థానంనుంచే ఈసారి తన సతీమణి సునేత్రను పోటీకి దించారు. వాస్తవానికి అజిత్ పవార్ పోటీచేయాల్సి ఉన్నా డిప్యూటి సిఎం పదవి వదులుకోవాల్సి ఉంటుంది. అందువల్ల ఇపుడు బారామతితోపాటు తన బాధ్యతగా ఎన్సీపీ అభ్యర్థులను గెలిపించి బిజెపికి మద్దతును పెంచాల్సిన అవసరం ఉంది. మొత్తం 48 స్థానాల్లో 45స్థానాలను ఎన్సీపీ, షిండే శివసేన, బిజెపి అభ్యర్థులు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. అభ్యర్థులందరూ కూడా బారామతిలోని హనుమాన్ మందిరం వద్ద ఎదురుపడ్డారు. వీరిలో సుప్రియాసూలే, సునేత్రలు కూడా ఎదురుపడటంతో ఒకరినొకరు హత్తుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎన్నికల ప్రచారానికి ముందు ఈ హనుమాన్ మందిరానికి రావడం పవార్ కుటంబీకులకు రివాజుగా వస్తోంది. తన తండ్రి శరద్‌పవారత్‌తోపాటు ఆమె మేనల్లుడు రోహిత్ పవార్ కూడా ఆమె తరపున ప్రచారంచేస్తున్నారు. రోహిత్‌ను ఇటీవలే ఈడీ అధికారులు ప్రశ్నించారు. అయినా కూడా వెనక్కి తగ్గని శరద్ పవార్ వర్గం ఎన్నికల్లో తమ బలాబలాలను పరీక్షించుకోనున్నారు. ప్రచారంలో కూడా సుప్రియా సూలే తన ప్రత్యర్థి సునేత్రపై ఎక్కడా ఆరోపణలుచేయకుండా కేవలం అజిత్ పవార్ ఎన్సీపీ, షిండే శివసేన, బిజెపిలపైనే ధ్వజమెత్తుతున్నారు.

ఇదిలా ఉంటే శివసేన నాయకుడు విజయ్ శివ్‌తారే తాను కూడా బారామతినుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. గత ఎన్నికల్లో పురందర్‌నుంచి పోటీచేసి ఓటమి పాలయిన శివ్‌తారే ఈసారి బారామతిలో పోటీ చేస్తానని ప్రకటించడంతో ఎంవిఎ కూటమికి బ్రేకులు పడుతున్నట్లు తెలుస్తోంది. అయితే తన నిర్ణయంలో ఎలాంటి ప్రతీకారేచ్ఛలేదని ప్రకటించారు. మే ఏడవ తేదీ జరిగే ఎన్నికల్లో బారామతి పోలింగ్ జరుగుతుంది.


## 'ఖేలా హొబె' సృష్టికర్తపై కోల్‌కతా హైకోర్టు మాజీ జడ్జి పోటీ

**కోల్‌కతా,మార్చి 25:** లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల ఐదో జాబితాలో భాగంగా బిజెపి ప్రకటించిన పశ్చిమబెంగాల్ అభ్యర్థుల పేర్లు ఆసక్తి రేపుతున్నాయి. ఇటీవల జడ్జి పదవికి రాజీనామా చేసిన కోల్‌కత్తా హైకోర్టు మాజీ జడ్జి అభిజత్ గంగోపాధ్యాయ్ మేదినీపూర్ జిల్లా టమ్లుక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బిజెపి టిక్కెట్ ఇచ్చింది. ఈయన మీద తృణమూల్ కాంగ్రెస్ తరపున స్టూడెంట్ నేత, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో టిఎంసి గెలుపునకు కారణమైన 'ఖేలాహొబె' క్యాంపెయిన్ సృష్టికర్త



దేబాన్షు భట్టాచార్య పోటీచేస్తున్నారు. బెంగాల్‌లో 2021లో జరిగిన టీచర్ల నియామకంలో పెద్ద కుంభకోణం జరిగిందని పేర్కొంటూ అప్పట్లో హైకోర్టు జడ్జిగా ఉన్న గంగోపాధ్యాయ్ సిబిఐ విచారణకు ఆదేశించారు. ఈ ఆదేశాలపై టిఎంసి అధినేత మమతాబెనర్జీ గంగోపాధ్యాయ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. బిజెపి తరపున ఆ జడ్జి ఎక్కడి నుంచి పోటీ చేసినా ఓడిస్తానని, ఇందుకోసం ఉద్యోగాలు కోల్పోయిన విద్యార్థులనే అక్కడికి పంపుతానని ప్రకటించారు. తాజాగా గంగోపాధ్యాయ్‌కి బిజెపి టిక్కెట్ ఇవ్వడంతో టిఎంపి ఆరోపణలకు బలంగా చేకూరింది. రానున్న ఎన్నికల్లో టిఎంసి స్టూడెంట్ నేతపై మాజీ జడ్జ్ట గెలుస్తారా లేదా అన్నది తెలియాలంటే ఫలితాల దాకా వేచి చూడాల్సిందే. అసెంబ్లీ ఎన్నికల్లో ఖేలాహొబె పాట జనాల్లో నాని టిఎంసి గెలుపులో కీలక పాత్ర పోషించింది.

## ఐర్లాండ్ ప్రధానిగా భారత సంతతి వ్యక్తి ఎంపిక



**డుబ్లిన్, మార్చి 25:** భారత సంతతికి చెందిన మరో వ్యక్తి ఇప్పుడు ఐర్లాండ్ దేశానికి ప్రధానిగా ఎంపికయ్యారు. ఇప్పటికే బ్రిటన్ సహా పలు దేశాల్లో కీలక పదవుల్లో ఉన్న భారతీయులు ఇప్పుడు ఐర్లాండ్‌లో కూడా కీలక బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో సైమన్ హారిస్ ప్రధానమంత్రిగా నియమితులయ్యారు. లియో వరద్కర్ రాజీనామా తర్వాత, 37 యేళ్ల యువ నేతకు బాధ్యతలు అప్పగించారు. పాలించే ఫెన్‌గేల్ పార్టీకి కొత్త నాయకుడిగా ఎన్నికైన తర్వాత హారిస్ ఇప్పుడు దేశంలోనే అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానిగా అవతరించారు. 37 యేళ్ల సైమన్ హారిస్, లియో వరద్కర్ స్థానంలో ఆదివారం పార్టీ నాయకుడిగా నియమితులవడం తన జీవితంలో గొప్ప గౌరవమని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో తనను ఎన్నుకున్న వారికి హారిస్ కృతజ్ఞతలు తెలియజేశారు. మీ నమ్మకాన్ని తిరిగి చెల్లిస్తానని అన్నారు. నిజానికి లియో వరద్కర్ అనూహ్యంగా బుధవారం రాజీనామా చేశారు. పార్టీ మరొక నాయకుడి ఆధ్వర్యంలో నడుస్తుందని చెప్పారు. ఆ క్రమంలో ఫైన్ గేల్ సంకీర్ణ భాగస్వాముల మద్దతు కారణంగా, హారిస్ రిపబ్లిక్ ఆఫ్ ఐర్లాండ్ అతి పిన్న వయస్కుడైన ప్రధానిగా ఎంపికయ్యారు. ఇక సైమన్ హారిస్ పార్టీ యువజన విభాగం నుంచి పట్టభద్రుడయ్యాడు. చిన్న వయసు నుంచి రాజకీయాల్లో చురుకుగా ఉన్నాడు. తన గ్రాడుయేషన్ డిగ్రీని పూర్తి చేయనప్పటికీ, అతను అంకితమైన రాజకీయ నాయకుడిగా స్థిరపడ్డాడు. పార్టీలో వివిధ పాత్రలు పోషించారు. హారిస్ 2016 నుంచి 2020 మధ్యకాలం వరకు కీలకమైన కాలంలో ఐర్లాండ్ ఆరోగ్యమంత్రిగా పనిచేశారు. కరోనా మహమ్మారి సమయంలో కీలక పాత్రం పోషించారు. ఆ తర్వాత ఉన్నత విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించి ప్రశంసలు దక్కించుకున్నారు.

## జెపినడ్డా సతీమణి టయోటా ఫార్చ్యూనర్‌కారు చోరీ

**న్యూఢిల్లీ, మార్చి 25:** బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా భార్య మల్లికా నడ్డా కారును దుండగులు ఎత్తుకుపోయారు. ఈ కారుదొంగతనం ఈనెల 19వ తేదీజరిగింది. ఢిల్లీలోని గోవిందపురి ప్రాంతంలో ఈకారు దొంగతనానికి గురైనట్లు కారుడ్రైవర్ తెలిపాడు. కారుచోరీ అయిన తర్వాత వెతికిన డ్రైవర్ ఎంతకూ కనిపించకపోవడంతో నడ్డా భార్యకు చెప్పాడు. దీనితో వారు పోలీసులకు ఫిర్యాదుచేసారు. రంగంలోకి దిగిన పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసి కారును వెతికే పనిలోపడ్డారు. ఈ క్రమంలోనే ఆ కారు చోరీకి గురైన ప్రాంతంలో సిసిటివి ఫుటేజిలను పరిశీలిస్తున్నారు. మల్లికానడ్డాకు చెందిన టయోటా ఫార్చునర్ కారునుడ్రైవర్ జోగిందర్ సర్వీసింగ్‌కు తీసుకెళ్లాడు. సర్వీసింగ్ పూర్తి చేసుకుని కారును నడ్డా ఇంటికి చేరుకునే సమయంలో దారిమధ్యలో తన ఇల్లు ఉండటంతో అక్కడ కారును నిలిపి ఇంట్లోకి వెళ్లాడు. భోజనంచేసి బయటికవచ్చి చూసేసరికి ఆకారు కనిపించలేదు. కారుకోసం తిరిగినా ఎక్కడా కనిపించకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడు.



## హోలీ పర్వదినాన విషాదం

# ఉజ్జయిని ఆలయంలో చెలరేగిన మంటలు

### 13 మంది అర్చకులకు గాయాలు

**భోపాల్, మార్చి 25:** హోలీ పర్వదినాన మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని మహాకాళేశ్వరాలయంలో విషాదం జరిగింది. గర్భగుడిలో భస్మహారతి సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పదుల సంఖ్యలో పూజారులు, ఆలయ సిబ్బంది, భక్తులు గాయపడ్డారు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం హోలీ సందర్భంగా మహాకాళేశ్వర్ ఆలయంలో భక్తులు రంగులతో మహాకాళుడి సమక్షంలో పండుగ సంబరాలు జరుపుకున్నారు. భస్మహారతి సందర్భంగా గులాల్ విసిరే సమయంలో మంటలు చెలరేగాయి. గర్భగుడి గుహ రూపంలో ఉండటంతో పూజారులు ఎటూ వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటనలో 13మంది అర్చకులు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు క్షతగాత్రులను వెంటనే ఉజ్జయిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈఘటనలో భస్మ హారతి ప్రధాన పూజారి సైతం గాయపడ్డారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని పోలీసులు వెల్లడించారు. ఘటనపై విచారణకు మెజిస్టియల్ విచారణకు ఆదేశించారు. హోలీ సందర్భంగా భక్తులు ఉత్సాహంతో పండుగ సంబరాలు జరుపుకుంటున్నారు. పాండే, అర్చకులు, భక్తులు కూడా స్వామిపై పూలు, రంగులు జల్లి భస్మ హారతి నిర్వహించి హోలీ ఆడారు. ఆదివారం సాయంత్రం నుంచే హారతి సందర్భంగా భక్తులు తమ భక్తిని చాటుకుని ఆలయ ప్రాంగణంలో హోలికా దహనం నిర్వహించారు. అర్చకులు వేద మంత్రాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ నేపథ్యంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దేవుడి నామస్మరణతో నృత్యాలు చేస్తున్నారు. పూజారులు 51 క్వింటాళ్ల పూలతో మహాకాళ స్వామికి హోలీ నిర్వహించారు. భస్మ హారతిలో పాల్గొనేందుకు భారతదేశం సహా విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు రాత్రి నుంచి మహాకాల్ ఆలయానికి చేరుకున్నారు. దీంతోహోలీ సందర్భంగా జ్యోతిర్లింగ మహాకాల్ ఆలయంలో ఉత్సవాలు సందడిగా మారాయి. ఈ పండుగను ఆస్వాదించడానికి ఉత్సాహభరితమైన భక్తులు ఆలయం వద్ద భారీగా గుమిగూడారు. దీంతో ఆలయ పరిసరాలు కీర్తనలు, నృత్యాలతో కోలాహలంగా మారాయి.

ఈ క్రమంలో భక్తులు ఒకరి నొకరు గులాల్‌తో రంగులు చల్లుకుంటున్నారు. దేశంలోనే మొదటగా ఈ ఆలయ ప్రాంగణంలో హోలీ పండుగ జరుపుకోవడం విశేషం. ఈ క్రమంలో మంటలు చెలరేగి పండుగ రోజు విషాదం చోటు చేసుకుంది.

## క్రిమిసంహారక మందు తాగి తమిళనాడు ఎంపి ఆసుపత్రిపాలు



**చెన్నై, మార్చి 25:** ఎండిఎంకె పార్టీ నేత, ఈరోడ్ లోక్‌సభ ఎంపి ఎ.గణేశమూర్తి అనారోగ్యంతో ఆసు పత్రిలో చేరారు. క్రిమిసంహారక మందు తాగిన ఆయనను కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారు. క్రిమిసంహారక మందు తాగినట్లు ఆయన స్వయంగా కుటుంబసభ్యులకు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ఆ తరువాత తీవ్ర అస్వస్థతకు లోనై, వాంతులు చేసుకున్న ఆయనను కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారని అన్నారు. అనంతరం అక్కడి నుంచి కోయంబత్తూర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎ. గణేశమూర్తిని ఎండిఎంకె నేత దురైవైకో పరామర్శించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉందని, వైద్యులు ఎక్మో ట్రీట్‌మెంట్ ఇస్తున్నారని చెప్పారు. రాష్ట్రఅర్బన్ డెవలప్‌మెంట్, హౌసింగ్, ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ మంత్రి ఎస్.ముత్తుస్వామి, మొదకురచి బిజెపి ఎమ్మెల్యేయ డా.సి. సరస్వతి, ఎఐఎడిఎంకెకు చెందిన కె.విరామలింగం కూడా ఆసుపత్రికి వెళ్లి గణేశమూర్తి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

## లండన్‌లో రోడ్డు ప్రమాదం.. భారతీయ పిహెచ్‌డి విద్యార్థిని మృతి



**లండన్, మార్చి 25:** లండన్‌లో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో భారత్‌కు చెందిన చేష్టా కొచ్చర్ దుర్మరణం చెందారు. 'లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్'లో ఆమె పిహెచ్‌డి చేస్తున్నారు. ఈ విషయాన్ని నీతి ఆయోగ్ మాజీ సిఇఒ అమితాబ్ కాంత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. గతంలో ఆమె నీతి ఆయోగ్‌కు సంబంధించిన ఓ ప్రాజెక్ట్ కోసం పనిచేశారు. చేష్టా కొచ్చర్ నీతి ఆయోగ్‌లో 'లైఫ్' ప్రోగ్రాంపై పనిచేశారు. బిహేవియరల్ సైన్స్‌లో పిహెచ్‌డి చేయడానికి లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌కు వెళ్లారు. సైక్లింగ్‌చేస్తుండగా, జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మరణించారు. చాలా తెలివైనది. ధైర్యవంతురాలు. చాలా త్వరగా మనల్ని విడిచి వెళ్లిపోయారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను' అని అమితాబ్ కాంత్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మార్చి 19న ఎల్ఎస్ఇ నుంచి సైకిల్‌పై ఇంటికి వస్తుండగా, ఓ ట్రక్కు ఢీకొన్నట్లు కుటుంభసభ్యులు వెల్లడించారు. ఆ సమయంలో ఆమె భర్త ప్రశాంత్ కొంత దూరంలోనే ఉన్నారు. వెంటనే వచ్చి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా, అప్పటికే మృతి చెందారు. ఆమె తండ్రి లెఫ్టినెంట్ జనరల్ ఎస్‌పి కొచ్చర్ మృతదేహాన్ని తీసుకురావడానికి లండన్‌కు చేరుకున్నారు. గురుగావ్‌లో నివాసముండే చేష్టా, సెప్టెంబరులోనే పిహెచ్‌డి కోసం అక్కడికి వెళ్లారు. గతంలో ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయం, అశోక యూనివర్సిటీ, పెన్సిల్వేనియా, షికాగో విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసించారు. 2021-23 మధ్య నీతి ఆయోగ్‌లోని నేషనల్ బిహేవియరల్ ఇన్‌సైట్స్ యూనిట్‌లో సీనియర్ సలహాదారుగా సేవలందించారు.

## ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు.. తమిళనాడు మంత్రిపై కేసు



**చెన్నై, మార్చి 25:** ప్రధానమంత్రి నరేంద్రమోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఓ తమిళనాడు మంత్రిపై కేసు నమోదైంది. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారంటూ స్థానిక బిజెపి నేతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి అనితా ఆర్.రాధాకృష్ణన్‌పై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఏప్రిల్ 19న అక్కడ 39 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. మార్చి 22న తండుపాతులో జరిగిన డిఎంకె కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంత్రి రాధాకృష్ణన్, ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దివంగత ముఖ్యమంత్రి కామరాజ్‌ను ప్రధాని మోడీ ప్రశంసించడంపైనా ఆయన విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో అసభ్య పదజాలాన్ని ఉపయోగించారు. ఇదే విషయాన్ని రాష్ట్ర బిజెపి నేతలు ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి రాధాకృష్ణన్ ఎన్నికల నియమావళి ఉల్లంఘించారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని ఈసీతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పరిశీలించిన పోలీసులు సదరు మంత్రిపై కేసు నమోదు చేశారు.

## ఒకే రోజు రెండు రష్యా నౌకలను ధ్వంసం చేసిన ఉక్రెయిన్!



**మాస్కో, మార్చి 25:** ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో రష్యాకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. నల్లసముద్ర దళంలోని రెండు కీలక నౌకలను కీవ్ దళాలు ఒకే రోజు ధ్వంసం చేశాయి. ఈ విషయాన్ని ఉక్రెయిన్ జనరల్ స్టాఫ్ విభాగం ప్రకటించింది. యమాల్, ఆజోవ్ ల్యాండింగ్ షిప్స్‌ను పేల్చివేసినట్లు తెలిపింది. మరోవైపు యూకే రక్షణ మంత్రి గ్రాంట్ షాంప్స్‌ను మాట్లాడుతూ ఉక్రెయిన్ చర్య చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. 'పుతిన్ నల్ల సముద్రం నుంచి సురక్షితంగా పోరాడే అవకాశం లేదు 1783 నుంచి రష్యా బ్లాక్ సీ దళం నిర్వహిస్తున్నా ప్రయోజనం లేదు' అని పేర్కొన్నారు. ఈ యుద్ధంలో ఉక్రెయిన్ ఓటమిని ప్రపంచం తట్టుకోలేదని షాంప్స్ పేర్కొన్నారు. రష్యా దాడులను తట్టుకొనేలా కీవ్‌కు తాము అండగా ఉంటామన్నారు. తాజా దాడితో రష్యాకు ఇక కేవలం మూడు ల్యాండింగ్ షిప్‌లు మాత్రమే నల్ల సముద్రంలో మిగిలినట్లైంది. యుద్ధం మొదలు సమయంలో మాస్కో వద్ద ఇటువంటివి 13 నౌకలు ఉండేవి. మరోవైపు రష్యా నియమించిన సెవస్టపోల్ గవర్నర్ మాట్లాడుతూ ఉక్రెయిన్ దాడిలో స్థానిక నివాస భవనాలు, రవాణా వ్యవస్థలు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. వీటికి సంబంధించిన చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచురించవద్దని ప్రజలను కోరారు. 17 బస్సులు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. ఇక కీవ్ ప్రయోగించిన 10 క్షిపణులను కూల్చివేశామని చెప్పారు. యుద్ధం మొదలైన నాటి నుంచి దాదాపు 20 రష్యా యుద్ధ నౌకలను ఉక్రెయిన్ ధ్వంసం చేసింది.

26-3pg6exHMNWJQE.qxd:26-3pg6exHMNWJQE.qxd 01/01/01 7:25 AM Page 1



# తిరుపతి రైల్వే స్టేషన్ తనిఖీ చేసిన జిఎం

## - ఆధునీకరణ పనుల పురోగతిపై సమీక్ష



తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను తనిఖీలు చేస్తున్న జిఎం జైన్

**గుంతకల్లు రైల్వే, మార్చి 25 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్, రాయలసీమలోని గుంతకల్లు రైల్వే డివిజన్ తిరుపతి రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న స్టేషన్ అభివృద్ధి పనులను తనిఖీలు నిర్వహించారు. రైల్వే జోనల్ ప్రిన్సిపాల్ చీఫ్ ఇంజినీర్ రామకృష్ణ, డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి, గుంతకల్లు డిఆర్ఎం వినీత్‌సింగ్ సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి స్టేషన్‌లో జరుగుతున్న అప్‌గ్రేడేషన్ పనులను తనిఖీలు నిర్వహించిన అనంతరం పనులపై సమీక్షించారు. తిరుపతి రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. తిరుపతి దక్షిణ ప్రాంతంలో నిర్మిస్తున్న నూతన స్టేషన్ భవనంతోపాటు,ప్రస్తుతం ఉన్న స్టేషన్‌ఉత్తరం వైపు జరుగుతునన మార్పుల రెండింటి పురోగతి పనులను ఆయ విశ్లేషణాత్మక సమీక్షను నిర్వహించారు. ప్రీపెయిడ్ ఏసీ లాంజ్, ఇటీవల ప్రారంభజంచిన జన్ ఔషధి స్టోర్ (ఫార్మసీ), బుకింగ్ కౌంటర్లు, ఏటివిఎంలు (ఆటోమేటిక్ టికెట్ పెండింగ్ మెషీన్లు), వెయిటింగ్ హాళ్లు, క్లాక్ రూమ్ వంటి పలు ప్రయాణికుల మౌలిక సదుపాయాల కల్పన, సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న స్టేషన్‌భవనం యొక్క మొత్తం ప్రాంగణాన్ని, సర్క్యులేటింగ్ ప్రాంతాలను తదితరపనులను పరిశీలించారు. అనంతరం కంబైన్డ్ క్రూ బుకింగ్ లాబిని పరిశీలించారు. లోకో పైలట్లు, సహాయలోకో పైలట్‌లతో వారి ఫిర్యాదులపై సంభాషించారు. వారి పనితీరును, పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని, రైలు కార్యకలాపాలలో సురక్షితంగా పన ఇచేయడానికి రోజువారి పనిలో షార్ట్ కట్ పద్ధతులను నివారించాలని వారికి సూచించారు. లాబిలో పొగమంచు భద్రతా పరికరం, ఇతర భద్రతా పరికరాల లక్షణాలను ఆయన పరిశీలించారు. రికార్డులు/రిజిస్టర్‌లను పరిశీలించారు. లాబిలో అందుబాటులో ఉన్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో గుంతకల్లు రైల్వే డివిజన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు సీనియర్ సబార్డినెట్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారిన నేతలకు టిక్కెట్లు ఇవ్వడం భావ్యమా?

## - తిరుపతి జనసేన అభ్యర్థి విషయంలో పునరాలోచన చేయాలి - సుగుణమ్మ విలాపం



**తిరుపతి,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశంపార్టీని నమ్ముకుని ఉన్నందుకు ఈ ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కోల్పోయానని, అసలు తనకు ఎందుకు టిక్కెట్ ఇవ్వలేదో అధిష్టానం చెప్పాలని తిరుపతి తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. కష్టకాలంలోనూ తెలుగుదేశంపార్టీకి అండగా నిలబడ్డానని, తన కుటుంబమేగాక పార్టీ కేడర్ మొత్తం ఒకతాటిపై పనిచేశారని ,ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి తనకు టిక్కెట్ ఇవ్వలేదని కన్నీటి పర్యంతమయ్యారు. తిరుపతిలోపోటీపై అన్ని సర్వేలు తనకు అనుకూలంగా వున్నాయని, టిడిపి అధినేత చంద్రబాబు తనకు టిక్కెట్ ఇవ్వకుండా పొత్తుల్లో భాగంగా జనసేనపార్టీకి కేటాయించామని చెప్పడం కలచివేసిందని ఆమె బోరున విలపించారు. వైసిపి నేతల ఒత్తిళ్ళు, బెదిరింపులకు తలొగ్గక టిడిపిలోనే కొనసాగామన్నారు. అయినా చంద్రబాబు నాయుడు తనకు ఎందుకు టిక్కెట్ ఇవ్వలేదంటూ విలపించారు. సోమవారం మధ్యాహ్నం తిరుపతిలోని తన నివాసంలో ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తిరుపతి నుండి పోటీ చేసే అవకాశం కల్పించాలని, దీనిపై పునరాలోచన చేయాలని కోరారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే ఆలోచన తనకు లేదని స్పష్టం చేశారు. వైసిపి నేతల అరాచకాలు, అవినీతిని ఎండగట్టడంలో తమకు అనేక అడ్డంకులు ఎదురయ్యాయని, బెదరకుండా పార్టీకోసం పనిచేశామన్నారు.

# ముస్లింల భద్రతకు నాదే బాధ్యత

## - ప్రతిఒక్కరికీ న్యాయం చేయాలనేదే నా తపన - కుప్పం ఇఫ్తార్ విందులోచంద్రబాబు



కుప్పంలో సోమవారం రాత్రి ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేస్తున్న చంద్రబాబు

**అమరావతి, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** రంజాన్ మాసం అంతా సూర్యాస్తమయం వరకూ నీరు, ఆహారం తీసుకోకుండా కఠోరమైన దీక్షను ముస్లిం సోదరులు చేపడతారని, ముస్లింలకు న్యాయం చేసిన ఏకైక పారీన టిడిపి అని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అనాననరు.. 40 ఏళ్లగా ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. సోమవారం సాయంత్రం కుప్పంలోని కెవిఆర్ మండపంలో ముస్లిం సోదారులతో కలిసి ప్రత్యేక ప్రార్తనలు అనంతరం ఇఫ్తార్ విందులో చంద్రబాబు పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉర్దూను రెండో భాషగా చేసింది టిడిపియే అని అన్నారు.. సమైక్యాంధ్రలో 13 జిల్లాల్లో ఉర్దూను రెండో భాషగా చేశానని ఆయన తెలిపారు. ముస్లింలో చాలా మంది పేదలు ఉన్నారని గుర్తించిన ఎన్టీఆర్ 1985లోనే దేశంలోనే తొలిసారిగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించారని తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని, హైదరాబాద్‌లో హజ్ హౌస్ కట్టి విమాన సదుపాయాన్ని కల్పించామని తెలిపారు. రాష్ట్రం విడిపోయాక కడప, విజయవాడలో హజ్ హౌస్‌ల నిర్మాణం చేపట్టి 90శాతం పూర్తిచేశామని తెలిపూఆరు. కానీ వాటిని ఈ ప్రభుత్వం పూర్తిచేయలేదన్నారు.. సమైక్య రాష్ట్రంలో ఉర్దూ యూనివర్సిటీని హైదరాబాద్‌కు తెచ్చామన్నారు.. విభజన తర్వాత కర్నూలుకూ తెచ్చామని అన్నారు.. ఖురాన్ స్ఫూర్తితో పేద ముస్లీంలైన 10 లక్షల మందికి రంజాన్ తోఫా ఇచ్చామని లోకేష్ గుర్తుచేశారు.. దుకాన్ మాకాన్, దుల్హన్ పథకాలను ప్రవేశ పెట్టినట్టు తెలిపారు.. 33 వేల మందికి దుల్హన్ పథకం ద్వారా రూ.165 కోట్ల ఆర్థిక సాయం ఇచ్చిన ఏకైక పార్టీ టిడిపి అని తెలిపారు. విదేశా విద్య కింద 527 మంది విదానయర్థులను విదేశాలకు పంపించామని చంద్రబాబు తెలిపారు.. కానీ ఈ ప్రభుత్వం ఎవరికీ డబ్బులు ఇవ్వలేదని, ఒక్క మైనారిటీ సోదరుడికైనా ఆర్థికసాయం అందించిందా? అని ప్రశ్నించారు. ఒక్క మసీదైనా కట్టారా? అని చంద్రబాబు నిలదీశారు.. ఆఖిరికి మరమ్మతులకు కూడా డబ్బులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు.. నాడు నేను.. నేను రూ.3లక్షల రుణం ఇచ్చి రూ.లక్ష సబ్సిడీ ఇచ్చానని అన్నారు.. ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనం ఇవ్వటం లేదన్నారు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించటంతో ఆత్మహత్యచేసుకుందన్నారు. ఎమ్మిగనూరులో హాజీరాబీ అనే యుస్లింయువతిని కొందరు వైసిపి గూండాలు అల్యాచారం చేసి చంపేస్తే పట్టించుకోలేదన్నారు. వి.కోటలో చదవుల తల్లి మిస్బా బాగా చదువుతుందని, కానీ వైసిపి నేత కూతురు సెకండ్ వస్తోందని మిస్బాకు టీసీ ఇవ్వటంతో ప్రాణాలు వదిలిపెట్టిందన్నారు. ముస్లిం ఆడబిడ్డ బాగా చదువుకుంటే మనసు ఒప్పుకోని , దుర్మార్గులు వీళ్ల అని పేర్కొన్నారు. కళ్యాణదుర్గంలో చాపిరి గ్రామంలో యువతిని మోసం చేసి చంపి నదిలో పడేశారని తెలిపారు.. దాచేపల్లిలో ఆలీషా మద్యం అమ్ముతున్నాడని నింద వేసి కొట్టి చంపేశారని అన్నారు. పార్లమెంట్‌లో అన్ని చట్టాలకు వైసిపి ముందుండి మద్దతు నిచ్చిందని, ఆయన తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా కేంద్ర ప్రభుత్వ సాయం కావాలన్నారు. 3 పార్టీలు రాష్ట్రభవిష్యత్ కోసమే పొత్తు కట్టబెట్టుకున్నాయని తెలిపారు. దుర్మార్గ ప్రభుత్వం వస్తే భవిష్యత్ ఉండదన్నారు.

# ఉన్నత స్థాయి అధికారులతో గామాన్ వంతెన పరిశీలన

## బేరింగ్ మరమ్మతుల వల్ల వైబ్రేషన్స్ గుర్తింపు - ముఖ్య కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 25, ప్రభాతవార్త :** గామన్ బ్రిడ్జిపై మరమ్మతులకు గురైన ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందని రాష్ట్ర రవాణా, రోడ్లు, భవనాలు ముఖ్య కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న తెలిపారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, ఎస్పి పి.జగదీష్, ఆర్అండ్‌బి చీఫ్ ఇంజనీర్ మరియు రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్.శ్రీనివాసరెడ్డి, సబ్‌కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, ఈఈ ఏ.శ్రీకాంత్, ఆర్అండ్‌బి ఈఈ ఎస్బివి రెడ్డి, డిఈ బివివి మధుసూదన్‌రావు, డిఎస్పి కేసిహెచ్ రామారావు, తదితరులు పాల్గొన్నారు. అనం తరం సబ్‌కలెక్టర్ కార్యాలయం లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న మాట్లాడుతూ గామన్ బ్రిడ్జికి చెందిన సాధారణ తనిఖీలో భాగంగా నిర్వహణ సంస్థ 56-57 మధ్య స్పాన్ వద్ద సాంకేతిక పరమైన లోపం గుర్తించడం జరిగిందన్నారు. వాహనాలు వెళు తున్న క్రమంలో వైబ్రేషన్స్ అధిక స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. ఆ నేపథ్యంలో తక్షణ మరమ్మత్తులకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలియజేశారు. కేవలం బేరింగ్‌లు మాత్రమే దెబ్బతినడం జరిగిందని, వంతెన భద్రతకు ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. బేరింగ్ అందుబాటులో ఉంటే నాలుగైదు రోజుల్లో పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఒకవేళ అందుబాటులో లేని ఎడల ఈ వంతెనకు అనుగుణంగా బేరింగ్ తయారు చేయాల్సి ఉంటుందని, అవి కలకత్తాలో వాటిని తమారు చేసే కంపెనీలు ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించడం, ఆ మేరకు ఇంజ నీరింగ్ అధికారుల సూచనల మేరకు తదుపరి కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా ఒక వైపు నుంచే రాను పోను వాహనాలను అనుమతించ నున్నట్లు తెలిపారు. సాధ్యమైనంత తొందరగా మర మ్మత్తులు పూర్తి చేసి యదావిధిగా ట్రాఫిక్ రెండూ వైపులా అనుమతించనున్నట్లు మాధవీ లత పేర్కొన్నారు. వాహనదారులు అధికా రులకి, పోలీసులకు సహకారం అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ మాధవీలత, ఎస్పి పి.జగదీష్, ఆర్డీసి ఎండి ఎల్ శ్రీనివాసరెడ్డి, తదితరులు గామన్ బ్రిడ్జిపై చెయ్యాల్సిన పనులు ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగిందని అన్నారు, తదుపరి ట్రాఫిక్ మళ్లింపు చర్యలుపై పోలీసు, రహదారుల, టోల్‌గేట్ అధికారులతో సమీక్షించారు.

# తుంబురుతీర్థం మార్గంలో భక్తుడు మృతి

**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** తుంబురు తీర్థ ముక్కోటి వేడుకల్లో పాల్గొని స్నానాలాచరించి తిరిగి వస్తుండగా ఓ భక్తుడు గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోయాడు. తమిళనాడు కాంచీపురం శ్రీనివాసనగర్‌కు చెందిన రామకృష్ణన్ దక్షిణామూర్తి(47) కుటుంబంతో తిరుమలకు వచ్చాడు. సోమవారం ఉదయం తుంబురుతీర్థం వెళ్ళి తిరిగి వస్తుండగా ఉన్నఫళంగా గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోయాడు. మృతదేహాన్ని అశ్వనీకి తరలించారు. తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు.

# అంగరంగవైభవంగా గిరిప్రదక్షిణ



**ఇంద్రకీలాద్రి, మార్చి 25, ప్రభాత'వార్త' :** ప్రతి మాసంలోను పౌర్ణమి సందర్భంగా నిర్వహించే గిరప్రదక్షిణను సోమవారం పాల్గుణమాసం పౌర్ణమి సందర్భంగా నిర్వహించారు. శ్రీ కామధేనుమాత వద్ద కొబ్బరికాయలు కొట్టి వేదోక్తంగా ఈ గిరప్రదక్షణను ప్రారంభించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీ అమ్మవారి పాత గాలిగోపురం వద్ద వున్న శ్రీ కామధేను అమ్మవారి వద్దనుండి ఉదయం 5.55గంటలకు ప్రారంభించిన ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. భక్తుల కోలాట ప్రదర్శనలు, జయ జయ నాదాలతో భక్తులను అనుగ్రహిస్తూ ప్రచారరథంలో కొలువైవున్న శ్రీ స్వామి అమ్మవార్లకు దారిపొడవునా స్థానికులు మంగళహారతులర్పించి, టెంకాయలు సమర్పించుకుని మొక్కులు మ్రొక్కుకున్నారు. కర్పూర నీరాజనాలు సమర్పించారు. గిరిప్రదక్షిణ మార్గమంతా జయ దుర్గా, జయజయ దుర్గా అంటూ దుర్గమ్మను కీర్తిస్తూ భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షణను పూర్తిగావించారు.

**- దుర్గమ్మఆలయంలో భక్తుల రద్దీ:** దుర్గమ్మను దర్శించుకోటానికి సోమవారం మాఘమాస పౌర్ణమి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆలయంలో నిత్యఅర్చనలైన శాంతికళ్యాణం, శ్రీచక్రనవణార్చన, ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, చండీహోమం, తదితర సేవలను నిర్వహించగా భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అహోబిలంలో రథోత్సవం రమణీయం

## ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తున్న స్వామి అమ్మవార్లు



**ఆళ్లగడ్డ, మార్చి 25, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన దిగువ అహోబిలంలో సోమవారం రథోత్సవం రమణీయంగా జరిగింది. ఉదయాన్నే ఉత్సవ మూర్తులు శ్రీప్రహ్లాద వరదస్వామి శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించి రథంలో ఆశీనులను చేశారు. వేలాది మంది భక్తులు తిలకిస్తుండగా శ్రీఅహోబిలం మఠం 46వ పీఠాధిపతి శ్రీవన్ శఠగోప రంగనాథయతీంద్ర మహాదేశికన్ పూజలు నిర్వహించారు. ఈరథోత్సవ కార్యక్రమం రాష్ట్ర జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, శ్రీరామతీర్థం పుట్టాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, నాయకులు గంగుల సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ గజ్జెల రాఘవేంద్రారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి తదితరులు రథంలాగి ప్రారంభించారు. అహోబిలం ఆలయ మాఢవీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు మాట్లాడుతూ కళ్యాణం రోజు స్వామి అమ్మవార్లను నేరుగా దర్శించుకోలేని భక్తులకు దర్శనం ఇచ్చేందుకు రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రథోత్సవం వెంటన భక్తులు భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు చేస్తున్న తీరు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. జిపిఎ సంపత్, ఓఎస్‌డి శివప్రసాద్, కమ్యూనికేషన్ ఆఫీసరు సేతురామన్‌ల అధ్వర్యంలో రథోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అలాగే ఎగువ అహోబిలంలో ద్వాదశ అరాధనం, పుష్పయాగం, రాత్రి గరుడోత్సవం, ధ్వజా వరోహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

# ధర్మవరం రాజకీయం హాట్.. హాట్..

## - ధర్మవరం బిజెపి అభ్యర్థిగా సత్యకుమార్
## - మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఢిల్లీలో మకాం
## - టికెట్‌ను అడ్డుకుంటున్న పరిటాల శ్రీరామ్ వర్గం



శ్రీరామ్

**అనంతపురం, మార్చి 25 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం శాసనసభ స్థానానికి రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌కు దక్కే అవకాశం కనిపిస్తోంది. తాజాగా సత్యకుమార్ పేరు అనూహ్యంగా ధర్మ వరం స్థానానికి తెరపైకి రావడం చర్చనీయాం శంగా మారింది. ధర్మవరం అర్బన్ స్థానానికి మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, టిడిపి యువనాయకుడు పరిటాల శ్రీరామ్ నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడ్డారు. బల ప్రదర్శనలకు కూడా దిగారు. కొన్ని సందర్భాల్లో ఇరు వర్గాలు గొడవ పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. టికెట్ కోసం వీరిద్దరు ప్రతిష్టకు పోయి తీవ్రంగా ప్రయత్నించారు. గోనుగుంట్ల సూర్యనారాయణకు టికెట్ ఇస్తే ఓడిస్తామని అవసరమైతే ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో దిగుతామని పరిటాల శ్రీరామ్ వివిధ రూపాల్లో టిడిపి అధిష్టాన వర్గంపైన పరోక్షంగా బిజెపి అధిష్టాన వర్గంపైన ఒత్తిళ్ల తీసుకొచ్చినట్లు తెలియవచ్చింది. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ద్వారా, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిపై కూడా ఒత్తిడి చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జనసేన తరుపున చిలకం మధుసూధన్‌రెడ్డిని కూడా తనకు టికెట్ కావాలని ఒత్తిడి తీసుకొచ్చారు. ఈ విధంగా అన్ని కోణాల్లో పరిస్థితులు పరిశీలించిన తర్వాత బిజెపి తరుపున సత్యకుమార్ పేరును తెరపైకి తీసుకొచ్చినట్లు తెలియవచ్చింది. ఒకానొక సమయంలో సత్యకుమార్ గుంతకల్లుశాసనసభ స్థానానికి కూడా కోరుతున్నప్పటికీ ధర్మవరం శాసనసభ టికెట్‌ను ఖరారు చేసినట్లు, త్వరలో అధికారికంగా ప్రకటిస్తారని బిజెపి వర్గాలు చెబుతున్నాయి. అయితే మాజీ ఎమ్మెల్యేగోనుగుంట్ల సూర్యనారాయణ మద్దతు దారులు ఈ అనూహ్య పరిణామంపై భగ్గుమంటున్నారు. ఇన్నాళ్లు.. గోఓనుకుంట్ల సూర్యనారాయణకే టికెట్ వస్తుందని అంగబలం, ఆర్థిక బలం మెండుగా ఉన్న గోనుగుంట్ల సూర్యనారాయణ, ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీ అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని గట్టిగా ఢీ కొంటాడని చెబుతున్నారు. గోనుగుంట్ల సూర్యనారాయణకే టికెట్ ఇవ్వాలని ఆయన మద్దతు దారులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఢిల్లీలో మకాం వేసి టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలియవచ్చింది. గోనుగుంట్ల సూర్యనారాయణ మద్దతు దారులు మాత్రం టికెట్ తమకే వస్తుందని బలంగా చెబుతున్నారు.

**రాయలసీమలో నాలుగు ఎమ్మెల్యే స్థానాలు బిజెపికి :** రాయలసీమలో ధర్మవరం, బద్వేల్, జమ్మల మడుగు, ఆధోని శాసనసభ స్థానాలు టిడిపి, బిజెపి పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించడం అధికారికంగా ఒకే అయిందని సమాచారం. ధర్మవరం స్థానానికి సత్యకుమార్, జమ్మల మడుగు శాసనసభ స్థానానికి దేవగుడి ఆదినారాయణరెడ్డి, ఆధోని శాసనసభ స్థానానికి పార్థడెంటల్ అధినేత పార్థసారధి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. బద్వేల్ శాసన సభ స్థానానికి గట్టి అభ్యర్థి కోసం బిజెపి అన్వేషిస్తోంది. రెండు దశాబ్దాలుగా బేద్వేల్ ఎస్సీ నియోజవర్గంలో కాంగ్రెస్, వైసీపీ అభ్యర్థులే వరుసగా గెలుస్తూ వచ్చారు. ఇప్పుడు ఆ స్థానాన్ని పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీ బిజెపికి కేటాయించడం చర్చనీయాంశమైంది.

# హోలీలో విషాదం.. యువకుల మధ్య ఘర్షణ

## కత్తులతో దాడి

### ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** హోలీ వేడుకలో విషాదం చోటు చేసుకుంది. చిన్న విషయానికి ఘర్షణకు దిగిన యువకులు ఒకరిపై మరొకరు కత్తులతో దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో ఓ యువకుడు మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించి ఎటపాక ఎస్సై పార్థసారధి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ... భద్రాచలం పట్టణ శివారు ప్రాంతమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం వెంకటరెడ్డిపేటలో హోలీ రోజున విషాదం చోటు చేసుకుంది. వెంకటరెడ్డిపేటలో జరుగుతున్న శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి భద్రాచలం పట్టణానికి చెందిన ఆరుగురు యువకులు వెళ్ళారు. అక్కడ అందిస్తున్న ఉచిత అన్నప్రసాదాన్ని ప్లేట్‌లో పెట్టుకుని సమీపంలోని జామాయిల్ చెట్ల తోటలో ఆ యువకులు వెళ్ళారు. భోజనం చేస్తుండగా వెంకటరెడ్డిపేటకు చెందిన అజ్మీరా సాయికుమార్ అనే వ్యక్తి మలవిసర్జన నిమిత్తం ఆ ప్రదేశానికి వచ్చాడు. అన్నం తింటున్న దగ్గర మలవిసర్జనకు రావడం ఏంటని భోజనం చేస్తున్న యువకులు ప్రశ్నించి గొడవకు దిగడంతో సాయికుమార్ సమీపంలోని తన స్నేహితులను తీసుకుని వచ్చి వాగ్విదానికి దిగినట్లు తెలిసింది. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం తీవ్రమై కొట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు.

# న్యాయమూర్తి మణికంఠకు తెలంగాణ న్యాయమూర్తుల సంఘం నివాళులు



**హైదరాబాద్, మార్చి 25,ప్రభాత వార్త:** రెండురోజుల క్రితం అకాల మరణం పొందిన హైదరాబాద్ మెట్రోపాలిటన్ కోర్టు ఎక్సైజ్ మెజిస్ట్రేట్ ఏ.మణికంఠకు తెలంగాణ న్యాయమూర్తుల సోమవారం నివాళ్లు అర్పించింది. ఈ సందర్భంగా బాగ్‌అంబర్ పేట్ లోని మణికంఠ నివాసాన్ని సందర్శించిన పలువురు న్యాయమూర్తులు, సంఘం ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అతిపిన్న వయస్సులో న్యాయ మూర్తిగా ఎన్నిక కాబడి మంచి భవిష్యత్ కలిగిన న్యాయమూర్తి మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమన్నారు. ఈసందర్భంగా మనికంఠ తల్లిదండ్రులను పరామర్శించి న్యాయమూర్తుల సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తుల సంఘం అధ్యక్షులు కె.ప్రభాకర్‌రావు, మాజీ అధ్యక్షులు జస్టిస్ సంతోష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జీవన్‌కుమార్, సహాయ కార్యదర్శి కె.దశరథ రామయ్య,సభ్యులు మండా వెంకటేశ్వర్‌రావు, ఎం.రాజు, సంపత్, ఫరాన్‌కౌసర్ జోనైల్ జస్టిస్ న్యాయస్థానం న్యాయమూర్తి రాధిక, ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్‌యులో వామపక్ష విద్యార్థి సంఘ అభ్యర్థుల విజయం

## ఈ విజయం మనువాదులకు చెంపపెట్టు

### గెలిపించిన విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ ధన్యవాదాలు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలోని జవహార్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాల యంలో జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికల్లో వామపక్ష విద్యార్థి సంఘం విద్యార్థులు విజయం సాధించారు. జేఎన్‌యూలో మతోన్మాద ఏబీవీపీని ప్రధాన పోస్టులో ఓడించి క్లీన్‌స్వీప్ చేసిన వామపక్ష విద్యార్థి సంఘాలకు, జేఎన్‌యూ విద్యార్థి లోకానికి భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ), అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీలు నద్యవాదాలు తెలిపాయి. దేశంలో కార్పొరేట్ వర్గాలకు మేలు చేసేలా అమెరికా, ప్రపంచ బ్యాంకు విధానాలు మన దేశ విద్యారంగంలో అమలు పరిచే కుట్రలో భాగంగా నూతన విద్యా విధానం-2020 తీసుకొచ్చి విద్యారంగంలో ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేయాలని చూస్తోందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ మండి పడ్డారు. దేశంలోని ప్రభుత్వ యూనివర్సిటీలను ఒకే గొడుకు కిందకు తీసుకురావాలనే ఉద్దేశంతో సీయూఈటీని తీసుకువచ్చారని.. పరీక్షలు నిర్వహణ కోసం ఎన్‌టీఏను ఏర్పాటు చేసి ఫీజులు దండుకుం టున్నారని విమర్శించారు. యూనివర్సిటీల స్వయంప్రతిపత్తిని నాశనం చేస్తూ కావాలనే నిధులను కేటాయించకుండా ఫీజులను భారీగా పెంచి.. క్రిందవర్గాల నుంచి ఉన్నత చదువులకు వస్తున్న పేదలను యూనివర్సిటీ చదువులకు దూరం చేస్తోందని విమర్శించారు. జేఎన్‌యూలో మతోన్మాదులను ఎలాగైనా గెలిపించాలని ఈ సారి ఏబీవీపీతో పాటు యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కూడా ఏబీవీపీకి అనుకూలంగా పనిచేసిందని మండిపడ్డారు.

# చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వనపర్తి నేతలు

**.హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గం బిఆర్ఎస్, బిజెపి,బిఎస్‌పి నుంచి పలువురు నేతలు భారీ ఎత్తున కాంగ్రెస్‌లో సోమవారంచేరారు. మాజీ మంత్రి ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి వారిని పార్టీలోకి సాదరంగాఆహ్వానించారు. గాంధీభవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రేవల్లి మండలం చెన్నారం గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటిసి రాజేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసి ఒల్లమ్మ,శాంతన్న తదితరులు వారి వందలాదికార్యకర్తలతో చేరినారు. వారికి పార్టీ కండువా కప్పి చిన్నారెడ్డి సత్కరించారు.

26-3pg7exHMNWJQE.qxd:26-3pg7exHMNWJQE.qxd 01/01/01 7:22 AM Page 1





వేదాంత సభల్లో యజ్ఞం నిర్వహిస్తున్న సామల రంగారెడ్డి

# హైదరాబాద్‌లో ఘనంగా సనాతన వేదాంత జ్ఞానసభలు ప్రారంభం

**హైదరాబాద్(సరూర్‌నగర్), మార్చి 25, ప్రభాతవార్త:** హైదరాబాద్ శివార్లలోని బాలా పూర్‌లో సోమవారం 98వ శ్రీసనాతన వేదాంత జ్ఞానసభలు ఘనంగా ప్రారంభమ య్యాయి. తెలంగాణ ఆవిర్భావం తర్వాత మొట్టమొదటి సారిగా హైదరాబాద్ ప్రాంతం లో సభలు జరుగుతుండడం విశేషం. బాలాపూర్ ఆర్‌సిఐ రోడ్డులోని ఎస్‌పిఆర్ కన్వెన్షన్ (శ్రీలక్ష్మీ కన్వెన్షన్ యూనిట్) యాజమాన్యం సహకారంతో హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహా సభ, శ్రీ మళయాళ స్వాముల భక్త బృందముల సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక ఈ వేదాంత జ్ఞానసభలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి పలువురు పీఠాధిపతులు, మఠాధిపతులు హాజరయ్యారు. సోమవారం ఉదయం సుప్రభాతం, గణపతి పూజతో జ్ఞానసభలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఏర్పేడు శ్రీవ్యాసాశ్రమ వ్యాసపీఠాధిపతి పరిపూర్ణానందగిరిస్వామి ప్రణవ పతాకావిష్కరణ, కాశెట్టి వీరమణి, పాండుగుప్త అఖండజ్యోతి ప్రజ్వలన, సామల వినోద, రంగారెడ్డి యజ్ఞేశ్వర ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం గంగాపురం మళ యాళస్వామి లక్ష్మీనారాయణాశ్రమం పీఠాధిపతి పరమాత్మానందగిరిస్వామి వారు భక్తులనుద్దేశించి అనుగ్రహభాషణం చేశారు. మధ్యాహ్నం శివపార్వతుల కళ్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. అదేవిధంగా దేవీఉపాసకులు మురుకుంట రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో నవగ్రహ యజ్ఞాలు జరిపారు. మొదటిరోజు వేదాంత సభలకు హాజరైన మాజీ డిజిపి కె.అరవింద్‌రావును హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు సరాబు లక్ష్మణ్‌గుప్తా, కన్వీనర్ కాశెట్టి పాండుగుప్త, మీడియా కన్వీనర్ కె.వెంకటేశ్ మేరులు సన్మానించారు.

# ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాబుమోహన్‌ను నియమించిన కెఏ పాల్

**హైదరాబాద్ (సంజీవరెడ్డి నగర్), మార్చి 25, ప్రభాతవార్త:** ప్రజాశాంతి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ మంత్రి, సినీ నటుటు బాబుమోహన్‌ను ప్రజా శాంతి పార్టీ అధినేత కే.ఏ.పాల్ నియమించారు. హైదరాబాద్ అమీర్‌పేటలోని ప్రజా శాంతి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోర్కె మేరకు తెలంగాణలోని మొత్తం 17 స్థానాలలో అభ్యర్థులను నిలబెడుతున్నామని తెలిపారు.

ప్రజా శాంతి పార్టీ తరుపున తొలి అభ్యర్థిగా వరంగల్ స్థానానికి బాబుమోహన్‌ను ఇప్పటికే ప్రకటించామన్నారు. ప్రజా శాంతి పార్టీలో బాబుమోహన్ చేరిన తరువాత అనేక మంది పార్టీలో చేరేందుకు వస్తున్నారన్నారు. తెలంగాణలో బిజెపి ఓటు బా ్యంక్ లేదని, అందుకే కాంగ్రెస్‌లో నలుగురు ఏక్ నాథ్ షిండేలను తయారు చేసిందని కె.ఏ.పాల్ ఎద్దేవ చేశారు. వీరిలో రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నారని, మరో నేత కూడా షిండే అయ్యే అవకాశం ఉందని తెలిపారు. వంద యేండ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ మంచినీరు కూడా ఇవ్వలేదన్నారు. అదే విధంగా విద్యుత్ కోతలు కూడా మొదలైయ్యాయని తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు.

# కూకట్‌పల్లి వన్‌సిటీ గేటెడ్ కమ్యూనిటీలో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి హోలీ సంబరం

**హైదరాబాద్, మార్చి 25,ప్రభాతవార్త:** మ ల్కా జిగిరి పార్ల మెంట్ పరిధిలోని కూకట్‌పల్లి వన్ సిటి గేటెడ్ కమ్యూనిటీలో హోలి సంబరాల్లో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి పట్నం సునీతా మహేం దర్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లా డుతూ లోక్‌సభ ఎన్నికలు దేశానికి ఎంతో ముఖ్య మైనదని ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. దేశానికి రాహుల్‌గాందీ



ని ప్రధానమంత్రిని చేయాలని ఆమె కోరారు. పండగలు ప్రజల మధ్య ఐక్యతను పెంచుతాయని మన సంస్కృతి వికాసానికి దోహదం చేస్తాయని ఆమె అన్నారు.స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు కాలనీవాసులు అందరు కలిసి హోళీ పండుగ చేసుకున్నారు.

# అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు

## వరుస ప్రమాదాలపై మంత్రి కొండా సురేఖ ఆందోళన

## క్విక్‌రెస్పాన్స్ టీమ్‌లను అప్రమత్తం చేయాలని ఆదేశం

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** తెలంగాణ అడవుల్లో వరుసగా జరుగుతున్న అగ్ని ప్రమాదాలపై అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆందోళన వ్యక్తం చేశారు. వేసవి మొదలైనప్పటి నుంచి వరుజగా జరుగుతున్న ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖను ఆదేశించారు. ఈ మధ్యకాలంలో అమ్రాబాద్, కవ్వాల్, తాడ్వాయి, ఇల్లందు తదితర ప్రాంతాలలో అటవీ ప్రమాదాలు జరుగుతున్నట్లు సమాచారం వచ్చిందని తెలిపారు. ఈ అటవీ ప్రమాదాల వల్ల వన్య ప్రాణులతో పాటు విలువైన అటవీ సంపదకు ఎక్కువగా నష్టం జరిగే అవకాశం ఉన్నందున అటవీ శాఖతో పాటు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్ని ప్రమాదాల కారణంగా పర్యావరణంలో సమతుల్యత దెబ్బతిని విపత్తుల బారిన పడుతున్నామనీ, అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. అటవీ ప్రాంతాల గుండా ప్రయాణం చేసే వారు సైతం అప్రమత్తంగా ఉండాలనీ, వేసవిలో అడవుల్లో వంట చేయడం, సిగరెట్, బీడీ పీక లాంటివి పడేయడం చేయవద్దని కోరారు. మానవ నిర్లక్ష్యం వల్లే అటవీ అగ్ని ప్రమాదాలు ఎక్కువ సంఖ్యలో జరుగుతున్నందున తగిన జాగ్గత్తలతో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అలాగే, అటవీ శాఖ వద్ద ఉన్న అగ్ని ప్రమాద నివారణ యంత్రాలపై మంత్రి అధికారులతో ఈ సందర్భంగా ఆరా తీశారు. ప్రస్తుతం అటవీ అగ్ని ప్రమాదాల నివారణ కోసం ఉన్నటువంటి ఎక్విప్‌మెంట్ ఎలా ఉంది ? వీలైనంతగా ప్రమాదాలను అరికట్టడానికి మరింతగా ఏం చేయాలన్న ప్రతిపాదనలపై మంత్రి ఫోన్ ద్వారా అధికారులతో చర్చించారు. కాగా, పీసీసీఎఫ్ డోబ్రియాల్‌తో మాట్లాడిన మంత్రి కొండా సురేఖ అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలనీ, అగ్ని ప్రమాదాల రిపోర్టు అందగానే క్విక్ రెస్పాన్స్ టీంలను అప్రమత్తం చేసి వీలైనంత త్వరగా ప్రమాద ప్రాంతాలకు చేరి అగ్గిని నివారించే చర్యలు తీసుకోవాలనీ, ఇందుకోసం స్థానికుల సహకారం కూడా తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ పీసీసీఎఫ్ డోబ్రియాల్‌కు సూచించారు.

# తెలుగు నాటకరంగ అభ్యున్నతే రసరంజని ధ్యేయం

## సంస్థ అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి



జ్యోతి వెలిగించి నాటకోత్సవాలను ప్రారంభిస్తున్న రమణాచారి, హరికృష్ణ, దీపికారెడ్డి, కృష్ణయ్య, కామేశ్వరరావు తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మార్చి 25, ప్రభాతవార్త :** రసరంజని నాటక సంస్థ తెలుగు నాటకరంగ అభ్యున్నతే ధ్యేయంగా ఆవిర్భవించి రంగస్థలాన్ని పదిలపరిచి ప్రోత్సహిస్తూ రాబోయేతరాలకు అందించాలన్న లక్ష్యంతో మూలాధారమైన రంగస్థల ప్రముఖులు గరిమెళ్ల రామమూర్తి, ఆచార్య మొదలి నాగభూషణశర్మ, జె.వి.సోమయాజులు, చాట్ల శ్రీరాములు, దుగ్గిరాల సోమేశ్వరరావు తదితర మహోన్నతులచే 1993 మార్చి 8న ప్రారంభించి గత మూడుదశాబ్దాలుగా నాటకరంగ అభ్యున్నతికి కృషిచేయడానికి పునాది కిమ్స్ అధినేత, కళా సాహిత్యాభిమాని బొల్లినేని కృష్ణయ్య అని రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు, రసరంజని అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి అన్నారు. రసరంజని 31వ వార్షికోత్సవం, ప్రపంచ రంగస్థల దినోత్సవాలను పురస్కరించుకొని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో నేటినుండి 3రోజులపాటు ప్రతీరోజూ 6.30గంటలకు ప్రారంభమయ్యే రసరంజని నాటకోత్సవాలను రమణాచారి విశిష్ట అతిథులు బొల్లినేటి కృష్ణయ్య, డా. మామిడి హరికృష్ణ, దీపికారెడ్డి, ఎం.కామేశ్వరరావు, మోహన్‌సేనాపతి, నటరాజ్‌లతో జ్యోతిప్రకాసనంచేసి లాంఛనంగా ప్రారంభించారు. బొల్లినేని కృష్ణయ్య భారతదేశంలో వేళ్లానుకొని అద్భుతంగా విరాజిల్లుతున్న కళారంగానికి ప్రభుత్వాలపరంగా అందాల్సిన సహాయసహకారాలు విదేశాల్లో లభిస్తున్నట్లు లేకపోవడంతో గొప్పగా రాణించడలేకపోతున్నామని ఆవేదన వ్యక్తపరి చారు. ఈ సంవత్సరం ప్రపంచ రంగస్థల థీమ్ థియేటర్ అండ్ కల్చర్ ఆఫ్ పీస్ అని తెలిపిన మామిడిహరికృష్ణ తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత కళలకు ఇతోధికంగా ప్రోత్సాహకం అందిస్తుందని, ఇకముందు కూడా కొనసాగుతుందన్నారు.

ముట్నూరి కామేశ్వరరావు కార్యదర్శి నివేదికను సమర్పించిన అనంతరం అభ్యుదయ నటసమాఖ్య హైదరాబాద్ ఆధ్వర్యంలో తులసి బాలకృష్ణ రచన దర్శకత్వంలో రూపొందిన మితిమీరిన అహంకారం, కోసం, దురుసుదనం, కట్టుబాట్లు ఎంతటివారి జీవితంలోనైనా దారుణ పనిణామాలకు దారితీస్తాయనే హెచ్చరికని సమాజానికి సందేశంగా అందిస్తూ అపరాధ పరిశోధక నాటకం నివురు అద్భుతంగా ప్రదర్శింపబడి ప్రశంసలందుకుంది.

# హిందువులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (బోడుప్పల్), మార్చి 25, ప్రభాతవార్త :** అమాయకులైన హిందువులపై అకారణంగా దాడులు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి హెచ్చరించారు. మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల మేకల మండి వద్ద మసీదు సమీపంలో నివసించే వారిపై ఓ వర్గం వారు దాడి చేశారనే విషయం తెలుసుకున్న కిషన్ రెడ్డి సోమవారం సాయంత్రం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. బాధితులను పరామర్శించి సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారణంగా దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు బాధితులకు రక్షణ కల్పించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతకుముందు బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి బాధితులను పరామర్శించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్, స్థానిక బిజెపి నాయకులు ఏర్పుల మహేష్, మిరుపటి జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు కేంద్రంపై ఒత్తిడి పెంచుతాం

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల అనంతరం కొత్తగా ఏర్పడే ఇండియా కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ కలను సాకారం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామి ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణ ఎన్నికల నినాదంగా మాత్రమే ఉపయోగించుకొని బిజెపి నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం లబ్దిపొందుతుందని ఆరోపించారు. సోమవారం ఏఐసిసి సెక్రటరీ,మాజీ సంపత్‌కుమార్,టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రటరీ చారకొండ వెంకటేష్ లతో ముఖ్యమంత్రి సుమారు గంటపాటు సమావేశమైనారు.తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం కోసం కృషిచేస్తానని తెలిపారు. కేంద్రపరిధిలో ఎస్సీ వర్గీకరణ ఉన్నం దున కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకిరాగానే నిబద్ధతతో ముందు గా వర్గీకరణ చేసేలా ఒత్తిడి పెంచుతామని ఆయన హామి ఇచ్చారు. మాదిగల అభి వృద్ధి సంక్షేమం వారి ఉజ్వలభవిష్యత్ నా బాధ్యత ఆయన హామి ఇచ్చారు.

# సంక్షేమ గురుకులాల్లో పోస్టుల భర్తీకి కమిటీ

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో బ్యాక్‌లాగ్‌లు లేకుండా పోస్టుల భర్తీకి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకోసం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో ఒక కమిటీని వేసేందుకు నిర్ణయం తీసుకుంది. ట్రిప్ చేపట్టిన బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకుల పోస్టుల భర్తీలోని సమస్యలపై ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. కాగా గురుకుల పోస్టులను ట్రిబ్ ఇటీవల భర్తీ చేయగా, డిసెండింగ్ ఆర్డర్‌లో నియామకాలు చేపట్ట లేదు.

# ఏప్రిల్ 3 నుంచి ఎస్‌ఎస్‌సి మూల్యాంకనం

## 19 కేంద్రాల్లో కొనసాగనున్న స్పాట్ వాల్యుయేషన్

## ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలు

**హైదరాబాద్, మార్చి 25,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 18 నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షలు ఈ నెల 30 వరకు కొనసాగనున్నాయి. ఏప్రల్ 1, 2 తేదిల్లో ఓఎస్‌ఎస్‌సీ, ఒకేషనల్ పరీక్షలు జరగనున్నాయి. మొత్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలు ఈ నెల 18 నుంచి ప్రారంభం కాగా.. ఏప్రిల్ 2తో ముగియనున్నాయి. దీంతో ఏప్రిల్ 3 నుంచి ఎస్ఎస్‌సీ జవాబుపత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు చేసుకోవాలని ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ జిల్లా విద్యాశాఖాధికారులను ఆదేశించారు. ఎస్ఎస్‌సీ పరీక్షలు ముగిసిన అనంతరం ఏప్రిల్ 3 నుంచి 11 వరకు స్పాట్ వాల్యుయేషన్‌ను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 11 జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 19 కేంద్రాల్లో మూల్యాంకన ప్రక్రియను కొనసాగించనున్నారు. ఇప్పటికే నాలుగు పరీక్షలు ముగిశాయి. రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థుల కోసం 2676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలకు 5,08,385 మంది ఫీజు చెల్లించగా.. వారిలో 2,57,952 మంది బాలురు .. 2,50,433 మంది బాలికలు ఉన్నారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు.

# మనస్తాపంతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25 :** ఇటీవల జరిగిన ఇంటర్ పరీక్షలకు అనారోగ్య కారణాలతో హాజరుకాకపోయిన నేపథ్యంలో మనస్థాపానికి గురైన విద్యార్థి ఒకరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.... మణుగూరు మండల పరిధిలోని సమితి సింగారం గ్రామానికి చెందిన యాప శ్రావన్‌కుమార్(16) ఇంటర్ పరీక్షల్లో గైర్హాజరు కారణంగా మనస్థాపంతో ఇంట్లో తల్లి లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మండలంలోని సమితి సింగారం పంచాయతీ పరిధిలోని డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద నివాసం ఉంటున్న యాప శ్రావన్‌కుమార్(16) ఇటీవల ఇంటర్ విద్య పూర్తి చేశారు. సోమవారం తన గదిలోకి వెళ్లి సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు మణుగూరు ఎస్సై ప్రసాద్ తెలిపారు.

# గంజాయి అమ్ముతున్న ఏడుగురు అరెస్ట్

## 825 గ్రాముల సరకు స్వాధీనం

## 5 మోటర్‌సైకిల్స్, 7 మొబైల్‌ఫోన్లు కూడా..

**రాయపోల్, మార్చి 25, ప్రభాత వార్త:** గంజాయి అమ్ముతున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. తొగుట సిఐ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. రాయపోల్ గ్రామ శివారులోని అనాజీపూర్, కొత్తపల్లి ఎక్స్ రోడ్డ వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా రాయపోల్ మండలం ఆనాజీపూర్ గ్రామానికి చెందిన బ్యాగరి స్వామి,కోనేరు మహేష్‌బాబు,అరేపల్లి గ్రామానికి చెందిన గొల్ల రాజు,బాకి రాజు,గజ్వేల్ మండల బూరుగుపల్లికి చెందిన పంజాల అనిల్,దేవుని కృష్ణమూర్తి, అహ్మదిపూర్ గ్రామానికి చెందిన క్యామిద్రి వంశీ లు మోటార్ సైకిల్‌పై అనుమానాస్పదంగా తిరుగు తుండగా పోలీసులను చూసి పారిపోవుటకు ప్రయత్నం చేయగా వారిని పట్టుకొని విచరించగా వారి 825 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని వారిని విచారించగా బ్యాగరి స్వామి తన స్నేహితులతో కలిసి భద్రాచలం కంది గూడెంకు వెళ్లి అక్కడ ఒక కిలో గంజాయి తీసుకొని వచ్చి పై ఆరుగురు నిందితులకు అందరూ కలిసి కొంత సేవించి మిగిలిన గంజాయి అమ్మి డబ్బులు సంపాదిస్తామని నిర్ణయించుకొని సమానంగా పంచుకున్నారు.ఒక్కొక్క ప్యాకెట్ 10 గ్రాములు తయారు చేసి 300 రూపాయలకు గజ్వేల్ పరిసార ప్రాంతాల్లో అమ్ముదామని వెళ్లుతుండగా వారిని పట్టుకున్నట్లు తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తొగుట సిఐ లతీఫ్ తెతిపారు



రాయపోల్‌లో నిందితుల వివరాలు తెలుపుతున్న పోలీసులు

# భద్రాద్రి బ్రహ్మోత్సవాలకు సన్నాహం

## ఏప్రిల్ 9 నుంచి 23 దాకా నిర్వహణ

## కల్యాణ తలంబ్రాలు కలిపే ప్రక్రియకు శ్రీకారం



**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 9 నుంచి ఏప్రిల్ 23 వరకు జరగనున్నాయి. ఈ మేరకు అర్చకస్వాములు షెడ్యూల్ ఖరారు చేశారు.ఈ క్రమంలో సోమవారం ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా డోలోత్సవం, వసంతోత్సవం జరిపారు. తొలుత వేకువజామునే పవిత్ర పావన గౌతమి నదీ తీరం నుంచి తీర్థబిందెను తీసుకుని వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవమూర్తులను ఊరేగింపుగా బేడా మండపం వద్దకు తీసుకుని వచ్చారు. ఉత్సవ పెరుమాళ్ళకు అభిషేకం జరిపారు. అంతరాల యంలో మూలమూర్తులకు మహాకుంభప్రోక్షణ చేశారు. మిథిలా ప్రాంగణంలో వైశ్యవ ముత్తైధువులు పసుపుకొమ్ములు దంచారు. 1008 మంది భక్తురాళ్ళచే స్వామి వారి కళ్యాణ తలంబ్రాలు కలిపే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. గుక్కా గులాలు, అత్తరు పన్నీరు, సెంటు, సుగంధ ద్రవ్యాలను తలంబ్రాలపై కలిపారు. స్వామి వారికి అర్చకస్వాములు లాలలు, జోలలు చేశారు. ఆస్థాన హరిదాసులు కీర్తనాలను వేదస్వస్తి పఠించారు. బంగారు కలశాల్లో వసంతాన్ని ఆవాహనం చేసి తొమ్మిది పసుపు ముద్దతు తయారు చేసి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిపై గుక్కా గులాలు చల్లి పెండ్లి కుమారుడిగా తయారుచేసి వసంతాన్ని చల్లారు. అదే వసంతాన్ని భక్తులపై కూడా చల్లారు. ఈ విధంగా స్వామి వారికి వసంతోత్సవం, డోలోత్సవం, అర్చక స్వాములు సాంప్రదాయ బద్ధంగా జరిపారు. తానీషా హాయం నుంచే ప్రభుత్వం ముత్యాల తలంబ్రాలు తెచ్చే సాంప్రదాయాన్ని నిర్వహించడం జరిగింది. అదే సాంప్రదాయాన్ని అనుసరించి గులాబీ రంగును అక్షింతలపై చల్లారు. తొలిరోజు సోమవారం 25 క్వింటాల తలంబ్రాలను కలిపే ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా సాయంకాలం వేళ స్వర్ణలక్ష్మి అమ్మవారికి సామూహిక లక్ష్మీ అష్టోత్తర శతనామార్చన పూజలు జరిగాయి. భద్రాద్రిలో సాంప్రదాయబద్ధంగా జరిగే రామయ్య పెళ్ళికొడుకు తంతులో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా హాజరయ్యారు. ఈ వేడుకను ఆద్యాంతం వీక్షించి భక్తులు పునీతులు అయ్యారు. వసంతోత్సవంలో భక్తులు పాల్గొని తమ ఆనందోత్సహాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, ఆలయ ఏఈవో శ్రావణ్‌కుమార్, ఈఈ రవీందర్, సూపరింటెండెంట్ నిరంజన్, స్థానాచార్యులు స్థలశాయి, ప్రధానార్చకులు రామం, ఉపప్రధానార్చకులు మురళీకృష్ణమాచార్యులు, శ్రీమాన్, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. భద్రాచలం పుణ్యక్షేత్రంలో ఏప్రిల్ 9 నుంచి శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 23 వరకు జరుగుతాయి. ఏప్రిల్ 9న ఉగాది పండుగ సందర్భంగా ఈ వేడుకలకు అంకురారోపణ చేస్తారు. ఏప్రిల్ 13న మండల లేఖనం, 14న గరుఢ ధ్వజపట లేఖనం, 15న ధ్వజారోహనం, 16న ఎదుర్కోలు ఉత్సవం, 17న శ్రీసీతారాముల తిరుకళ్యాణ మహోత్సవం, 18న మహాపట్టాభిషేకం, 19న మహాద ఆశీర్వచనం, 20న తెప్పోత్సవం, 21న ఊంజల్‌సేవ, 22న వసంతోత్సవం, 23న బ్రహ్మోత్సవాల సమాప్తి తదితర వేడుకలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 9 నుంచి ఏప్రిల్ 23 వరకు నిత్యకళ్యాణాలు నిర్వహించరు. అదేవిధంగా దర్బారు సేవలు కూడా జరపరు. ఏప్రిల్ 9 నుంచి మే 1 వరకు పవళింపు సేవలు కూడా ఉండవు. ఏప్రిల్ 17న శ్రీరామ పునర్వసు దీక్ష ప్రారంభమై మే 13న దీక్ష విరమణ చేస్తారు. మే 2న నూతన పర్యంకోత్సవం వేడుక, జరిపి పవళింపు సేవలు పునఃప్రారంభిస్తారు. ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 23 వరకు ప్రతి రోజు స్వామి వారికి తిరువీధి సేవ జరుపుతారు. ఏప్రిల్ 9న ఉగాది శ్రీస్వామి వారికి కల్పవృక్ష వాహన సేవ జరుపుతారు. ఏప్రిల్ 13న సార్వభౌమ వాహన సేవ నిర్వహిస్తారు. ఏప్రిల్ 22న సూర్యప్రభ వాహన సేవ, గజ వాహన సేవ నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఇప్పటికే వివిధ పనులను చేపడుతున్నారు. ఆహ్వాన పత్రికలను పంచిపెడుతున్నారు. ఆలయంలో వివిధ పనులకు సంబంధించి టెండర్ పనులు పూర్తి చేశారు. భక్తులు కళ్యాణాన్ని పట్టాభిషేకాన్ని వీక్షించేందుకు సెక్టార్ల వారీగా టిక్కెట్ల విక్రయం కూడా సోమవారం నుంచి ప్రారంభించారు. ఆన్‌లైన్‌లో వివిధ రకాల టిక్కెట్లను ఉంచారు. వీటిని భక్తులు కొనుగోలు చేసుకోవాల్సింది.

# 10 నెలలుగా మెస్ బిల్లులు పెండింగ్

## హాస్టళ్ల బకాయిలను విడుదల చేయండి

## ఆర్థికమంత్రి భట్టికి ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** 10 నెలలుగా ఎస్సీ,ఎస్టీ,బిసి హాస్టళ్లకు బిల్లులు చెల్లించకపోవడంతో అన్ని స్తంభించిపోయి మూసివేసే దశలో ఉన్నాయని ప్రభుత్వం వెంటనే బడ్జెట్‌ను విడుదల చేసి ఆదుకోవాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిప్యూటీ సిఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్కను కోరారు. ఈమేరకు సోమవారం ప్రజాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పలుఅంశాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గత పదినెలలుగా మెస్‌బిల్లులు చెల్లించకపోవడంతో హాస్టళ్లకు సప్లై చేసే నిత్యావసర వస్తువులు, కూరగాయలు, నూనెలు, పప్పులు, చికెన్, గుడ్లు ఇతర ఆహార వస్తువులను సరఫర చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. అసలే పరీక్షల సమయమని ఇలాంటి సమయంలో ఈపరిస్థితి ఉంటే విద్యార్థుల చదువు, రిజల్ట్స్ పై ఆప్రభావం పడుతుందన్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి బిసి హాస్టళ్లన్నీ అద్దెభనాల్లోనే ఉన్నాయని ఓనర్లకు అద్దె చెల్లించకపోవడంతో భవనాలు ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తున్నారన్నారు. కావున అధికారులతో చర్చించి బిసిహాస్టళ్లకు బడ్జెట్ విడుదల చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని డిప్యూటీసిఎంను కోరగా సానుకూలంగా స్పందించినట్లు కృష్ణయ్య పేర్కొన్నారు.

26-3pg10.qxd:26-3pg10.qxd 01/01/01 6:42 AM Page 1



# బుమ్రా, రోహిత్, హార్దిక్ మధ్య వివాదం

## ముంబయి టీమ్‌లో రోడ్డున పడ్డ విభేదాలు



**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** ముంబాయి టీమ్‌లో విబేధాలు రోడ్డున పడ్డాయి. రెచ్చిపోతున్న పాండ్య, హిట్ మ్యాన్‌పై అరుపులు, బుమ్రాను పక్కన పెట్టడం చూస్తుంటే ముంబాయి జట్టులో విబేధాలు తారాస్థాయికి చేరినట్లు అర్థమవుతోంది. వీరి ముగ్గురు మధ్య అసలు ఏం జరుగుతుందనేది క్రికెట్ అభిమానుల్లో చర్చనీయాంశమైంది. ఐపిఎల్ వేదికగా ముంబాయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా మధ్య విబేధాలు ఒక్కసారిగా బయటపడ్డాయని ప్రచారం జరుగుతోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024, సీజన్ 17లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఇద్దరూ ఒకరిపై ఒకరు ఫైర్ అయినట్లు తెలుస్తోంది. ఫీల్డ్ సెటప్ విషయంలోనూ కెప్టెన్ పాండ్య సూచనలను సైతం బుమ్రా లెక్క చేయలేదన్నట్లుగా వీడియో ఒకటి వైరల్ అవుతోంది. ఇందులో ఇద్దరి మధ్య మాటల యుద్ధం నెలకొంది. ఆ సమయంలో రోహిత్ ఎంటర్ అవ్వగా పాండ్య అక్కడి నుండి దూరంగా వెళ్లిపోయినట్లు ఉంది. మరోవైపు ఫీల్డ్ మార్పులను పట్టించుకోని రోహిత్‌పై కూడా పాండ్య గట్టిగా అరిచినట్లు తెలుస్తోంది. పాండ్య అరుపులు విన్న రోహిత్ శర్మ షాక్ అయ్యాడు. చేసేందేం లేక అక్కడి నుండి ఫీల్డ్ పొజిషన్‌కు వెళ్లాడు. ఈ వీడియో కూడా నెట్టింట్లో వైరల్ అవుతోంది. సాధారణంగా ఇప్పటి వరకూ రోహిత్ శర్మ ఫీల్డర్లపై ఎక్కువగా అరుస్తుంటాడనే టాక్ ఉంది. ఫిల్డింగ్ విషయంలో అలసత్వం వహించిన ఆటగాళ్లను రోహిత్ శర్మ గతంలో మందలించిన సంఘటనలకు సంబంధించిన వీడియోలు ఇప్పటికే వెలుగులోకి వచ్చాయి. ఇక పాండ్య వ్యూహాలపై జట్టులోనే ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబయి, గుజరాత్ చేతిలో స్వల్ప తేడాతో ఓడిపోయింది. ముంబయి మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, డేవాల్డ్ బ్రెవిస్, తిలక్ వర్మ కీలక ఇన్నింగ్స్ ఆడినా ఫలితం లేకుండా పోయింది.

దీంతో హార్దిక్ పాండ్య తీసుకున్న నిర్ణయాలు, వ్యూహాలపై తీవ్ర విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. తొలుత బౌలర్లను వినియోగించుకున్న తీరుపై మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, ఇర్ఫాన్ పఠాన్, కెవిన్ పీటర్సన్ ఒకింత అసహనం కూడా వ్యక్తం చేశారు. బుమ్రా బదులు పాండ్య తొలి ఓవర్ వేయడం సరికాదంటున్నారు. తొలి ఓవర్ స్టార్ పేసర్ బుమ్రా కాకుండా కెప్టెన్ హార్దిక్ పాండ్య వేశాడు. 8 బంతుల్లోనే గుజరాత్ ఓపెనర్లు 19 పరుగులు చేశారు. దీంతో ఇర్ఫాన్ పఠాన్ ట్విట్టర్ వేదికగా బుమ్రా ఎక్కడ అంటూ పెట్టిన పోస్టు వైరల్ అయింది. పాండ్య బ్యాటింగ్ ఆర్డ్ పైనా పఠాన్ విమర్శించారు. రషీద్ ఖాన్ బౌలింగ్‌ను తప్పించుకోవడానికి టీమ్ డేవిడ్‌ను ముందు పంపించాడన్న అర్థం వచ్చేలా వ్యఖ్యలు చేయడం సర్వత్రా ఇప్పుడు హాట్ హాట్ టాపిక్ అయింది. అలాగే రోహిత్ శర్మ బుమ్రాపై పాండ్య ప్రవర్తించిన తీరును మరికొందరు తప్పుపడుతున్నారు. ఏది ఏమైనా వీరి మధ్య జరుగుతున్న యుద్ధం ముంబయి జట్టుపై ఏ మేరకు ప్రభావం పడుతుందనేది ఆసక్తికరంగా మారింది.




## స్విస్ ఓపెన్ సెమీస్‌లో ఇంటిదారి పట్టిన శ్రీకాంత్

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** స్విస్ ఓపెన్ సూపర్ 300 టోర్నీలో ఇండియా స్టార్ షట్లర్ కిడాంబి శ్రీకాంత్ సెమీస్‌లోనే ఇంటిముఖం పట్టాడు. మెన్స్ సింగిల్స్‌లో శ్రీకాంత్ 21-15, 9-21, 18-21తో చైనీస్ తైపీ లిన్ చున్ యి చేతిలో ఓడిపోయాడు. 1 గంటా 5 నిముషాల మ్యాచ్‌లో ఇండియన్ ప్లేయర్‌కు ప్రత్యర్థి నుండి గట్టి పోటీ ఎదురైంది. తొలి గేమ్ ఈజీగా నెగ్గిన శ్రీకాంత్ రెండో గేమ్‌లోనూ 4-1 లీడ్‌లో నిలిచాడు. కానీ లిన్ కొట్టిన క్రాస్ కోర్టు విన్నర్స్ తీయలేక ఇబ్బందులు పడ్డాడు. ఇక డిసైడర్‌లో మళ్లీ రిథమ్ అందుకున్న శ్రీకాంత్ వరుసగా పాయింట్లు నెగ్గాడు. ఓ దశలో ఇద్దరు 16-16తో సమంగా నిలిచారు. కానీ నెట్ వద్ద మెరుగైన డ్రాప్స్ వేసిన ఈ మూడు పాయింట్ల ఆధిక్యంలో నిలవడంతో శ్రీకాంత్ సెమీస్‌తోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది.



## బంగ్లాపై 328 పరుగుల తేడాతో శ్రీలంక విక్టరీ

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టులో శ్రీలంక 328 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఢాకాలోని సిల్‌హెట్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో సోమవారం జరిగిన తొలి టెస్టులో శ్రీలంక ఈ విక్టరీని సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో 511 పరుగులు లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ ఐదో రోజు 49 ఓవర్లలో 182 పరుగులకే ఆలౌటైంది. లంక బౌలర్ కసున్ రజిత రెండో ఇన్నింగ్స్‌లో 56 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీసుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో కూడా రజిత సూపర్‌గా బౌలింగ్ చేశాడు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో అతను 56 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీసుకున్నాడు. దీంతో అతను ఈ మ్యాచ్‌లో 8 వికెట్లు తీశాడు. కాగా బంగ్లాదేశ్‌పై భారీ విజయాన్ని నమోదు చేసిన శ్రీలంక ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ స్టాండింగ్స్‌లో మెరుగుపడింది. నిన్నటి వరకూ ఆ పట్టికలో సున్నా పాయింట్లతో దిగువున ఉన్న శ్రీలంక ఇప్పుడు ఆరవ స్థానంలో బంగ్లాదేశ్‌తో సంయుక్తంగా నిలిచింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించిన శ్రీలంక 12 పాయింట్లు సాధించింది. ప్రస్తుతం దిగువ స్థానంలో దక్షిణాఫ్రికా ఉంది.

## మే 26న టైటిల్ పోరు
### ఐపిఎల్ పూర్తి షెడ్యూల్ విడుదల

**TATA IPL 2024 SCHEDULE**

| MATCH | DATE | DAY | TIME (PM) | VENUE |
|---|---|---|---|---|
| CSK v KKR | 8TH APR | MON | 7:30 | CHENNAI |
| PBKS v SRH | 9TH APR | TUE | 7:30 | MOHALI |
| RR v GT | 10TH APR | WED | 7:30 | JAIPUR |
| MI v RCB | 11TH APR | THU | 7:30 | MUMBAI |
| LSG v DC | 12TH APR | FRI | 7:30 | LUCKNOW |
| PBKS v RR | 13TH APR | SAT | 7:30 | MOHALI |
| KKR v LSG | 14TH APR | SUN | 3:30 | KOLKATA |
| MI v CSK | 14TH APR | SUN | 7:30 | MUMBAI |
| RCB v SRH | 15TH APR | MON | 7:30 | BENGALURU |
| GT v DC | 16TH APR | TUE | 7:30 | AHMEDABAD |
| KKR v RR | 17TH APR | WED | 7:30 | KOLKATA |
| PBKS v MI | 18TH APR | THU | 7:30 | MOHALI |
| LSG v CSK | 19TH APR | FRI | 7:30 | LUCKNOW |
| DC v SRH | 20TH APR | SAT | 7:30 | DELHI |
| KKR v RCB | 21ST APR | SUN | 3:30 | KOLKATA |
| PBKS v GT | 21ST APR | SUN | 7:30 | MOHALI |
| RR v MI | 22ND APR | MON | 7:30 | JAIPUR |
| CSK v LSG | 23RD APR | TUE | 7:30 | CHENNAI |
| DC v GT | 24TH APR | WED | 7:30 | DELHI |
| SRH v RCB | 25TH APR | THU | 7:30 | HYDERABAD |
| KKR v PBKS | 26TH APR | FRI | 7:30 | KOLKATA |

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) 2024, సీజన్ 17 ప్రస్తుతం ఉత్కంఠ భరితంగా సాగుతోంది. ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లు క్రికెట్ అభిమానులను మునివేళ్లపై నిలబెడుతున్నాయి. అన్ని జట్లు మైదానంలో నువ్వా నేనా అన్నట్లు తలపడుతూ అసలైన క్రికెట్ మజాను అందిస్తున్నాయి. ఇటువంటి సమయంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్‌కు సంబంధించి పూర్తి షెడ్యూల్ విడుదలైంది. టోర్నీ ఆరంభానికి ముందు తొలి విడత షెడ్యూల్ విడుదల చేసిన భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) తాజాగా సోమవారం పూర్తి షెడ్యూల్‌ను ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికల నగారా మోగినప్పటికీ ఈసారి మొత్తం 74 మ్యాచ్‌లను భారత్‌లోనే నిర్వహిస్తామని స్పష్టం చేసింది. ఈ నెల 22వ తేదీ నుండి ప్రారంభమైన ఐపిఎల్ 2024, సీజన్ 17 తొలి విడత మ్యాచ్‌లు ఏప్రిల్ 7 వరకూ కొనసాగ నుండగా, ఇవి ముగిసిన మర్నాడే రెండో విడత మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 8వ తేదీన చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు తలపడనున్నాయి. మే 21వ తేదీన క్వాలిఫయర్ 1, మే 22న ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. గత ఏడాది గుజరాత్, చెన్నై జట్టు ఫైనల్ చేరినందున క్వాలిఫయర్, ఫైనల్ మ్యాచ్‌లను అహ్మదాబాద్, చెపాక్‌లో జరపాలని భారత్ క్రికెట్ కంట్రోలు బోర్డు నిర్ణయించింది. ఇందుకు గాను క్వాలిఫయర్, ఎలిమినేటర్ మ్యాచ్‌లను అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదిక కానుందని వివరించింది. ఇక ఫైనల్ ఫైట్‌ను చెన్నైలోని చెపాక్ స్టేడియంలో నిర్వహించనున్నారు. ఈ టైటిల్ పోరు మే నెల 26వ తేదీన జరగనుంది.

## ఐపిఎల్‌లో చెన్నై వేదికగా ధోనీ రిటైర్మెంట్ మ్యాచ్



**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** భారత్ క్రికెట్ ఆల్ టైమ్ గ్రేట్, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) సూపర్ కింగ్ మహేంద్రసింగ్ ధోనీ రిటైర్మెంట్ వేదిక ఖరారైంది. 17వ సీజన్ ఐపిఎల్ ప్లే ఆఫ్ రౌండ్ మ్యాచ్‌ల కార్యక్రమాన్ని సైతం బోర్డు ప్రకటించింది. దీంతో ప్రపంచంలోనే అత్యంత భాగవంతమైన క్రికెట్ లీగ్ ఐపిఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒక్కడైన మహేంద్రసింగ్ ధోనీ రిటైర్మెంట్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌కు పూర్తి రిటైర్మెంట్ ప్రకటించిన ధోనీ, ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు సైతం గుడ్ బై చెప్పాలని నిర్ణయించుకున్నాడు. దీంతో ప్రస్తుత 2024 ఐపిఎల్ 17వ సీజన్‌తో ధోనీ కెరియర్ ముగియనుంది. చెన్నై చెపాక్ స్టేడియం వేదికగా మే 26వ తేదీన జరిగే ఐపిఎల్ సీజన్ ఫైనల్ మ్యాచ్‌తో ధోనీ రిటైర్మెంట్ పరిపూర్ణం కానుంది.

## మార్చిలో రూ.38వేల కోట్ల విదేశీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, మార్చి 25:** భారతీయ ఈక్విటీల్లో విదేశీ ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున పెట్టు బడులు పెడుతున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనుకూల పరిణామాలు, భారత ఆర్థికవృద్ధి బలంగా ఉండడం వంటి అంశాలు వారిని ఆకట్టుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు ఈ నెలలో ఇప్పటి వరకు రూ.38వేల కోట్లకుపైగా నిధులను దేశీయ ఈక్విటీల్లోపెట్టారు. అంతకుముందు జనవరిలో రూ.25,743 కోట్ల భారీ పెట్టుబడుల తర్వాత గత నెల ఫిబ్రవరిలో రూ.1,539 కోట్ల తక్కువ పెట్టు బడులు వచ్చాయి. మార్చిలో మళ్లీ ఎఫ్‌పిఐలు పెట్టు బడులు పెంచడం విశేషం. డిపాజిటరీ గణాంకాల ప్రకారం, ఈ యేడాదిలో ఇప్పటివరకు ఎఫ్‌పిఐలు రూ.13,893 కోట్లు ఈక్విటీల్లోకి, రూ.55,480 కోట్లను డెట్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేశారు. ఫిబ్రవరిలో మార్కెట్ల నుంచి నిధులను ఉపసంహరించుకున్న ఎఫ్‌పిఐలు మార్చిలో తిరిగి కొనుగోళ్లకు సిద్ధమయ్యారు. భారత జిడిపి వృద్ధి, ఆర్‌బిఐ అంచనాలు, వచ్చే ఆర్థిక సంవత్సరం చివర్లో కీలక వడ్డీ రేట్లు 20-50 బేసిస్ పాయింట్ల మేర తగ్గవచ్చనే నిపుణుల అంచనాలతో విదేశీ ఇన్వెస్టర్లు సానుకూలంగా ఉన్నారని మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్ మెంట్ రీసెర్చ్ ఇండియా మేనేజర్ రీసోర్చ్ అసోయే సియేట్ డైరెక్టర్ తెలిపారు.



## టిప్లస్‌ఓ సెటిల్‌మెంట్‌కు తేదీ ఖరారు

**ముంబై, మార్చి 25:** స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్ చేసేవారికి ఇప్పటి వరకు టిప్లస్‌వన్ రోజు అంటే ట్రేడ్ చేసిన మరుసటి రోజున సెటిల్‌మెంట్ జరుగుతోంది. అయితే తాజాగా సెబి నిబంధనలు మారుస్తున్నట్లు ప్రకటించింది. దాంతో టిప్లస్‌ఓతో ట్రేడ్ జరిగిన రోజే షేర్ల సెటిల్‌మెంట్ పూర్తవుతుంది. ప్రస్తుతానికి సెబి ఈ సెటిల్‌మెంట్‌పై నమూనా పరీక్షలను నిర్వహించనుంది. మార్చి 28, 2024 నుంచి బీమా వర్షన్‌ను ఆవిష్కరించ నుంది. టిప్లస్‌ఓ సెటిల్ మెంట్‌ను కేవలం 25 షేర్లు, పరిమిత బ్రోకర్లకు మాత్రమే మొదలుపెట్ట నున్నారు. తద్వారా వ్యవస్థ సామర్థ్యాన్ని పరిశీలించ నున్నారు. అన్ని షేర్లకు ఒకే రోజు సెటిల్‌మెంట్‌కు అమలు చేయడానికి ముందు ఈ 25 షేర్లపై జరిపే



పరీక్షా ఫలితాలను బట్టి సమీక్ష నిర్వహించి నిర్ణయం తీసుకోనున్నారు. మూడు, ఆరు నెలల కాలంపాటు ఈ పరీక్షల ప్రగతిని సెబి పరీక్షించనుంది. అన్ని సజావుగా జరిగితే విస్తృత స్థాయిలో టిప్లస్1 అమల్లోకి వస్తుంది. బీమా వర్షన్ వినియోగదార్లతో పాటు అన్ని వర్గాలతో చర్చించిన అనంతరం పూర్తిస్థాయిలో అమలు తేదీపై సెబి ఒక నిర్ణయానికి రానుంది. టిప్లస్‌ఓ సెటిల్ మెంట్ వల్ల బ్రోకర్ల సొంత నిధులను వాడాల్సిన అవసరం పెద్దగా ఉండకపోవచ్చు. తద్వారా మొత్తం మీ వ్యాపార వ్యయాలు తగ్గుతాయి. ప్రస్తుతం ఎవరైనా క్లయింట్లు షేర్లను విక్రయిస్తే తక్షణం అందుకు సంబంధించిన మొత్తం ట్రేడింగ్ ఖాతాలో పడిపోతోంది. ఆ మొత్తంతో షేర్ల కొనుగోళ్లు చేయడానికి వీలవుతుంది. తక్షణ సెటిల్‌మెంట్ వల్ల మార్కెట్లో ద్రవ్యలభ్యత పెరుగుతుంది. గతంలో 2002 వరకు టిప్లస్5 సెటిల్‌మెంట్ విధానం అమల్లో ఉండేది. దాన్ని ఏప్రిల్ 2002లో టిప్లస్3కి సెబి మార్చింది. ఆ తర్వాత సంవత్సరమే టిప్లస్2కు సవరించింది. 2021లో టిప్లస్1ను దశలవారీగా అమలు చేయడం ప్రారంభించింది. తుది దశను జనవరి 2023కు పూర్తి చేసింది.

## కీ చైన్‌తో పేమెంట్స్.. ఫెడరల్ బ్యాంకు నుంచి ఫ్లాష్ పే




**ముంబై, మార్చి 25:** ప్రైవేట్ రంగానికి చెందిన ఫెడరల్ బ్యాంకు ఫ్లాష్ పే పేరుతో రూపే స్మార్ట్ కీ చైన్‌ను తీసుకొచ్చింది. ఈ స్మార్ట్ కీ చైన్‌తో కాంటాక్ట్ లెస్ చెల్లింపులు చేయొచ్చు. ప్రస్తుతం క్రెడిట్/డెబిట్ కార్డుల్లో ఉన్న ట్యాప్ అండ్ పే ఫీచర్ తరహాలోనే ఇదీ పని చేస్తుంది. అంటే ఈ చిన్న కీ చైన్ మీ వెంట ఉంటే సులువుగా పేమెంట్స్ చేయొచ్చు. రూ.5వేల వరకు పిన్ ఎంటర్ చేయకుండానే కాంట్రాక్ట్ లెస్ పేమెంట్లు చేయొచ్చు. ఆపై మొత్తానికి పిన్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. పిఒఎస్ మెషిన్ల వద్ద ఒక రోజు గరిష్టంగా రూ.లక్ష వరకు చెల్లింపు చేయొచ్చు. ఫ్లాష్ పే రూపే స్మార్ట్ కీ చైన్ ఉంటే బయటకు వెళ్లినప్పుడు క్రెడిట్, డెబిట్ కార్డు పట్టుకెళ్లాల్సిన అవసరం ఉండదని బ్యాంకు పేర్కొంది. ఎన్‌పిసిఐతో కలిసి దీన్ని తీసుకొచ్చినట్లు తెలిపింది. ఫెడరల్ బ్యాంకు కస్టమర్లకు దీన్ని జారీచేస్తారు. సేవింగ్స్, కరెంట్ ఖాతా ఉన్నవారు నెట్ బ్యాంకింగ్‌లోకి వెళ్లి ఈ స్మార్ట్ కీ చైన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఫెడరల్ బ్యాంకు మొబైల్ యాప్, నెట్ బ్యాంకింగ్, ఐవిఆర్ కాలింగ్ ద్వారా పిన్ సెట్ చేసుకోవచ్చు. క్రెడిట్, డెబిట్ కార్డు తరహాలోనే ఏ క్షణంలోనైనా బ్లాక్ చేసుకోవచ్చు. అన్‌బ్లాక్ చేసుకోవచ్చు. ఈ స్మార్ట్ కీ చైన్ ధరను రూ.499గా బ్యాంకు నిర్ణయించింది. ఆ తర్వాత యేడాదికి 199 రూపాయల చొప్పున ఛార్జి చేస్తారు. పన్నులు అదనం.

## మూడేళ్లలో 30 కొత్త కార్లు: నిస్సాన్

**ముంబై, మార్చి 25:** వచ్చే మూడేళ్లలో కొత్తగా 30 మోడళ్లను విడుదల చేయనున్నట్లు ప్రముఖ కార్ల తయారీ సంస్థ నిస్సాన్ సోమవారం ప్రకటనలో వెల్లడించింది. లాభదాయకతను మెరుగు పరిచేందుకు ఖర్చులను తగ్గించుకుంటూనే నిర్దేశించిన సమయానికి 10 లక్షల వాహనాల అమ్మకాల లక్ష్యాన్ని సాధించాలని భావిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. అలాగే గతేడాది అమ్మకాల్లో 55శాతం హైబ్రిడ్ వాహనాలే ఉండాలనే లక్ష్యాన్ని 60 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది.




భారత మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలకు పెరుగుతున్న పోటీని తట్టుకుని నిలబడేందుకు ఇటీవల నిస్సాన్, హోండా మోటార్స్ కలిసి వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం ప్రయత్నిస్తున్నాయి. ఈ భాగస్వామ్యం భారత్‌తో పాటు ఇతర దేశాల్లోఎగుమతులకు కూడా పనిచేసేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. రాబోయే మూడేళ్లలో నిస్సాన్ విడుదల చేయబోయే 30 కొత్త మోడళ్లలో 16 ఎలక్ట్రిక్ వాహనాలే ఉంటాయని నిస్సాన్ స్పష్టం చేసింది. ముఖ్యంగా నిస్సాన్ కొత్త ఎలక్ట్రిక్ వాహనాల ధరలను 30శాతం తగ్గించి 2023 నాటికి సాంప్రదాయ ఇంధన వాహనాల ధరల స్థాయికి తీసుకురానున్నట్లు వెల్లడించింది.

## ఐపిఓకు రానున్న కంపెనీలు..


**ముంబై, మార్చి 25:** కరోనా కాలం నుంచి మొదలైన ఐపిఓల కోలాహలం నిరంతరాయంగా దేశీయ స్టాక్ మార్కెట్లలో కొనసాగుతూనే ఉంది. దాదాపు ప్రతి నెల పదుల సంఖ్యలో కొత్త కంపెనీలు లిస్టింగ్ కోసం ఎక్చేంజీలకు వస్తూనే ఉన్నాయి. అయితే వీటిలో అధిక భాగం పెట్టుబడిదారులను ధనవంతులుగా మార్చడంతో బెట్టింగ్ వేసేవారి సంఖ్య అమాంతం పెరిగిపోయింది. ఈ వారం ప్రైమరీ మార్కెట్‌లో దాదాపు 13 కంపెనీల ఐపిఓలు సబ్‌స్క్రిప్షన్ కోసం క్యూలో ఉన్నాయి. ఈ జాబితాలో ఎస్ఆర్ఎం కాంట్రాక్టర్లు, ట్రస్ట్ ఫిన్‌టెక్, బ్లూ పెబుల్, వృద్ధి ఇంజినీరింగ్ వర్క్స్ కంపెనీలు ఉన్నాయి. దీనితో చాలా మంది రిటైల్ పెట్టుబడిదారులు బెట్టింగ్ వేసేందుకు డబ్బును సిద్ధంగా ఉంచుకున్నారు. మెయిన్‌బోర్డ్ నుంచి ఎస్ఆర్ఎం కాంట్రాక్టర్స్ కంపెనీ ఐపిఓ మార్చి 26 నుంచి మార్చి 28 వరకు తెరవబడుతోంది. దీని ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ ధర రూ.200-210గా కంపెనీ నిర్ణయించింది. ఐపిఓలో 62 లక్షల షేర్ల తాజా ఇష్యూ ద్వారా రూ.130.2 కోట్లను సమీకరించాలని సంస్థ నిర్ణయించింది. ఇదే క్రమంలో ఎస్ఎంఇ విభాగంలో బ్లూ పెబుల్, ఆస్పైర్ అండ్ ఇన్నోవేటివ్ అడ్వర్టైజింగ్, ట్రస్ట్ ఫిన్‌టెక్, వృద్ధి ఇంజినీరింగ్ వర్క్స్, జికనెక్ట్ లాజిటెక్ అండ్ సప్లై చైన్ మార్చి 26న తెరవబడి మార్చి 28న ముగుస్తాయి. ఈ క్రమంలో మార్కెట్లోకి ప్రముఖ ఇన్వెస్టర్లు ఆశిష్ కచోలియా మద్దతుగల రేడియోవాలా నెట్‌వర్క్, విజయ్ కేడియా మద్దతుగల టిఎసి ఇన్ఫోసెక్ మార్చి 27న తెరవబడి ఏప్రిల్ 2 వరకు రిటైల్ ఇన్వెస్టర్ల కోసం తెరిచి ఉంటాయి. టిఎసి ఇన్ఫోసెక్ ఐపిఓ బుధవారం మార్చి 27న బిడ్డింగ్ కోసం తెరవబడుతుంది. కంపెనీ దానీ ప్రైస్ బ్యాండ్‌ని ఒక్కొక్కటి రూ.100-106గా నిర్ణయించింది. ఇదే సమయంలో రేడియోవాలా ఐపిఓ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.14.25 కోట్లను సేకరించాలని నిర్ణయించింది.




# వాణిజ్యం

## ఉద్యోగులను తొలగించనున్న ఆపిల్!

**వాషింగ్టన్, మార్చి 25:** ప్రపంచ నంబర్ వన్ కంపెనీ ఆపిల్ తయారుచేస్తున్న ఐఫోన్లు, వాచ్‌లకు ఉన్న క్రేజ్ తెలిసిందే. అలాంటి విలువైన కంపెనీలో ఉద్యోగం అంటే ఇక వేరే చెప్పనక్కర్లేదు. కానీ ఆపిల్ తన ఖర్చులు తగ్గించుకునేందుకు ఉద్యోగులను తొలగిస్తోందని వార్తలొస్తున్నాయి. ఆపిల్ సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్టును మూసేయాలని నిర్ణయానికి వచ్చినట్లు కూడా కథనాలు వెలువడ్డాయి. మీడియా కథనాల ప్రకారం, ఆపిల్ స్మార్ట్ వాచ్ డిస్‌ప్లే డిజైనింగ్ అండ్ డెవలపింగ్‌ప్రాజెక్టును మూసేయనుంది. దాంతో కంపెనీ ఆ ప్రాజెక్టులో పనిచేస్తున్న ఉద్యోగులకు లేఆఫ్‌లు ఇవ్వబోతుంది. కొంత కాలం క్రితమే మైక్రో ఎల్ఇడి టెక్నాలజీతో కూడిన స్క్రీన్ల తయారీని కంపెనీ నిలిపేసింది. మైక్రో ఎల్ఇడి టెక్నాలజీతో కూడిన స్క్రీన్లు, విజువల్స్ ఎంతో మెరుగ్గా ఉండడంతో అందరూ 'ఆపిల్ వాచ్' కొనుగోలు చేస్తున్నారు. అయితే డిస్‌ప్లే తయారీ ఖర్చు ఎక్కువ కావడంతో ఆపిల్ తన డిస్ ప్లే ఇంజినీరింగ్ టీంలో మార్పులు చేయనుందని తెలిసింది. ఈ నేపథ్యంలో అమెరికా,



ఆసియా ఖండాల్లోని ఆపిల్ యూనిట్లలో డజన్ల కొద్దీ ఉద్యోగులను తొలగించనుంది. అయితే సరిగ్గా ఎంతమంది ఉద్యోగులను తొలగిస్తున్నారనే దాని పై కంపెనీ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. డిస్‌ప్లే డెవలప్‌మెంట్ ప్రాజెక్టును మూసేయడానికి ముందే ఉద్యోగులను ఇతర ప్రాజెక్టులు, కంపెనీల్లో తమకు వీలైన కొలువు వెతుక్కునేందుకు సంస్థ అనుమతి ఇచ్చినట్లు తెలిసింది. కానీ అందరికీ ఆ అవకాశం ఉండదు. కాబట్టి మిగతా వారిని ఇంటికి సాగనంపేందుకు కంపెనీ సిద్ధమై నట్లు తెలిసింది. ఆపిల్ తన ప్రతిష్ఠాత్మకమైన కారు ప్రాజెక్టును ఎట్టకేలకు రద్దు చేస్తున్నట్లు ప్రకటించిందని ఇటీవలే కథనాలు వెలువడ్డాయి. అటానమస్ డ్రైవింగ్ సామర్థ్యం కలిగిన కారు విడుదల ప్రణాళికలను ఆపిల్ పక్కన పెట్టింది. ఈ మేరకు గత దశాబ్దకాలంగా 'టైటన్' పేరిట పనిచేస్తున్న రహస్యప్రాజెక్టుకు స్వస్తి పలికినట్లైంది. గతేడాది భారీగా లేఆఫ్స్‌లు ప్రకటించిన టెక్ కంపెనీలు, 2024లో కూడా అదే పరంపర కొనసాగిస్తున్నాయి. ఈ యేడాదిలో ఇప్పటికే 50 వేల మంది ఉద్యోగులను తొలగించాయి. కంపెనీ పునర్వ్యవస్థీకరణ, ఖర్చుల తగ్గింపు, అప్‌డేటెడ్ టెక్నాలజీ వినియోగం, కొత్త వ్యాపారంలోకి ప్రవేశించడం వంటి కారణాలతో ప్రపంచ వ్యాప్తంగా సాఫ్ట్‌వేర్, హెల్త్ రంగంలోని కంపెనీలు ఉద్యోగులపై వేటు వేస్తున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14